…యనమః

నామదేవు కల్యాణము.

ఐదంకముల నాటకము.

గ్రంథకర్త:
బాలకవి శిరోమణి,

శ్రీ. వి. వేంకటాచార్యులు.
నివాసము:- కందికటుకూరు.

చందా నారాయణ శ్రేష్ఠిగారి,
శ్రీ బాలా త్రిపురసుందరీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁ బడియె, సికిందరాబాద్.

1943

శ్రీమతే గీతాచార్యాయ నమః

నామదేవ కల్యాణము

(ఐదంకముల నాటకము.)

గ్రంథకర్త:

బాలకవి శిరోమణి శ్రీ వి. వేంకటాచార్యులు.

నివాసమ్:- కందికట్కూరు

శ్రీ చందా నారాయణ శ్రేష్ఠిగారి

బాల త్రిపురసుందరీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

జనరల్ బజారు, సికింద్రాబాదు.

1943

వెల 1-8-0

పీఠిక.

మహాశయులగు భారతీయ సోదరులారా!

నే నిదివరకు సౌదామిని, అహల్యా శాపవిమోచనము, అభినవ భగినీసుతా శుల్కము, విశ్వామిత్ర తపోభంగము, భగవన్నుతి. శ్రీమద్రామాయణము, హరికథలు మున్నగునవి రచించితిని కాని ధనవిహీనుండ నగుటచేతను, భాగ్యవంతుల సహాయము లేకుండుటచేతను వాటిని ముద్రించుటకు శక్తిలేనివాడనై కవిత వ్రాసినందులకు ఫలము ముద్రించి ప్రచార మొనర్చనిది వృథా యని తలంచి కవితవ్రాయుటకు సాహసింపక పురాణ హరికథోపన్యాసము లచ్చటచ్చట యొనర్చుచు పొట్టబోసుకొనుచుండ శ్రీ చిత్రభాను నామసంవత్సర వైశాఖమాసమున నవీన పరచితులగు శ్రీయుతే రా॥ సాగి రాఘవరావు ముల్కల్ల నివాసులు. నాచే కొన్నిదినంబులు జైమినీభారత పురాణంబు విని అటు పిమ్మట నేదైన భక్తిరస ప్రధానమగు నాటకము రచించి నాకంకితమిడుడని కర్పూర తాంబూల మొసంగ నేనీ నామదేవు కల్యాణము ప్రారంభించి కొన్ని మాసములవరకు సమాప్తము జేసితిని. ఇందలి కీర్తనలు శ్రీమాన్ ధప్వూరి సత్యనారాయణగారిచే రాగ తాళ లోపంబులు లేకుండునటుల యొనర్చినందులకు వారి యడుగుదమ్ములకు ప్రణతు లాచరించుచున్నాడను. దీనియం దేదైన దోషముండిన కృపాకరనీయత్త చిత్తులై సవరణ గావించి కృతార్థుని చేయగలరని విజ్ఞాపన.

ఇట్లు,

గ్రంథకర్త.

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు.

	స్త్రీలు.
దామాజి	
విశ్వనాధుడు	
నారదుడు	గుణాబాయి
పాండురంగస్వామి	రాధాబాయి
రామనాధుడు	భూదేవి
దివాన్	లక్ష్మి
నామదేవు	రుక్మాబాయి
భాగ్యశెట్టి	కమల
హనుమాన్	
గరుత్మంతుడు	
విష్ణుమూర్తి	

పండితాభిప్రాయములు.

ఈ దృశ్య ప్రబంధము సాంగముగా తిలకించితిని. ఇందలి పాత్రౌచిత్యము శబ్దసౌష్టవము రసపోషణము కడుంగడు రమణీయము. ఇందలి భావములు నవీనములు. అనుబంధములు సంగీత శాస్త్రానుసరణీయమైనవి. ఈకవి బాలుడైనను బుద్ధి వైశాల్యమైనది. ఇతని కవితాశక్తి దినదినాభివృద్ధి యగునట్లు శ్రీకృష్ణభగవానుడు ప్రసాదించుగాత!

ఇట్లు,

విద్వాన్ దప్పూరి సత్యనారాయణాచార్యులు.

ఈ నాటక రాజమును సాంగోపాంగముగా దిలకించితిని. యీ కవివయస్సు చిన్నదైనను మేధావిశక్తి కడుంగడు శ్లాఘాపాత్రము. ఇందలి పద్యములు అతిరమణీయమై శబ్దసౌష్ట రసపోషణ సమన్వితమై యొప్పారుచుండెను. దీనిని కృతినందిన శ్రీయుత సాగి రాఘవరావుగారి సుకృతవిశేష మనుపమానము. భక్తిరస ప్రధానమగు యీ దృశ్యప్రబంధము ప్రపంచమున అత్యంత విమలయశంబు గాంచుగాత!

ఇట్లు,

రాజేశ్రి కేశవరాయుడు.

ఈ కవిచే విరచితమైన యీ గ్రంథమును సాంగముగా తిలకించితిని. ఇందలి పద్యంబులు పూర్వ కవిజన ప్రోక్తమునకు తుల్యములైఅలంకారోపేతములై పండితపామరరంజికములై లక్షణోపేతములై భక్తిప్రధానములై గనుపట్టుచు యీ మహామహులైన ఈ కవియొక్క భక్తిరసము చెప్పకయే చూపించుచున్నయది. శ్లో॥ త-ప్రసాదం కరిష్యామి-యస్సురైరపి దుర్లభం- అన్నవి భగవత్కటాక్షము యీ మహాత్మునియందు సంపూర్ణమగా గల్గుగాక! యని ప్రార్థించుచున్నాను.

ఇట్లు బుధజన విధేయుడు.

రాధాకిషన్ రావు.

ఓం

శ్రీమతే గీతాచార్య పరబ్రహ్మణే నమః

నామదేవు కల్యాణము.

నాంది

శా॥ శ్రీరంజిల్లగ నిత్యసూరివరులున్ సేవింప శ్రీ భార్గవీ
నారీపాదము లొత్తుచుండ పరమామ్నాయంబులున్ స్తోత్రమిం
పారన్ సేయ భుజంగతల్పమున భాస్వద్ధారకుల్ దాల్చి శృం
గారాకారత యోగనిద్రగొను రంగస్వామి బ్రోచున్ మమున్

(నాంద్యంతరమున సూత్రధారి ప్రవేశము.)

చం॥ అనుపమ జానకీశుని పదాబ్జములన్ మదిలోన నిల్పి పా
వనము శుభాస్పదంబు భవబంధ లతాలవిత్రమైన త
ద్ఘనతర మంత్రరాజమును గాఢముగా జపియించు వాయునం
దనుడిడు సాగి రాఘవవదాన్యున కంచితసర్వసౌఖ్యముల్.

కల్యాణరాగము — ఆదితాళము.

జయ మురహార భవభయహార నీపద సరసిజములు మది నిరతము నమ్మితి ॥జయ॥
నయగుణ కారుణ్యాబ్ధి వ్రజవధూనయన చకోరసుధాకర పాహి
పారవార గంభీర భక్తహృద్వారిజాక్ష లోకబాంధవ వామర। వారవయిరి
భంజన మధురిపు శృం। గార చరితముల్కల్లకపినుతా ॥జ॥

సర్వకళాపారీణులగు సదస్యులు తండోపతండంబులుగా దయచేసి నాటక ప్రదర్శన మెప్పుడెప్పుడో యని నిరీక్షించుచున్నవారలు. యిపుడే మత్సఖీలలామయగు నటిని రావించి యేనాటకప్రదర్శన మొనర్చవలయునో విచారించెద. (తెరవంకగాంచి) ప్రేయసీ!

నటి — (ప్రవేశించి) నాధా! యేమి సెలవు.

సూ — అటు వీక్షించుము. సభాసదులెల్లరు విచ్చేసి సభ నలంకరించి మన నాటక ప్రదర్శనాయత్తచిత్తులై యున్నవారు. మనమీరేయి యేరూపకము ప్రదర్శించిన వీరు సంతసింతురో యూహింపుము.

నటి— ఆర్యా! పరమ భాగవత శిఖామణియగు నామదేవు కల్యాణము ప్రదర్శించిన యుచితమని తోచుచున్నది

సూ— అది నూతన నాటకమా?

నటి— ఔను.

సూ— దానిని కృతినందిన వారలెవరు?

నటి— క॥ శ్రీ విలసిత సకల కలా
భావితమై శౌర్య ధైర్య భాసురమై స
ద్భావనమై యనితర సౌ
ఖ్యావృతమై పద్మనాయకాన్వయ మొప్పెన్

అట్టి కులంబున

ఉ॥ సాగి కులాబ్ధిచంద్రుడు ప్రశాంతుడు దుస్తర గర్వవైరి రా
డ్భోగి కదంబతార్క్ష్యుడు విభూషిత శౌర్యధనుండు సర్వ శా
స్త్రాగమ వేదితుండు జితరాగ మదాదికమలుండు కల్మష
త్యాగి పరోపకారుడు నయజ్ఞుడు వేంకటరాయుడొప్పెడిన్

సూ॥ తరువాత.

నటి॥ గీ॥ పెండ్లియాడెను వైభవోపేతుడగుచు
సరసగుణఖని శ్రీలక్ష్మివర సుశీల
నర్సమాంబను బంధుజనంబులెల్ల
హర్షమొందగ సుముహూర్తమందు భళిరె!

ఆ రాజపుంగవుండు సతిద్వయముచే సకల సుఖములందుచుండ వారలకు

మ॥ జనియించెన్ నొక నందనుండు సుగుణ స్వాంతుండు శౌర్యప్రభా
ఘను డుద్యత్కర కీర్తిశోభితుడు విద్యాశాలి సద్ధర్మ వ
ర్తన ధౌరేయుండు భూసుర ప్రకర సత్కార ప్రియుండాశ్రితా
వను డంబోధి గభీరు డంచితుడు గోపాల్‌రాయ భూపాలుడున్.

సూ॥ తరువాత?

నటి॥ సీ॥ పద్మనాయక వంశ పాథోధి నవరత్న
కలిత విభాశిత కౌస్తుభుండు
దీనజనానీక మానస భుజగ భు
గ్వ్రాత ప్రావృట్కాల వార్ముకుండు
కల్మష గాఢాంధకార ప్రభాగిరిస్మ
కాలమధ్యందిన కర్మసాక్షి
శాత్రవ శాసన సంతాన భయద వి
స్ఫార సంజ్వలిత వైశ్వానరుండు
గీ॥ మదన జితరూపవిభవ రమాన్వితుండు
శ్రీనివాస పదాబ్జ సంసేవనుండు
ధన్యచరితుండు బహుళివదాన్యవరుడు
రమ్యచరితుండు గోపాలరాయ నృపుడు.

ఆ మహానీయుడు

క॥ నిరవధిక చరిత గుణఖని । పరిపుల్లకుశేశయాక్షిపతి సేవా త
త్పరలక్ష్మి నర్సమాంబను । పరిణయమున గొనియె బంధువర్గము మెచ్చన్.

ఆ రాజదంపతు లన్యోన్య ప్రముదిత మానసులై యొప్పార

చ॥ సుతు డుదయించె సంతతవిశుద్ధ చరిత్రుడు బాహుశౌర్య భా
సితుడు విదూర కల్మషుడు శిక్షిత దుర్భరగర్వ శాత్రవ
ప్రతతుడు దీనలోక పరిరక్షణశీలుడు ధర్మకార్య మో
దితుడు పవిత్ర మానసుడు ధీరుడు రాఘవరాయ నాముడున్.

ఆ సుగుణ ఖనియగు నా రాజశేఖరుని గుణము లసాధారణములు.

సీ॥ శాన్తమే విస్తార సౌఖ్యంబు చేకూర్చు । కలదంచు మదిలోన దలచువాడు
సత్యమే వాక్సిద్ధి సఫలత్వమొనరించు । ననిమితభాషియై యడరువాడు
దానమే జయలక్ష్మి ధామమంచని శక్తి । కొలదిగ యొనరించి వెలయువాడు
కోపమే పరిపంధి రూపమంచని దాని । కడకు బోదోలియు గాలువాడు

గీ॥ సురల చందంబు విప్రుల జూచువాడు । పరవధూటుల మాతలంచరయువాడు
పరుల ద్రవ్యంబునకు వాంఛపడనివాడు । రాజమాన్యుండు రాఘవరాయనృపుడు ॥

యిట్లొప్పుచు యౌవనుడై

క॥ జననీ జనకులు బాంధవ । జనులెల్లరు మోదమంద సాధ్వీమణి స
జ్జనసుత రామాంబను పా । వనమతి వైవాహమాడి భాసురుడగుచున్ ॥

వర్తిల్లుచుండ గొలదికాలమునకే నా రామామణి దిబి నలంకరించ

క॥ పిమ్మట బుచ్చక్కను బుధ । సమ్మతి బెండ్లాడి బహుళ సౌఖ్యపయోధిన్
గ్రుమ్మరుచుండ గడు హితయు । గమ్ముదయించెన్ వినూత్న కాంతి శరీరన్ ॥

గీ॥ పరమ గుణఖని విజ్ఞాన భావశీల । శాంతియుల భర్తసేవ నాసక్తచిత్త
అధితి పూజావిలోల రామాంబ యెన్న । తరమె శేషాహికైన విధాతకైన ॥

క॥ అనుపమ భక్తిన్ ధవు పద । వనజయుగం బాత్మనిల్పి వర్తిల్లును పా
వనచరిత సుగుణవతి స । జ్జనసుత రత్నాంబ యెన్న శక్యంబగునె ॥

సూత్ర॥ ఆపిమ్మట

నటి॥ ఆ రాఘవరాయ భూపాలుని ధర్మపత్నియగు బుచ్చమ్మ గతజీవురా
లయ్యెను.

సూత్ర॥ కటకటా కాలము దురవగాహము. అతరువాత.

నటి॥ చ॥ సరస వచోవిలాస సుమ సాయక సన్నిభరూప పై భవవో
భరిత ప్రమోదమానస శుభప్రదవర్తనశీల దాః త
త్పరత యశోవిరాజిత విదారిత కల్మష మంగమాంబికన్
పరిణయమాడె బంధు బుధవర్గము కౌతుకమంది మెచ్చగన్

ఆ గుణవతీమతల్లితో నా రాఘవరాయ భూపాలకుండు సౌఖ్యమున నుండగ

శా॥ లావణ్యంబున సద్గుణంబున మహోల్లాసంబునన్ సత్కలా
ప్రావీణ్యంబున ధీవిశేషమున శుంభచ్ఛాంతి చిత్తంబునన్
శ్రీ వాణీ గిరిజా సమానులన పుత్రీరత్నముల్ ముప్పుర
న్భావప్రీతిచెలంగ గాంచె శుభలగ్నంబందు మెచ్చన్ జనుల్

సూత్ర॥ వారి నామములు వచింపుము.

నటి॥ మొదటివారు కౌసల్య వారి గుణములు చెప్పెద వినుడు.

ఉ॥ వీడదు స్వప్నమందున వివేకము ఖేలనకైన ధూర్తులన్
గూడదు కష్టమందయిన కూళలటంచని దీనకోటి బో
నాడదు. పాపకార్య పథమందు చరించదు కల్లలాడగా
బూడదు. భర్తసేవనమె సొంపని యెంచును నెల్లవేళలన్

సూత్ర॥ రెండవవారు.

నటి॥ లక్ష్మీకాంతమ్మ.

ఉ॥ మానిను లీడుగారు బుధమానిత సద్గుణ మార్గవర్తి వి
ద్యానిధి దానధర్మపర తత్పర భర్తపదారవింద సే
వానుగత స్వభావకలవాణి శుభప్రద భూషణాంగి చం
ద్రానన లక్ష్మీ కాంతయన ధాత్రి ప్రసిద్ధయశంబు గాంచెగా

సూత్ర॥ మూడవవారు.

నటి॥ ఉ॥ శీల దయాలవాల మదు జిత్పద పద్మ నివేశితాత్మ సా
ధ్వీలలితాంగి నిర్మల వివేక గుణాఢ్య దురంత కల్మషా
న్మూలిని జేశసేవిత సముద్భవకౌతుక పూర్ణచిత్త యాం
డాలు యనంగ నొప్పు ధుతబాంబిక శస్త యశస్సమేతయై ॥

సూత్ర॥ జాత్యాభిమానివయి యింతవరకు స్త్రీలనే వర్ణించితివికాని వారి పురుష సంతానముమాట చెప్పవయితివి.

నటి॥ చెప్పెద వినుము.

క॥ వీరలను తగినవరులకు । కూరిమిచే పెండ్లిచేసి కుతుకంబున వి
స్ఫార సుఖంబులతో నొ । ప్పారెన్ రాఘవనృపాలవర్యుండంతన్

చ॥ తనియులు లేక చింతబడి తమ్మునిపుత్రుని శ్రీనివాసరా
యుని బుధ బంధువర్గము జయోన్నతి యంచనిపల్క దత్తు చే
కొని శుభ లక్ష్మణాంగి సుమకోమలి రుక్మిణిపేర నొప్పు క
న్యను ముదమందియున్ పరిణయంబు నొనర్చె జనుల్ శబాసనన్

శ్రీని వాసరావు గుణగణము లేమనుదాన

సీ॥ కలనైన గాని నవ్వులకైన యిసుమంత । కోపం బెరుంగని గుణయుతుండు
శ్రితజనత్రాణ దీపిత కంకణము కేల । ధరియించి వర్తించు ధర్మపరుడు
అతిథి సత్కార భాసితమార్గ సంచార । పరుడయ్యు వెలయు సుస్థిర మతుండు
శరణన్న శాత్రవున్ సంరక్షణముజేయ । దలపోయు కారుణ్యకలితమూర్తి

గీ॥ ఆర్యజన విధేయు డంచిత చరితుండు । దాననీతి ఘనుడు మాననీయ
పరుడు సత్కీర్తి ధుర్యుండు నిరుపమాన । శాంతచిత్తుండు శ్రీనివాసావనీశు॥

నిజదార యుక్తుండై యొప్పార రాజ్యలక్ష్మియను నొక నందన యుదయించి దినదిన ప్రవర్ధమానయై యుండె.

సూత్ర॥ యీ నాటకము రచించినవారలెవరు?

నటి॥

మ॥ వర కౌండిన్య కులప్రసూతుఁడు శుభాపస్తంబ సూత్రుండు బం
ధుర చారిత్రుడు వైష్ణవోత్తముడు శాంతుండింగితజ్ఞాన త
త్పరు దుద్యత్కర మాననీయుడు సదోపన్యాస శీలుండు సు
స్థిర భావుండగు వెంకటార్యుడు రచించెఁ గౌతుక స్వాంతుఁడై॥

సూత్ర॥ సఖీ! మన యాలస్యమునకు సభాసదు లాగ్రహోయత్త చిత్తులగుదురని డెందము తొందరించుచున్నది. మనమేగి పాత్రల ధరించి సామాజిక సందోహ స్వాంతములకు సంతసం బొనర్తము రమ్ము.

నటి॥ చిత్తము.

(యిరువురు నిష్క్రమింతురు.)

నామదేవు కల్యాణము.

ప్రథమాంకము

(నారదుడు వీణాగానము చేయుచు ప్రవేశము.)

శ్రీరాగము — ఆదితాళము.

గోపబాల భవతాపహరణ తాపసాళి వినుతాంఘ్రి జలరుహ ॥గోప॥
ధీపయోధి కమలామనోహరదీప యదుకుల పరితాపమరంధర ॥గోప॥
దీనలోక సంత్రాణ శుభాకర దానవారి కరుణాసరిత్పతీ-మాననీయముల్కల్లి పురీ హను
మంతవరద వేదవేద్య శ్రీహరి ॥గోప॥

దేవా! శ్రీమద్రమారమణా! భక్తవత్సల కృపాశింధూ దీనబంధు పరోపకార పరు డవన్న నీవే సమర్థుడవు. యెట్లన:

సీ॥ గజరాజు మకరిచే కష్టమొందుచునుండ । మనిపితివీవె రమాకళత్ర
భర్త శాపంబున పాషాణమౌ య । హల్యను బ్రోచితీవు కల్యాణభావ
జనకుండిడెడు బాధలను మాన్పి ప్రహ్లాదు । రక్షించినావు విభ్రాజదేహ
కంసనృసంశుని హింసించి దేవకీ । వసుదేవునేలు శుంభత్ప్రతాప

గీ॥ అదియు నిదియుననేల నో యబ్జనాభ । జగతి పుట్టించి రక్షించి సమయజేయు
వట్టివాడవు నీవ నాద్యంతరహిత । నిన్నుమించిన యుపకారి నెందుగాన ॥

చక్రపాణీ! నీచే కల్పితమగు సర్వచేతనాళికి పరోపకారమే సహజధర్మముగా విధించి వారి వారి శక్త్యానుసారముగా యొనర్పజేయుచు, వారిచే కానికార్యముల నీవే మనుజా కృతి ధరించి యొనర్చుచుందువు.

చ॥ మును బలిదాడికోడి సురముఖ్యులు భీతివహించి పారికాం
చన గిరిగహ్వరంబుల విషాదముచే వసియించియుండ వా
మనుడవి నైవిగోచనుకుమారు రసాతలమంపి వారల
న్మనుపు మహోపకారుడవు మాధవ నీ సరివారలేరిలన్ ॥

(విచారించి) అబ్బా! భవదీయ విచిత్ర చరిత్రలన్నియు విమర్శింప పరోపకారమే సూచించుచున్నయది. మొన్ననేగదా దేవకీవసుదేవుల గర్భమునం దావిర్భవించి యశోదాదేవి దివ్యమందిరమున ప్రవృద్ధ దేహుండవై ప్రపంచ వంచకులగు కంస శిశు పాల దంతవక్ర పౌండ్రక నరక సాళ్వాదుల వధించి సేరాళగల దుర్యోధనాదుల

హరించ నెంచి కౌంతేయాదుల కఖండ సామ్రాజ్యలక్ష్మిని సమకూర్ప నెంచి భారత యుద్ధమునుదానిని కల్పించి రణార్ణవ కర్ణధారుండవై పార్థునకు సారథివై నాతనికి గీతోపదేశము గావించిన మహాధీసమేతుడవు.

కేదారగౌళ — ఆదితాళము.

దేవదేవ నీలీలాజాలము భావింపగ అద్భుతంబు వరదా ॥దే॥ అవధరించి చండకేశవాదుల నాడింతువు కీల్బొమ్మలచందము తావకీన సంకల్పముచే రాజీవ భవాండస్తోమంబెల్లను। ఆవిర్భావము నీవికల్పనముచే నిలయంబునుగల్గు మురారీ ॥దేవ॥ జపహోమంబులు స్నానసంధ్యలును తపములు దాంతులు వ్రతములు దానము। ఉపవాసంబులు సల్పిన యాపన్మత్కృపలేకను సిద్ధింపదు మోక్షము॥ చపలాత్ములు నీచదేవతల పూజలు హర్షంబున గావించి రమా। ధిప నీకృపకును దప్పువారు ముల్కల్లక్షకి పవనాత్మజ వందిత ॥దేవ॥

(యిటునటు గాంచి) శ్రీమన్నారాయణ విచిత్ర కథాస్మరణ సుధారసపాన కుతూహల స్వాంతుడనై నా సంచారము నైతము మరచినంతలో భూలోకమునుగు చెంచితిని (విచారించి) ప్రస్తుతము యీ భూలోకమునగల్గు ప్రజలచేజరుగు కార్యము లెట్లున్నవో వీక్షించి వీరికి నాచే నేమైన యుపకృతి గావలసియున్న అకార్య మొనర్చి మహాధన్యాత్ముడనయ్యెద. (ఇంచుక యూరకొని) అహా! ప్రపంచసేవ మొనర్చునంతటి భాగ్యము లభించక చావా కాలము గతించెను. (భూలోకమంతయు వీక్షించి) ఔరా! యీ భూలోకవాసులచే నొనర్చు దుండగము లేమనువాడ

మ॥ కలిసంక్రాంత మె ఎందునైన బుధసత్కారంబులుల్ మానె వే
శ్యల జెల్వాలును మించె మాంత్రికుల మోసం బద్భుతంబాయె స
త్కులజుల్ భిక్షకులైరి నాస్తికుల వాక్పారత్వముల్ మించె ని
శ్చల విజ్ఞానము రూపుమాసె ధరణీ సంక్షోభముల్ జెందెడున్

అంతియేకాక

శా॥ పాపం బేమియొకాని మర్త్యులకు విద్వాంసుల్ ప్రశంసించు స
ల్లాపంబుల్ రుచియింపకుండె తరుణీ తౌల్యంబు హింసక్రియల్
కాపట్యంబు పరోపకారము తిరస్కార క్రియల్ ప్రవ్య సం
తాపంబుల్ మదిహెచ్చె భూవలయ మత్యంతంబుగా ఘూర్ణిలెన్

శ్లో॥ అత్యుగ్ర పుణ్యపాపై యిహైవ ఫలమశ్నుతే) అనునట్లు వీరొనర్చు కుకార్యములచే వీరిస్థితి అతి హైన్యముగా నుండెను. అవి యేమని వర్ణింపువాడ.

సీ॥ తిండికి గతిలేక దీనత్వమొందుచు। పరులకు సేవలు జరుపువారు
సూర్యచంద్రులరశ్మి సోకెడు గృహములు। బడయుండి మలమూలి మిసుకువారు
సంతానమున కతి సంతాపమొందుచు। భూతపూజలు సేయ బూనువారు
కట్ట బట్టయులేక కష్టమొందుచు పరుల। జీర్ణాంబరముల యాచించువారు

గీ॥ వావి వరుసలులేక వివాహమాడి। పిదప యెడబాటుచే దురపిల్లువారు
నీతి వనవాసమేగెను బూతుమించె। కాలగర్భంబునను నేమి గలదునో కో॥

దయా శౌచ సత్యశీలంబులు పూర్తిగా గానరావయ్యెను. జారచోరాది కృత్యములు ప్రబలిపోయెను. హరినామస్మరణ మెగటుగ దోచెను. స్త్రీలవైపునకొక కన్నుంచి వీక్షింతమన్న వారికి పతిభక్తి అసహ్యమయ్యెను. మొగుడు మోటయ్యెను. ఓర్పు క్షీణించెను. పతిని గడ్డిపరకకన్న హీనముగా జూచి భయమునువదిలి విడనాడి, స్వతంత్రజీవనులై స్వేచ్ఛావిహారులై లజ్జలను కాలదన్నిరి. అప్పుడే ఘోరకలి ఆవహిల్లినదా! (విచా) లేదులేదు యింక కొంతకాలము గానున్నది. పాపము! వీరలిట్టి యాపదనుండి విడుదల సేయవలయునని కుతూహల మొదవుచున్నది. (ఆలోచనా నిమగ్నుడై) అహా! నాక చిక్కనియూహ పొడగట్టినది.

గీ॥ అలవికుంఠమునకేగి శ్రీహరి పదాబ్జ । ములకు ప్రణమిల్లి యీ ఘోరకలి యుగాల్పి
దీర్పవే యని భక్తి ప్రార్థించ నతడు । నాదు కోరిక దీర్చు మోదమలరు ॥

అసావేరిరాగము — ఆదితాళము.

సంకల్ప మెన్నతరమా । కరుణాలవాలుడైన వాసుదేవుని ॥సం॥ పంకజభవువంటివాని సతతము కింకరునిగ జేయుచుండు నారయ । కింకరుని భుజంగ సంఘరాట్కంకణునిగ జేయుచుండు భళిభళి॥ కనకశైలముకా కందుకంబుగతి దినకరునిన్ ఖద్యోతముభాతిన్ వినతాత్మజు నూరపిచ్చుకమువలె విలాసముగ జేయుచుండు భళిభళీ ॥సం॥ ఆనందమయుని అద్భుతచరితము ఆనందము బఖిలయోగులకు గానలేరు అజ్ఞానులు వర ముల్కల్లి పురీకపిరాజవరుదుని ॥సం॥ (పోబోవును.)

(భూదేవి విషాదమున ప్రవేశము.)

శ్రీరాగము — రూపకతాళము.

ఘోరబాధ లెన్నినాళ్లు గడుపవలయునో ॥ఘో॥ క్రూరమతులు జనియించియు జారచోర హింసాదులు పారుబోతులైయెనర్చ పాలుబడిరి హా ॥ఘో॥ యేరీతి భరియింతును యేరి జేరి ప్రార్థింతును ధారుని ముల్కల్లపౌరితరుచర వరదా నసుగను ॥ఘో॥

నార॥ ఆ విలపించుచు వచ్చుచున్న కాంతారత్న మెవ్వరు. (నిదానించి అబ్బుర పాటుతో) అతిభారముచే బాధనొందుచున్న రత్నగర్భని అత్యంత ధైర్యసంయుతయైన యీ ధరిత్రియు వికలత్వమొందినది. పాపము! యెట్టి ధైర్యసంపన్నులైనను అతికష్టము అనుభవించు కాలమున వికలత్వమొందక యేమిజేసెదరు. నేనామెను సమీపించి కొన్న యుపలాళించెద. (సమీపమున కేగి) తల్లీ! విశ్వంభరా!

ఉ॥ కన్నులనుండి భాష్పములు గారగ కేశభరంబువీడి యు
త్పన్నత దూర్ణగామివయి తో డెవరైననులేక దుఃఖపం
పన్నతనొంది ఘోర వనవాటికలందు చరింతువేల వి
ద్వన్నుతమూర్తి శ్రీహరి కృపారసమొల్లగ నిన్ను గాంచడే

తల్లీ! నీ దుఃఖకారణమంతయు యేనెరింగిన నద్దాని బాపుటకై వైకుంఠమునకు రమా తశత్రుని నాశ్రయింప పయనమైతిని.

భూదేవి॥ బేహాగ్ రాగము—ఆది

వినుమయ్య నారదా । నాదుబాధలేమని వచింతు ॥విను॥ వనజాక్షుడు శౌరి యింత నిర్దయ గనుటచేత వచియింపరాని ఆ । వనటగల్గె నెందుబోదు నన్నేఘనుడు నుద్ధరించ గలడో ॥విను॥

నార॥ వంతమానుమమ్మ నీదుమదిలో । వంతసుఖంబులు సమముగ జూచియు
॥వం॥ వింతయయ్యె ధైర్యనిధి వటంచని పేరుగన్న నీవిటు చరియింపక
శాంతమెల్లమాని తొందరొందిన జయము లేదు సుఖముగలేదుగద॥

భూ॥ వినుమయ్య నారదా॥

నార॥ అమ్మా! అనారతము నదీనద పర్వత సమూహాతిర్యక్జంతువు లెన్నియో ధరించియున్న నీకీ భారము దుస్సాధ్యమా? కొలదికాల మోపికపట్టుమా. నీ కష్టదినములు గడచి సుఖధర్మడోలికల దేలియాడగలవు.

భూ॥ అన్నియు దెలసిన ఆర్యులగు మీరే యీ భారము దుస్సాధ్యమా యన నేమనుదాన. ఇపుడు మోయుచున్న భారము వచింపతరముగాదు.

ఉ॥ దాన జపాది కార్యములు దాంతి దయాంతపశీల శౌచము
న్మాని చరించు విప్రులు క్షమాది గుణంబులవీడి నట్టి భూ
జానులు లోభవర్తనము సల్పు కిరాతులు పంచయజ్ఞము
న్మావని పాదజుల్ ప్రబలిపోయిరి యేమనుదాన నారదా

అంతియేకాక

సీ॥ సనస కర్మములెందు జరుగనికతన దు । ర్భిక్షమెల్లెడల వ్యాపించిమించె
అతిబాల్య వైవాహరతులౌటచేత నై । ధవ్యపిశాచ నృత్యంబుమించె
ధర్మమార్గావరోధనముచే శ్వాసనం । తాదంబురీతి మార్త్యాళిమించె
మతిహీనజనులు భూపతులౌటచేత హిం । సాశక్తి శౌర్యభాస్వరతమించె

గీ॥ జారచోరాది కృత్యముల్ పెరుగాంచె । వజ్రకుంతల మాటలే పాటియయ్యె
ధనికులే గొప్పవారలై దనరుచుండ్రి । నారదా యెట్లుమోతు యీభార మెల్ల॥

సంగుసకినియు కర్మజ్ఞాన భక్తులు గానరారయ్యెను. స్వప్నమందైనను శ్రీహరికథాశ్రవణంబు వినరావయ్యె. వేదబాహ్య మతము లెన్నియో ప్రబలిపోయెను. ఇక స్త్రీలవర్తనము వర్ణింపరానిదై యుండెను. అయినను కొంత సంగ్రహముగా చెప్పెదను.

మ॥ పతుల న్మ్రొందులచేత దాసులగతిన్ వర్తింపగాజేసి వా
క్స్పతులత్వంబున స్త్రీస్వతంత్రమునకై సంఘంబులన్నాప్పి ప్రో
ద్యత్సత్కారంబులజేసి మూర్ఖమతి వేశ్యాస్త్రీల చందంబు యే
గతి చర్చించక సంచరించెదరు యిక్కాలంబునన్ నారదా

ఇంకెన్నియో యీలాటి దుష్ప్రవర్తనములు గలవు. ఈ ఘోరభారము భరింపజాలకున్నదానను. (దుఃఖించును.)

నార॥ బేహాగ్ రాగము — ఆదితాళము.

శుభప్రదాయయిని మాయమ్మ । శోకమూరడిల్లు నీదుమదిగల ॥శు॥ విభవకలితయై యల

నీకు యీవిధముగల్గె కాలమహిమచేతను ॥కు॥ దురితలుద్భవించియును దుర్జనులగూల్చి నిన్ను బ్రోచు మెరుగవె ॥కు॥ నీదుభారమెల్ల మాస్వుటకుమున్నే నెరింగి శ్రీవికుంఠమునకు బోదువంచు సమకట్టియుంటిగా మాల్కల్లి పౌరవరదుని సాక్షిగ ॥కు॥

నీవు నా వెనువెంటరమ్ము. శ్రీమన్నారాయణు జేరబోయి సకలము నివేదించిన నీయాపద నాతడే నివారింపగలడు.

భూదేవి॥ చిత్తము.

నార॥ మాంఙ్ రాగము — ఆదితాళము.

నీ శుభమహిమలు నిర్ణయించగను నేరరికెవ్వరు శ్రీరమణా ॥నీశుభ॥ నాశరహిత భవదీయ ప్రకృతివారాశి దరింపగజాలరుమూఘులు ॥నీ॥ భాసురాంగసృష్టి స్థితిలయముల జేసుట నీకే కార్యంబో । దాసానవయోగి హృత్కమల భాసితకోమల చరణకిసలయా ॥నీ॥ నీరజభవబృందావకనుత పదనీరజ శ్రీకరగోవిందా । మేరుధీర మున్కల్లి నిల దూజా మారుతనుత పరిపాలముకుందా ॥నీశు॥

(ఇరువురు నిష్క్రమింతురు.)

శ్రీ వై కుం ఠ న గ ర ము.

(లక్ష్మీదేవి ప్రవేశించి కూర్చొనియుండును.)

లక్ష్మీదేవి॥ రాజీవ ప్రభవాండభాండ నిర్మాణ ప్రవీణ దురంధరుండవగు శ్రీమన్నారాయణా!

కేదారజిల్లా — ఆదితాళము.

నీ మహిమ తెలియ వశమా ॥నీ॥ తామరసోద్భవ వామదేవులకు ॥నీమ॥
కామితార్థదాయక పరమేశా । కామకోటి సుందర జగదీశా ॥నీమ॥
మేరుధీర భవతారణ మురహర సూవినుత సంశోభితసద్గుణ ॥నీమ॥
ఆగమాన్తసంచారణ కరుణా । సాగర శ్రితజనజాల సన్నుతా ॥నీ॥
వరముల్కల్లి నివాస సమీరణ । వరతనయార్చిత వాసుదేవహరి ॥నీమ॥

తాపసహృత్పుండరీక సముదగ్రేశపా! నీ తొలిపలుకులే నీ సద్గుణాదుల వినుతించి తుదకు వేసారి అనంతాయను జగత్ప్రఖ్యాత బిరుదము నీ కంటగట్టె నీగుణములు వర్ణింప నేనెంతదాన

ఉ॥ వేదము లెన్ని సేర్చిన వివిక్తమతిన్ జపహోమ కర్మ దీ
క్షాదములైన సత్వగుణశాలి యటంచని పేరుగన్న బ్ర
హ్మాది సురాళిపూజల నిమగ్న మనస్కుడవైన నీ కృపా
రాదట యేమిచిత్రము విరాజిత కౌస్తుభహార కంధరా

నిరంతరము శ్రద్ధాభక్తి సంకలితులై భవన్నామానుసంధాన మొనర్చుచు నిన్ను శరణు బొందు భక్తుల రక్షించుటకై పడరానిపాట్లు బడుచుందువు. అబ్బా! భక్తులపైన నీకుగల అవ్యాజ కృపారసం బేమని పేర్కొనుదాన.

సీ॥ ఘనకల్మషానీక కలితు డజామిళు । పాలించునట్టి నీ పరమకరుణ
సీతాపరాధంబుజేయు కాకాసురుని । బ్రోచినయట్టి నీ పూర్ణకరుణ
పరమ భక్తులతోడ సరిజేసి శబరి యెం । గిలిదిని గాచునీ యలఘుకరుణ
శాత్రవానుజు విభీషణు మానసార్తిని । దీర్చిన యట్టి నీ దివ్యకరుణ

గీ॥ అల యహల్యను బ్రోచు నీ లలితకరుణ । పాండుకుమరుల నేలు నీభవ్యకరుణ
ద్రౌపదిని బ్రోచునట్టి నీ రమ్యకరుణ । వర్ణనము సేయదరమె యెవ్వారికైన

నీ కృపారసమున కంతులేదుగాన భక్తులెల్ల అత్యంత గంభీర కృపారసము ద్రావుదురి.

(శ్రీమన్నారాయణుడు ప్రవేశము.)

మోహనరాగము — ఆదితాళము.

నా గుణము లెన్న గలరా నా లీలలు కనగలరా । నా శౌర్యముకోర్చెదరా ॥నా॥
భాగవతోత్తమవరులు మునీంద్రులు నాగభూషణ విధాతసురులు నా ॥గుణ॥
పగతుండైనను పాదసేవకుని పగది చరించు ననుగాంచగ ॥నాగుణ॥
వరముల్కొల్లపురీనివాసుడౌ తరుచరుడౌ వాతాత్మజుడైన ॥నాగుణ॥

నారాయణ:! నేడేల దీర్ఘాలోచన తత్పరురాలవై యున్నదానవు.

లక్ష్మి॥ (నమస్కరించి) నాధా! భవదీయ కృపాగుణ విశేషములగూర్చి యాలోచించుచుంటిని.

శ్రీమ॥ దేవి! పరోపకార బుద్ధిగల నీబోటి వైదుషీమణుల కెల్లప్పుడు పరగుణస్తుత పరాయణత్వముకాక వేరొండు కార్యముండునా.

సీ॥ పలుబాధ లొనరించబడుచు విశ్వంభరా ॥ సస్యాఢ్యయై బ్రోచు జంతుసమితి
అనిశంబు రవికైరవాప్తులు లోకసం । ఘముల శ్రద్ధాళులై గాచుచుంద్రు
పవలు రాత్రులులేక పవనుండు సర్వ చే ॥ తనులందు ప్రేమచే దనరుచుండు
జీమూతములు శింభుజేరి నీరము గ్రోలి । విరివిగా వర్షముల్ గురియుచుండు

గీ॥ అరయ నాచేత కల్పితమైన సర్వ ॥ లోకములునెల్లను ప్రకృతిలేకయెపుడు
నుండనేరవు నాకు బ్రహ్మాండకోట్లు । కల్పనవికల్పన స్థితిగాదె వనియు
నిరంతరము నాకత్యంత ప్రేమపాత్రులగు భక్తుల సంరక్షణ యొనర్చుమని నాతో ప్రార్థనపూర్వకముగ చెల్పి, భక్తోద్ధరణబుద్ధి నాకుగల్గించు నీ పరోపకారము అత్యంత శ్లాఘాపాత్రముగాదా.

లక్ష్మి॥ నిరంతరము నా కత్యంత ప్రేమపాత్రులు. నాభక్తులని వాక్రుచ్చితిరి. అటులైన మీ నిశ్చయ భావమైనయడల

మ॥ శివభక్తావళి ద్రవ్యసంపదల రాజిల్లన్ గతంబేమి లో
కవరీయత్వము గాంచు నిర్జర నదిన్ గన్నట్టి మీపాద సం
స్తవమే జీవనమంచు నెంచు హరిదాసశ్రేష్ఠులున్ భిచ్చగాం
డ్రవ నెన్ ద్రిమ్మరు టేమికారణము నాధా! సత్కృపన్ దెల్పుడీ

శ్రీమ॥ (సుఖాసీనుడై నవ్వి) పద్మాలయా!

గీ॥ యెవనిపై నా యనుగ్రహ మేగగలదో । వాని సర్వంబు హరించి పలుకరాని
కష్టములగూర్చి భిక్షాగ్రగణ్యుజేసి । అనితరానందమైన సౌఖ్యంబుగూర్తు ॥

బాలుడు కోరనమొనర్చినది తల్లికి నుపలాలించుబుద్ధి జనించనట్లు జీవుని ముప్పతిప్పలు బెట్టునది మోక్షమిచ్చు స్వభావము నాకుగల్గదు.

లక్ష్మి॥ భీమ్‌ఫలాస్ రాగము—ఆదితాళము.

జలజభవనుతా । ఏలయిటుల జేసెదావు ॥జల॥ ఖలుల యిటులజేయవలయుగాని శాంతులౌ నిన్నెదలచునట్టి భక్తవరుల దండించగ న్యాయమౌనె ॥జల॥

శ్రీమ॥ వెలిపెదరమణీ । పామరులికి తెలియలేరు ॥వెలి॥ ఖలులకిచ్చునట్టి సుఖము నిలువదు చంచలమునిజము యిలను వెలయు ముల్కాల్ల నిలయూడాంజనేయ దెరుగు ॥వె॥

యింకొక రహసంమెరింగించెద.

సీ॥ పలుమారు తప్తమై బంగారు వెలలేని । కాంతివహించియు గ్రాలుగాదే
సానబగ సూక్ష్మమై వజ్రమనితర । భాస్వీత వస్తువై వరలుగాదె
రోకటిదెబ్బలుదాక వడ్లను బియ్య । మై వంటకొప్పిదమౌనుగాదె
ఖండ ఖండంబిత్తు దండంబుగావింప । మధురసంబిచ్చియు మసలుగాదె

గీ॥ అరయ కష్టిఫలీ యను నార్యవచన । మెరుగవే ప్రాణిగణమెల్ల దురితసమితి
వలన కష్టంబులొంది తత్వమునెరింగి । విపుల సౌఖ్యంబు గాంతురో వెలదిమిన్న॥

మున్నొకసారి నిరంతర ప్రపంచ సేవాపరాయణుండగు నారదుడీ విషయమునుగూర్చి సంప్రశ్న మొనర్చెను.

(నారదుడు భూదేవితో గానముసేయుచు ప్రవేశము.)

యమన్ కల్యాణిరాగము — ఆదితాళము,

శౌరీ మమ్మాగావా ॥ జాలమిదేలా । శౌరీ॥ పరమానందాభరిత మనోంబుజ ॥శౌరీ॥ శ్రిత జన హృద్గదా జీవసుఖేలా । జితకల్మషభాసిత గుణజాలా ॥శౌరీ॥ భవజలనిధిలోబడి తపియించెడి అవినీతుడ ముల్కాల్లకపినుతా ॥శౌరీ॥

నార॥ (విష్ణుమూర్తినిగాంచి) అహా! ధన్యుడను ధన్యుడను.

సీ॥ క్రొక్కారు మెరుగుతోగూడు జీమూతంబు । పలె రమాదేవితో వెలయువాని
నైర్మల్య సంఫుల్ల నాళీకముల యనా । దరమొనరించు నేత్రములవాని
పృజ్ఞాలములకు సంప్రీతి గల్గించెడి । లలితపిశంగ చేలంబువాని
నలుమొగంబులుగల్గు తొలిపలుకు దేవరన్ । గన్నట్టి నాభిపంకజమువాని

గీ॥ లాలితామోదయుత వనమాలవాని । కాంతిగుల్కెడి కౌస్తుభ గళమ్మువాని
పరమ భక్తాళినుత పదాబ్జములవాని । గాంచగంటిని కన్నుల కరవుదీర

అమ్మా ధరిత్రీనుతల్లీ! అల్లదే అటుగాంచుమా. కన్నుల పండువొనర్చు రమామనో హరుని.

భూదే॥ అహా! పవిత్రురాలనైతిని.

మోహనరాగము—రూపకతాళము.

దివ్యమైనరూపంబును దిలకించితి ధన్యమయ్యె॥ది॥ అవ్యయసుఖదాయకమై అనుపమానమై వెలుంగు ॥ది॥ భవ్యమైన మకుటంబును భాసిల్లగ శీర్షంబున । నవ్యకౌస్తుభము కంఠమునన్

తులరారగ నొప్పెడి ॥దివ్య॥ సకల దైత్యభీకరమగు శంఖచక్ర గదశార్ఙ్గము ప్రకటితముగ ధరియించియు వరభుజంగతల్పమున । అకళంకంబుగ వెలసెడి అవనినొప్పు ముల్కాల్లా సుకరుండగు పావని సంస్తుతపదుఁడౌ నారాయణు ॥ది॥

నార॥ (నారాయణమూర్తిని సమీపించి చేతులు జోడించి)

ఉ॥ అనుపమ శోభనాస్పదములై మునిమానస వీథులెల్ల పా
వన మొనరించు శక్తిగల వైత్రి దివాపగ జన్మభూములై
వనజకదంబముఁ బరిభవ క్రియకుఁ సమర్థములై బలీం
ద్రుని మకుటంబులైన భవదీయ పదంబుల నాశ్రయించెదన్.

భూదే॥ (చేతులు జోడించి)

ఉ॥ సారవిహీనమై యడరు సంసృతి నిష్టవహించి ప్రేమ దు
ర్వారములై చెలంగ సుత బాంధవ మిత్ర కళత్ర భృత్యులు
ధారకులంచు నెంచివి పదాంబుధిలోన మునుంగు వారికిన్
తారకమైన తావక పదాబ్జమునన్ తలసోకి మ్రొక్కెదన్

శ్రీమ॥ నారదా! భూదేవీ! మీకే విపత్తులులేక క్షేమముగ నున్నవారలా?

నార॥ దేవా! సర్వము నెరుంగువాడవై నేమియు యెరుంగనితాని చందమున ప్రశ్నించ మేమేమనువారము. (భూదేవిని వీక్షించి) తల్లీ విశ్వంభరీ! నీయాపద నా దేవదేవున కెరింగించుము.

భూదేవి॥ దుష్టశిక్షా! శిష్టపరిపాలన పరాయణ ధర్మసంత్రాణశీలా! నీవు సకలము వీక్షించుచు కనులు మూసుకొని యేమియు యెనర్వజాలనివాని చందము వర్తిల్లుచుండ మాబాధ లుపశమింప జేయువారలెవరు?

శ్రీమ॥ మీకుగల్గిన కష్టములెవ్వియో వచింపుడు.

భూదే॥ నేనుభరించు కష్టము లేమనుదాన. జనులెల్లరు విద్యాగంధ రహితులై కామక్రోధాది గుణంబులకు లోనై కర్మజ్ఞానభక్తుల మరచి, శాంతి దయా తపస్సత్యంబుల కాలదన్ని పరోపకార మన్నమాట స్వప్నమందైన స్మరింపక అల్పాయుష్య, అల్పారోగ్య, అల్పాకార్య, అల్పాలోచన, అల్పశరీరులై, నిర్వీర్యులై, మహారోగపీడితులై, హింసా-సత్యద్యూత పాన జారచోరాది కృత్యములందు బద్ధానురాగులై, స్వేచ్ఛావిహారులై స్వశరీర పోషకులై, పరాపకార పరాయణులై, ద్వేషా-సూయా మత్సరగ్రస్తులై, మందబుద్ధి గలవారలై సంచరింపుచుండ భరించుటకు నా కతిభారమై మహా విపత్సముద్రమునబడి పరితపించుచున్న నన్నుద్ధరించుటకు మీరే సమర్థులు.

అసావేరి రాగము—ఆదితాళము.

శ్రీరమణా నాచింతబాప యాధారమీవెయని నమ్మితి మదిలో॥ సూరివినుత నీవికతిగ ననుజూచి యూరకుండ భావ్యమగునే॥ శ్రితజనులను రక్షింపకున్న నా । గతిదలంచువారలెవ్వరయ్య ॥శ్రీ॥ కరుణాకర ముల్కాల్లకేసరీ । వరతవయార్చిత పాదపంకజ ॥శ్రీ।

(లక్ష్మీదేవినిగాంచి) చెల్లెలా! నీవైన యించుక నామారుగ నాథుని ప్రార్థించి తెల్పుము।

శివ॥ ప్రాణేశ్వరీ విశ్వంభరీ యిట్లు ప్రపంచము మారిననేకగా నాకు చేతనోద్ధరణ బుద్ధిజనించి యేదో యొక యవతారము ధరించి ధర్మస్థాపనమొనర్తు (నారదునిగాంచి) నారదా యికవినరదుగుడు. నేటికి కాలమునందే చంద్రభాగతీరమున విరాజిల్లు పండరీపురమున పాండురంగ యవతారము ధరించి యీలక్ష్మీదేవిని రుక్మాబాయిగా అవతరింపజేసి నా భక్తులగు శుకనామదేవ ఉద్ధవా ప్రహ్లాదభక్తవత్సలుల లోకమున బుట్టించి వారిచే కర్మజ్ఞాన భక్తి వైరాగ్యాదులు జనులకు బోధింపజేసి లోకోద్ధరణ మొనర్చి మేదినీ భారము నివారించెదపొండు.

(అని నిష్క్రమింతురు)

నార॥ చిత్తము.

భూదే॥

నార॥ మాల్కాస్ రాగము – ఆదితాళము

కరుణాకర । హే శ్రీధరా ॥కరు॥ పరమేశ శక్రాపర చంద్రదివా । కరనేత్రశోభాకరరుక్మిణీశ ॥కరు॥ మునివృత్తిపయోజ వనజాప్తపావన రూపఘోర దనుజాళిజైత్ర । వనమాలి దీనావన సచ్చరిత్ర । వినవేల నాప్రార్థన వాసుదేవ ॥కరు॥

(అని నిష్క్రమింతురు)

తృతీయ రంగము

(పండరీపుర ప్రాంతము అరణ్యభూమి)

(దివాన్ ఖాన్ అనే యొకతురుష్కుడు తుపాకిచేధరించి నిట్టూర్పువిడుచుచు ప్రవేశము)

దివాన్॥ అరేతుబోమె మేరే మాహాంతు దేఖకర్ బేటా తు ఖానా ఖాకర్ బందూక్ లేకర్ షికారికెవాస్తె జంగల్ కుజావో బోలె అబ్ మై తోడాఖాకర్ దోదర్భి బందూక్ హాథ్ మే లేకర్ జంగల్ కు ఆయా అబ్ తక్ ఫిరుపిరికే పరేషాన్ హువా. ఏకవ్యాభిన జరాయా నహీహై అబ్ కైసాఘురుక్ జానక్యాబోల్నా (విచారించి) అచ్చా హిక్మత్ నజరాయ ఏక్ గుడ్ గుడ్ కు మార్ కె ఘరుక్ జాతాహుం (అని వొక వృక్షమును జూచి గురిపెట్టును)

(రామనాథుడు తాళములు వాయించుచు ప్రవేశము.)

బేహాగ్ రాగము ఆదితాళము

పండరినాథమమ్ము పాలించుమాహరి ॥పండా॥ పుండరీకాక్షానీ దండాజేరితినయ్య శ్రీపుండరీకవరదకృపతో పోషించరావేల ॥పండా॥ పంకేరుహాక్షునాదు సంకటములు బాపుమి మీనాంక జనకవినుత పాదపంకజ శ్రీరుక్మిణీశ ॥పం॥ యిలను వెలయు ముల్కల్లా నిలయుడైన వాయునుతుని । సలలితకృప కాచినట్టి సదయహృదయ పరమేశా ॥పం॥

శ్రీమ౹దమారమురా గోవి దోహారి జాయ్ మనా పుండరీకహారి కికేల్ హారిగోవిందా ఘదళీవాసగోవిందా ప. మనుగుహ గోవి దా.

దివాణ్॥ అరెఅల్లా మె క్యాకిగ్యా [చిమునుకొనుచు కుపాకి కి దబెట్టి నెత్తికొట్టుకొని రామనాథుని పైకురికి ఘూంతేలి ఘోయిం—ఘోయిందా బోల్కే యిక్యా ఖుద్ ఖిడ్‌కర్కే మేరా బడాషికార్ ఖరాబ్ కర్దియారె (కుపాకి తీసుకొని) తుంకుబందూక్‌సే హుడాకర్ హాలాల్ కర్తాహుం దేఖో హాంకుబోహాత్ ఘుస్సాఆయా (పైపైబోవును)

రామ॥ సాహెబుగారు.

దివాణ్॥ సాహెబ్ నహీ గీయెబ్ నహీ మార్తాహుం.

రామ॥ ఎందులకీ కాకిగోల. ఎందులకీ కోపము. ఎందులకీయాతురత.

దివా॥ అరేతుకవ్వోంకి సమాజ్ ఠోక్కర్ హమారా బడాషికారి ఖరాబ్‌కరె ఫిర్ హాంకు కవ్వోంకి సమాజ్ సహో బోలె నాలాయక్

రామ॥ నవ్వి ఓహో నాహారిభజనచేత నీషికారి పాడైనదనియా నీకోపమునకు కారణము నేనొకటిచెప్పెద వినుము.

మ॥ వనిలోపర్ణ తృణంబులన్ దిని నదీపానీయముల్ గోలిఖే
లనగావిం చెడి సాధుజంతువుల సర్వజ్ఞాభిమానుండవై
వనటన్ నొందుచు జంపవాడియుగునే ప్రాల్మారియున్ మాంసభో
జనుడౌవానికి శ్రేయమున్ గలదె హింసాదూషడే పాపుడౌ॥

నీవు మానవుండవై జూదము వేటయు పానము అతిభిక్షణాసక్తియు యీనాలుగు దుర్వ్యసనములని తలంచక యిటు చరింప పాడియా.

దివాణ్॥ అరేనిశాన్‌దక్ హమేసా ఘోయింపాఘోయిందా బోల్ కరు ఫిర్నేవాలేకు ఘోషుకా మజా క్యామాలుం యేక్ దిఫా ఘోషుఖా నేత్రో తుంకెభి నహీచోడ్తే. దేఖో హమారేపాస్ చారు పాంచుక బాబ్ హై దేతాహుం ఖావో వుస్ కా మజా మాలుంహోతే.

రామ॥ ఛీ దుష్టుడా తాకెడ్డకోతి వనమెల్ల జెరచె నన్నట్లు నీవుచెడిన దేకాక నన్ను గూడ చెరుప నెంచితివా.

దివాణ్॥ అరే తుమారే యేథంమే (మాసంమాంసేన వర్ధతే అని బోలైచే.

రామ॥ అది సామాన్యవచనము దానిని విశేష వాక్యము ఖండించుచున్నది (యెట్లన్న (ఆత్మవత్సర్వభూతాని – అహింసా పరమోధర్మ) అనియు పోని నీవనునదే విశేష వాక్యముగా వాడుదమన్న మాంసం మాంసేవర్ధతే) మాంసముచేత శరీరమాంసము వృద్ధినొందుచున్నది. శరీరము యెట్టిదనుండవంటివి. శీర్యతే ఇతి శరీరము అది యెన్నడైన నశించు స్వభావముగలది. అట్టి శరీరమునకు మాంసము వృద్ధిపరచిన లాభమేమి క్షణభంగురమగు శరీర సౌఖ్యమునకు నాసించి ఆత్మహత్యల గావించువారికి జయము గల్గునా. నీవే నిశ్చయాత్మక బుద్ధిగలవాడవయి యోచింపుము.

దివాణ్॥ అరేబాప్‌రే యెబాత్ సాబ్ సచ్చిహై.

రామ॥ అన్ని జంతువులు మానవుల కుపకారము మొనర్చుటకై భగవంతుడు నిర్మించెను. నేటినుండి నీవేటమాను.

సీ॥ ఫలభక్షకములదిగో వెలగాంచు పక్షులు । కిసలయము మీకేమి గలుగఁజేసె
ఆకులలముల మేయు మేకలు గొరియలు । పీడమీకేమి ప్రాప్తింపజేసె
కసువుల గింజలో గ్రాసంబు గొనుకోళ్ళు । యపకృతి మీకేమి యాచరించె
నీటిలోఁగ్రెడి కీటకంబులుదిను । చేపలుమీకేమి చేటుజేసె
గీ॥ కన్నబిడ్డల చందమ్ము గావరమున । సాకఁకితినుటై పిన్నుట చంపిరుచ్య
మనుచు భక్షించి మర్త్యులై జనుటమేలే । జంతుగోకులులేవె మీస్వాంతమందు॥

వ॥ ఆయొర్రలను రక్తము వాటితలలోగల క్రిములు వాటి ప్రేగులలోగల్గు దుర్గంధ మలము మీకట్లు యిష్టపడును.

దివా॥ అజ్ సే మైక్యాకర్నా జగాబోలో అప్‌కు సలాం కర్తాహుం.

రామ॥ నేటినుండి నీజంతుహింస మాని భగవన్నామానుసంధాన మొనర్చుచుండుము. నీకిహపరసుఖము చేకూరును [యిటునటుజూచి] యికబొమ్మ ప్రొద్దుబోవుచున్నది నేనెరుగవలయును

దివాన్॥ కిదరు జాతే పండితమహరాజ్

రామ॥ పండరిపురమునకు.

దివా॥ కిస్‌వాస్తే.

రామ॥ భక్తుల పాలిటి ముంగొంగు పసిడియగు పాండురంగని సేవించి తీర్థప్రసాదము ననుగ్రహించి దిగ్గున దరవి గహనమును సేవించి ధన్యాత్ముఁడ నయ్యెదను.

దివాన్॥ అప్‌కు సలాం కర్తాహుం హ క్ సాన్ జేరుజావో మైపాండురంగణి భజన్ కర్తాహుం జరామైభీ ఘుర్కుజాకిరు బందూక్ చోడ్కె మేరామాతాకీ బోల్కె అతాహుం.

రామ॥ (నవ్వి) సాహెబుగారు.

గీ॥ పాండురంగణి భజనకై బంధుజనుల । పడతి తలిదండ్రి యాజల బడయునేల
పాడుదేహంబుకేనీవు బంధుజనులు । గాని పరలోకసాధకుల్ గారుసుజను॥

నీపిచ్చిభ్రమలుమాని అలసి పక నాదిక్క్షేత్రమున కరుగుదము రమ్ము

దివాన్॥ అచ్ఛా చెలియే.

రామ॥ హరిభజనకు జను సమయమున యీ ఆయుధములెందులకు వీటినెక్కడనైన పారవేయుము.

దివాన్॥ అచ్ఛా (అని బందూకు నొకచోటబెట్టి) చెలో

రామ॥ ధన్యాసిరాగము - ఆదితాళము.

పాండురంగ మంగళకరమాధవ పుండరీకనయనా ॥పాం॥ అండజవాహన కుండలిశయనా మండిత కౌస్తుభ మణిగణభూషశ్రీ ॥పాం॥ వనజభవార్చిత చరణా । దనుజహరణ పావన శ్రీరమణా ॥పాం॥ ధరణివెలయుమువుల్లల్లి సమీరణ । వరతనయార్చిత చరణకిసలయా ॥పాం॥

(నిష్క్రమింతురు)

నామదేవ కల్యాణము

ద్వితీయాంకము

ప్రథమరంగము

(పాండురంగ దేవాలయము)

కొందరు భక్తులు కూల్చొని భజనసేయుచుందురు పూజారి విశ్వనాథమనునతడు స్వామినర్చించుచుండును

విశ్వ॥ అసావేరిరాగము ఆదితాళము.

శిరమణీశ్వర శ్రితజనసుతపద సారసభవభయ దూరహారీ ॥శ్రీ॥ కరుణాకర శుభకర చరితా నరకాసుర ఘనమదవిజితా ॥శ్రీర॥ దరహసితానన సరసిరుహా । పరిమళయుత వనమాలగళా । వరముల్కల్లపురీశ్వరతరుచర వరదపరాత్పర సురవినుతా ॥శ్రీ॥

శ్లో॥ ఉత్తిష్ఠోత్తిష్ఠ శ్రీరంగ । ఉత్తిష్ఠ పురుషోత్తమా ।
ఉత్తిష్ఠ కమలానాథా । భక్తౌఘం పావనంకురు॥

అర్ఘ్యపాద్యము లొసంగి భక్తులనుగాంచి యింకను పరమభాగవత శిఖామణియగుదామాజి గారు రానులేదా.

రామ॥ అయ్యా దామాజిగారు స్నానకర్మానుష్ఠానాది విధులొనర్చుటకై గృహితో చంద్రభాగ తీరమునకు జని స్నానమొనర్చి అనుష్ఠానాది విధులొనర్చి కొందరి భక్తవతంసులగూడి అటనే భజనానంద నిమగ్న మానసుడైయుండ దిలకించితిని అతని భజనమేమనువాడ.

సీ॥ ప్రకటిత ప్రణవాక్షర ధ్వనిగనుచున్న । తంబూర కుడిచేత దనరుచుండ
చిరుతగజ్జెలతో భాసిల్లెడు చిరుతలు । దాపలిచేతిలో తాండవింప
మార్గియరాగ సమంచితకీర్తనల్ । శృతితాళమూర్చన గతులనొప్ప
కాళ్లగజ్జియలు నిక్వాణంబు శ్రోత్రప । ర్వతుగ విఖ్యాతమై వరలుచుండ
గీ॥ ముత్తెములయట్లు యశ్రువుల్ మద్దుమోము । నందుభాసిల్ల సంతతానందమైన
భక్తిచేకన్నులరమోడ్చి పక్షిగణము । చలమునమాను భజనంబు సల్పుచుండె॥

వ॥ ఆట్టితిరుణాముని సాధుకృపతేంపుని హృదయ మెట్లు డెనోయూహించ నేవరితరము (ఇంచుక యూరకొని) అయ్యా మీ మిత్రుని విషయ మడుగవలయునని కోరిక గల్గు చున్నయది అడుగవచ్చునా.

విశ్వ॥ నిస్సందేహముగ.

రామ॥ దామాజిగారు శూద్రకులజుడని వినియుంటిని నిశ్చయమా.

విశ్వ॥ వెరివాడ ఎంతమాట.

మ॥ కులగోత్రంబులు రూపవయిభవము । వాక్చాతుర్య భేదంబులన్
దలుపన్ నేటికి యెట్టివాడయిన । నయదర్శి మనోవాదుని
శ్చలభక్తిన్ వినుతించెనేని కలుష । స్తంఘాతమున్ దోంచివ
ర్తిలు శ్రీభాగవతోత్తముండనుచు । ధాత్రిన్ పూజనీయంబుగా॥

సకలలోక సార్వభౌముడగు పాండురంగని గొల్చుటకు సేవించుటకు కులగోత్ర స్త్రీపుం న్నపుంసకముల విచారించ నక్కరలేదు. అయిన నీవడిగినందులకు దెల్పెద వినుము అతడు శూద్రకులమునందుద్భవించి కుట్టుపని జేయుచు మేతవాడని అనుపమాన కీర్తివహించి నడు అతని సద్గుణముల నుపమానములు.

సీ॥ స్వప్నమందైన హాస్యమునందునను గాని । దబ్బరలాడని తథ్యమూర్తి
తనుప్రాణధనములన్ గొనెడివారలనైన । నిందించబోని నానందయుతుడు
తనరీతి సకల భూతశ్రేణి సతతంబు । కరుణార్ద్రహృదయుడై గాంచుమతుడు
ఘనతరంబైన రాగద్వేషముల నెల్ల । బోకడంచినయట్టి పుణ్యమూర్తి
గీ॥ ఇంద్రియంబుల గెల్చిను పేంద్రులీల । అఖిలమంతయు విష్ణుమయంబటంచు
దలచు శ్రీహరినామ కీర్తనమునందు । మనసునిల్పిన భవ్యదామాజి ఘనుడు॥

(సంసర్గదోషేణ గుణాభవంతి) యనునట్లు అనుమానీయుని గృహిణియగు గుణాబాయి సుగుణ సంపద వర్ణనీయమే.

రామ॥ ఆసాధ్వీమణి గుణము లించుక దెల్పి ధన్యునిగా జేయుడు.

విశ్వ॥ శ్రీరాగము – ఆది.

ఆరమణీమణి గుణవిఖ్యాతిన్ । వినుతించగ శక్యమె ॥ఆ॥ సారసాక్షి విస్ఫారశాంతియుత కీరవాణి దూరకలుశ మానస ॥ఆర॥ చెలజన్యంబు నెలతరూపమును తళుకుజెలకు చూపుల వినోదము ॥ఆర॥ ధరణివెలయు మల్కాల్లపురీకపి । వరదుడైనహరి గొల్చుసతతము ॥ఆర॥

సీ॥ పతిపదాంభోజ సేవానంద సామ్రాజ్య । సింహాసనంబధిష్టించె సుమతి
శాంతిదయాచార సౌధరాజంబుపై । విహరించునట్టి సాధ్వీలలామ
అధితిసత్కారభా । గ్యాబ్ధివీచిక పరం । పరదేలియాడెను తరుణిమిన్న
సత్యవ్రతసుధా స్వాదనంబొనరించి । మత్తిల్లిగాలెడు మధురవాణి

గీ॥ కలుష సాంద్రాంధకార వికారదూరి । శాంతగుణయుత భవ్యవిశాలచిత్త
అన్యపురుషుల సోదరులంచు మదిని । దలచు యాగుణాబాయి వర్తనము భళిరే॥

అతి దారిద్ర్యమైనను వారిరువురు యించుకేనియు దుఃఖమనుమాట యెరుంగ భగవత్ప్రసాదములచే సంతోషము నొందుచు నిరంతరము భగవన్నామానుసంధానముచే కాలము గడుపుచు యుప్పొంగుచుండిరి. అట్టివారలు యెట్టికులమున జనించిన ప్రశంసపాత్రులు గారా.

రాము॥ (ఆశ్చర్యమున) యిట్టిసుగుణములు మానవులకు పూర్వజన్మ సుకృత విశేషముచే పట్టుబడును. యింతవరకు నేను అజ్ఞానాంధకార నిమగ్నచిత్తుండనై దామాజిగారు శూద్రకులజుడు నేనగ్రజన్ముడను నాన యోగ తపోవంతుడనని గర్వాంధుడనై సంచరించితిని యిపుడు నీకుబోధవలన నాగర్వంపటాపంచలైనది యొక వేలజన్మము లెత్తినను దామాజిగారిని అందుకోనజాలను.

(దామాజి గుణాబాయితో ప్రవేశము)

దామా॥ మోహనరాగము – ఆదితాళము

మురహరకృపాకలితా । శ్రీనేతా ॥మురః॥ నరకాసురహరణా దీనావన ॥మురః॥ దరహసితానన సరసిజ కౌస్తుభ । ధరకంధర రాధామనోహర ॥మురః॥ నవభాసితపల్లవసమకోమల । కువలయదళ నీలాకుశీలా ॥మురః॥ ఘనచరిత్ర ముల్కుల్ల సమీరణ తనయవినుత పాదా వినోదా ॥మురః॥

దేవీ ఆటుగాంచుము.

శా॥ కానన్ దృక్తతికిన్ ప్రమోదకరమై । గ్రాలెన్ సుధాదీప్తిచే
నానాచిత్రిత చిత్రసాంద్రమురసంతానంబుచే హేమకుం
బానూనప్రతిభాన్వితంబుచేతుక । ధ్వానంబుచే సుందరం
బైనవ్యప్రభ గుల్కుచున్ వారి । బహిర్ద్వారంబు పూజ్యంబుగా॥

గుణా॥ (ఆలకించి) నాథా అదుగో ఘంటలనాదము మ్రోగుచున్నది స్వామికి నివేదన యగుచుండవచ్చును.

దామా॥ తొందరగా నడువు (అని నడచుచుందురు)

దామా, గుణా॥ (ఆలయమున ప్రవేశించి) పండరీపురవాస గోవిందా హరి (నమస్కరింతురు)

విశ్వ॥ దామాజిగారు విచ్చేసితిరా స్వామికి పూజానివేదన మొదలగు కార్యములు జరిగినవి. కాని మీరు రావలయునని మంగళాశాసన మాపితిని వొక మంగళారతి పాడుము (మంగళారతి ముట్టించి)

దామా॥ మంగళారతి బేహాగ్ – ఆదితాళము

ఆరతి శ్రీరంగా । మంగళ ॥ఆర॥ సారాసారవిచారమానసా ॥ఆర॥ వేదకామిని శిక్ష

సుఖేలా । శ్రీదయితారక్షిత శ్రితజాలా ॥ఆర॥ గిరిధర మంగళచరితాభవభయ । హరణా భక్తోద్ధరణపావన ॥ఆర॥ కరుణాకర ముల్కల్లపావనీ । వరదాశ్రితజనవాంఛితప్రదా॥ఆ॥

(నమస్కరించును)

విశ్వ॥ నిత్యశ్రీరస్తు నిత్యమంగళాని భవంతు సతతం శ్రీరస్తు సమస్త సన్మంగళాని భవంతు చతుస్సాగర పర్యంతం గోబ్రాహ్మణేభ్యః శుభం భవతు [భక్తులందరికి మంగళారతి చూపును అందరు నమస్కరింతురు భక్తవత్సలులారా తీర్థప్రసాదముల స్వీకరింపుడు (అందరు తీర్థప్రసాదములు స్వీకరింతురు పాండురంగస్వామికి భక్తులు నమస్కరించి నిష్క్రమింతురు.

గుణా॥ (చేతులుజోడించి) దేవా పాండురంగా భక్తవత్సలా.

అసావేరిరాగము – ఆదితాళము.

భగవన్ శ్రీరమణా । పాండురంగా ॥భగ॥ జగదోద్ధార నగధరమురహర నిగమవేద్య సాన్నిధ్యము సంగవె ॥భగ॥ వజ్రిసుందరి హృద్వనజ విభాకర సుజనావన భవసూదన శ్రీహరి ॥భగ॥ కామజనక ముల్కల్లపవనసుత । కామితార్థ దాయకపరమేశా ॥భగ॥

వ॥ నీభక్తులమగు మమ్మెంతకాలమిట్లు పరీక్షించెదవు సర్వభూత దయాపరయను నీబిరుదము సార్థ పరచుకొనకయుండుట ధర్మమా,

మ॥ పురుహూతాత్మజుపై విభీషణునిపై । భూతేశుపై గోపికా
తరుణీబృందముపై కుచేలుపయి । రాధాదేవిపై కుబ్జపై
కరిపైశంతను పుత్రుపై విదురుపై । కాకోదరాట్పైన నీ
కరుణన్ జూపినయట్లు మాపయిన । రంగా జూపవే మ్రొక్కెదన్॥

(నమస్కరించును)

దామా॥ యమన్ కల్యాణిరాగము – రూపకము.

తెలియరద్భుతము । భవదీయనవ్యలీల జాలము ॥తెలియ॥ జలజగర్భ వామదేవసంయమీశ్వరులు యోగులు అలఘుమతులు సురకిన్నరులరయలేరు చిత్రముహరి ॥తెలి॥ సకలప్రపంచము రంగస్థలిగా నొనరించిజీవ ప్రకరముచే సొగసుగ నాటక మాడింతువు భళిభళి ॥తెలి॥ నవనవతారంబుల నవ్యగతినిధరింతువు భువిని వెలయు ముల్కల్లపవనాత్మజు వందితపద॥తెలి॥

వ॥ కాష్ఠమునందగ్ని ప్రజ్వరిల్లు చందమున సకల చరాచరముల యంతంతరాత్మవై ప్రకాశించుచు జీవులొనర్చు సుకృత దుష్కృతముల వీక్షింపుచుందువు భవదీయ నిర్మితమగు మాయజాలము ద్రెంపుకొనజాలక జీవులు అజ్ఞానాంధత్వమున మునింగి తను ధన ఘనములే శాశ్వతములని దలంచి నారక కృత్యము లాచరించుచు విఱ్రవీగుచుందురు. వారెన్నటికి నీదృష్టిపథములో బడరుసుమా (విచారించి) అదియెట్లు యిదమిద్ధమనినిశ్చయించు వారెవరు నిగ్రహానుగ్రహ సమర్థుడవగు తావకీన కృపాగుణము యజనయాజనాది కృత్యములొనర్చి పవిత్రుడై మోక్షసౌధ మారోహించ సిద్ధమగువానిని అంతులేని నరకమున

ద్రోహువు నిరంతరము పాపకృత్యము లొనర్చుచు కుంభీపాకమున కరుగువానిని మోక్ష సౌధ మారోహింప జేసెదవు యీ రెంటికి నీవే సమర్థుడవు దీనికి నిదర్శన మేమన.

ఉ॥ పారుడు మున్న జాముళుడు । బాసికయందను రాగుడై దురా
చారపరాయణత్వమున । సంతతిగాంచియు చిన్నపుత్రు నీ
పేరున నంత్యమందునను । పేర్కొనకాలుని భృత్యవర్గమున్
పారయొనర్చి భక్తునిగ । భవ్యునిగా యొనరింపవే హరీ॥

యిట్టి అసాధారణమగు నీగుణగణంబుల లెక్కించ వేనోళ్ళ చిలువకైన శక్యమా.

సీ॥ దండంబు పద్మభవాండభాండానేక । నిర్మాణ విస్ఫార నిపుణనీకు
జేజేలు యోగి హృద్రాజీవ సంస్థిత । ప్రకటితకిసలయ పాదనీకు
జోహారు వాక్షస ప్రాభవగర్వాటోప । సారంగరాజ పంచాస్యనీకు
వందనం బాశ్రిత సందోహశతపత్ర । ప్రత్యూషకాల సప్తాశ్వనీకు
గీ॥ సైకసాష్టాంగములు రసానాథనీకు । ప్రణతులమ్మ్రతచరిత ప్రభావనీకు
బహునమస్కారము వీరవర్యనీకు । అనంతసేవాంజలులు దివ్యాత్మనీకు॥

(నమస్కరించును)

కాంతామణీ యికపోవుదము రమ్ము.

గుణా॥ చిత్తము.

దామా॥ ఆరభిరాగము - ఆదితాళము

వేదాంతమెనుఖము । విశ్వల ॥వేదా॥ మేదినిసైగల సుఖము లకన్నను ॥వేదా॥ వాదభేదముల మానియు శ్రీహరి పాదపద్మములు భజింపుచుండెడి ॥వేదాం॥ తనయపుత్రహిత ధన నిశాంతములు । వనితాపరిష్పందన భోగాదులు । ఘనభవహము గాదేమనసా । ఘన మాల్కల్లా కపివరుసాక్షిగ ॥వేదాం॥

(నిష్క్రమింతురు.)

ద్వితీయ రంగము

దామాజిగారి గృహము

దామాజిగారు మరికొందరు భక్తులు దివాణ్ భజనయొనర్చి పడుకొనియుందురు.
గుణాబాయి కూర్చొనియుండి

గుణా॥ (తనలో) భాగేశ్వరిరాగము - ఖండితగతి

దీనజనరక్షణమెగానీకుబిరుదు ॥దీన॥ దానవనిచయ సంహారణా వనజాక్షా శుభకర ॥దీన॥ జ్ఞానస్వరూపనీచరితమెరుఁగలరా భూనాథవంద్య పూజిత పాదపంకజ ॥దీన॥ భక్తార్తిదూర కుంభజార్చ్య ధౌరేయముక్తకుల జనతతి ముల్కల్ల కపినుతా ॥దీన॥

వ॥ (అందరినిజూచి) ప్రాణేశ్వరుడు భక్తవతంసులు యిందాక భజన మొనర్చి నిద్రించినరు. నాకింక నిద్రవచ్చుటలేదు. భజనమొనరింతమన్నను నేటికి ఆరుదినము లయ్యె భగవత్తీర్థ ప్రసాదములుదప్ప వేరే భోజనమనుమాట లేకుండుటచే కడుపులో చేయిపెట్టి కలిపినటుల కన్నులు పచ్చగానై భూమ్యాకాశము ఏకమగునటులమరొకతరియీ భూచక్రమంతయు కులాలచక్ర చందమున గిరగిర దిరుగునటుల గాన్పించుచు మాటలు తడబడుచున్నవి. యీపాడు దారిద్ర్య పిశాచము మమ్మావరించుట చేతనేగదా మాకీ కఠినోపవాసదీక్ష (సాధునిగాంచి) సాధువకు యీదారిద్ర్యమే సుఖముగా దోచుట చేతనే వ్యాపారమనుమాటకు స్వస్తిచెప్పి ఆజగదేక ప్రభువగు పాండురంగని భజనానంద నిమగ్న చిత్తకమలుడై వర్తిల్లు చుండెను నేనైన కులవృత్తియగు కుట్టుపని జేసెదనన్న వల దు. ఆ పని మానుము. పరులయాచించిన ఫలములేదు. నిరంతర భక్తజన ఆపన్నివారణ ధారేయుడగు పాండురంగని స్మరించుమని అనారతము చెవినయిల్లుగట్టిన చందము వచిం పుచుండిరి. వారి వాక్యము వినకుండుట ధర్మముకాదు. నాకును యిక పాండురంగని భజనమే కర్తవ్యము (భగవాను నుద్దేశించి) దేవా భక్త జనానందదాయకా. పాండురంగా యితర దేవతారాధనము మాని యితరాంతరముల విసర్జించి యితర సాధనముల గడ గాలదన్ని మంత్రరాజమగు నీదివ్యమంత్రము స్మరింపుచు జగదేక సుందరమగు తావకీన అర్చావతారము పూజించుచు కాలము గడుపు మమ్ముద్ధరించు బుద్ధి నీకేల జనించదయ్యె.

శా॥ నావిజ్ఞప్తి పరాకుచేవినవో । కర్ణంబుల్ వినంరావో ని
దానివేశంబున చొక్కుచుంటివో । సుదన్తా భద్రకాళిందిస
త్యావైదర్భి వివాదమాన్పుటకు । కార్యంబేదో యూహించ నీ
భావంబుల్ వికలంబునొందినదో । దేవాపాండురంగ ప్రభో॥

నిరంతర భక్తార్తిల్ విదూరుండను నీసార్థక నామము నైన తలంచకుంటివి భక్తవర్గము సంకట పడుచుండ దక్షిణ నాయకత్వము వహించి రుక్మిణ్యాది కాంతాలోలుడవై విలాస ముగ యలరారుట భావ్యమా పుత్రవర్గము పడరాని పాట్లు బడుచు యుండ హాయిగా సుఖించు తలిదండ్రులుందురా నిన్ననేకభక్తవర్గము అనంత కల్యాణ గుణగణ సమేతుండ వని వర్ణించగ ఆలకించితిని అందు నొకటియేనియు నాకు గాన్పించుటలేవు గోవిందా.

సీ॥ అగచాట్లు పడెడి ప్రహ్లాదునేలిభవ । త్వాత్సల్య మెచ్చోట వరలుచుండె
విముఖత్వమొందు విభీషణు కొసగునీ । యభయదానంబెందు యడరుచుండె
గ్రాహంబుచేజిక్కు కరిపైన జూపునీ । యార్తిజైత్రిత్వ మెందరిగియుండే
వస్త్రంబులిచ్చి ద్రౌపదిగాపాడునీ । యౌదార్యమెచట పాడైయ్యియుండె
గీ॥ రాతిగుండును వన్నెల నాతిజేయు । యుమ్మదఘశోషణంబెట యొదగియుండె
ధృవనకొసగిన అగణిత శ్రేయగుణము । తపముసేయుచు యెచ్చోట దనరుచుండె॥

(ఇంచుకయూరకొని) నిన్ననవలసిన పని యేమియులేదు యిది యంతయు మాపురాకృత కర్మఫలము (చెంపలుగొట్టుకొని) స్వామి పాండురంగా పైత్యము ప్రబలిపోవుటచేత నొడలెరుంగక నిన్నెత్తిపొడపు కూతల కూసితిని క్షమింపుడు.

భాగేశ్వరిరాగము – ఆదితాళము.

సూరినుతాచరణా । భవభయ తరణా । రిపు హరణా ॥సూ॥ పరమపురుష నామొరవినవా హరీ శరణాగత రక్షణ తత్పరుడవె॥సూరి॥ భక్తజనుల యాపదలదోలయా సక్తిపరుడవీవే గద శౌరీ ॥సూరి॥ దురితులమంచని నరయక తావక కరుణజూపు ముల్కాల్ల కపినుతా॥సూ॥

దివాక॥ (లేచి నలుదిక్కులగాంచి) అరేబాపురే యేసాధ్వీరత్న అబ్ తక్ హరి నామస్మరణ్ కర్కె జాగరణ్ కరీహిధీ మై ఐసాదర్ హామేషా భగవాన్ కు భజన్ కరేతో దోరోజుమె మైండ్ కరాబ్ హోకర్ పాగల్ హోజాతాహుం హరి భజన్కు ఏక్ వఖుతు రహిన దిన్ కు ఏక్ గంట బల్కి దోగంట ఠీక్ హై ఐసాకరేతో ఏక్ దిన్ మె పైత్యరోగ్ సె మర్నాకు జాతాహుం.

గుణా॥ దివాక నీకు నిద్ర పట్టుటలేదా.

దివాక॥ అబ్ తక్ భక్తమండలిమె మిల్ కర్ భగవాన్ కు యాదికర్కె పరేషాన్ హోకర్ సోగయే. థోడా నీంద్ ఆగయా. మగర్ అప్ కా తాంబూరోంకి నినాద్ కా నోంకి సునాయ నీంద్ గంద్ చంద్రభాగ్ కి నారేతక్ చెలేగయా పరంత్ కుఛ్ సబ్బోధ కరో సుంతాహుం.

గుణా॥ (తనలో) మహాప్మదీయుడై సదా కుకార్యా చరణుడై యొప్పువీడింతలో సన్మార్గుడైనవాడు. సత్సాంగత్యమేది గలిగించక పోవును. (లేచి ఆకాశము పలక్షించి) యిపుడర్ధరాత్రము దాటినది (దీపము వెలిగించి నొక పుస్తకము దీసుకొని వచ్చి కూర్చుండి పుస్తకము చూచుచుండును.

దివాక॥ మాతా ఏగ్రంథ్ కా నాంక్యాహై.

గుణా॥ పతివ్రతా పారిజాతము.

దివాక॥ ఆతురతతో అచ్చా పడో సుంతాహుం.

గుణా॥ చదివెద వినుము స్త్రీలకు సముచిత ధర్మమేమన.

సీ॥ పతివాక్సుధార సపానమత్తత శ్రోత్ర । పుటములకంచిత భూషణములు
ప్రాణనాథునిపాద పద్మసంసేవహ । స్తములకు వలయు ప్రశస్తసమతి
ధవునినామాను సంధాన తత్పరతజి । హ్మకునిత్యభవ్య నైర్మల్యసిద్ధి
భర్తసుందరముఖ పద్మనిరీక్షణ । దృక్జాలములకు సుస్థిరఫలంబు

గీ॥ జీవితేశుని భోజనోచ్ఛిష్టశేష । భోజనంబాత్మ కవిరళ పూర్ణసుఖము
ప్రాణపతి సత్కృపారస పాత్రురాలు । నైనసతిభాగ్య మెన్న శక్యంబెతలుప॥

వ॥ యిట్టి గుణంబులుగల్గి భర్త కురూపియైనను అంధుడైనను వికలాంగుడైనను శ్రద్ధాభక్తిగల్గి పరిచర్య లొనరించుచు వర్తించు కాంతారత్నమునకు వ్రతములేల తపము లేల జపవిధానాది కర్మలేల నిరంతరము భర్తతోగూడి సౌఖ్యనిధిన యలరారుచుండును మరియు.

మ॥ స్వనిశాంతంబున జాణయై మహిత । శోభాసక్త శృంగారయై
ఘనసత్యవ్రత దీక్షయైపతిని వేడ్కన్ । రంజిలన్ జేయుచున్
వినయాధిక్య మనస్కయై నధితులన్ । విష్ణుండె యభ్యాగతు
డనిపూజించుచు నున్నసాధ్వియని । విఖ్యాతిన్ గనున్ మేదినీ॥

దివా॥ ఐసీ స్త్రీసే సంసార్ కరేతో బోహత్ ఠీక్ హై వుస్ కా మర్ద్యోంకా జీవన్ ధన్యహై (ఆలోచించును)

గుణా॥ ఏదియో విచారించుచుంటివి.

దివాన్॥ మేరా జోర్ కా పాన్ ఐసీ గుణవప్రర్తనహై నహీహై కర్కే విచారణ్ కరేతో అబ్ తక్ ఆప్ బోల్దియె గుణగణ ఏక్ బీనహీహై వుస్కా ప్రవర్తన్ ఐసీహై నిరంతర్ హాంసే వివాదకర్కే హాంకు జాడ్ సే బీస్ పచ్చీస్ మా రై పిర్ వున్ గోతాహై పరామోంకి లక్ష్మిహై స్వగృహోంకి పిశాచ్ హై క్యాబోల్నా వున్కా దుర్గుణగణో గిన్నెవాలే కోన్ నహీహై వున్కు క్యాకర్నా.

గుణా॥ అట్టిది మేకవన్నె పులి పడిమందిని గన్న సంతానవంతురాలైనను బుద్ధివంతుడగువాడు పరిత్యజించవలయును.

దివాన్॥ అరేబాపురే వున్కు చోడేతో కోన్ ఖానాసాలన్ పకాన కోన్ రోటీ పకాన హాంకు కోన్ హ్రోజ్ సే జాడ్ సే మార్నా వున్ కు చోడేతో మేరే మూంమె మట్టి బిడాలెవాలె కోన్ హై.

గుణా॥ (తనలో) సంతానమనుమాట జ్ఞప్తికి వచ్చినంతనే నాహృదయము ఝల్లుమని ద్రవీభూతమై అపజాలని దుఃఖము వచ్చుచున్నయది.

బీన్ ఫలాస్ రాగము ఆదితాళము.

బాలురులేని యీపరితాపము నాకేలీలను జనునోగద రంగా ॥బాలురు॥ కాలమెల్ల గడచుచుండె సంతతి గనవైతిని నాగతి యెట్లగునో ॥బాలు॥ పుట్టువంధ్యనై బుట్టితివంశము బెట్టుల వృద్ధికి వచ్చునో కటకట ॥బాలు॥ లాలితమగు మూల్కల్ల కపివినుత శ్రీలావణ్యప యోాధిగావవే ॥బాలు॥

చ॥ సరసతలేని వాక్యము । ప్రశాంతములేని తపంబు దేవమం
దిరమునులేని గ్రామము । సునీతియులేని నృపాలకుండుగ్రాః
విరహితమైనశర్వరివి । వేకములేని వరుండు పుత్రహీ
నరమణి జీవితంబు । సుజనాళి వృథాయని పల్కుచుందురన్॥

(పుత్రేణలోకాన్ జయతి - అపుత్రస్య గతిర్నాస్తి) అను శృతి ప్రమాణము జ్ఞాపకమునకు గచ్చినంతనే మితిలేని శోక దవాగ్ని కీలలు జనించి హృదయారణ్యసీమ దహించుచుండును అక్కటా,

చ॥ కుమరులవచ్చిరాని పలుకుల్ వినిని । సంతసమందువారిభా
గ్యమువినుతించ శక్యమె । ప్రికంపిత తద్గమనంబు నేత్ర ప
ర్వముగను గాంచినెత్తిముఖ । పద్మముముద్దిడి స్తన్యమిచ్చి ప్రే
మమునను బెంచుకాంతల । సమంచితపుణ్యము నెన్నశక్యమే॥

నాతోటికాంతలు సదాబాలురచే సుఖముగా కాలము గడుపుచుండ నేపుట్టు గొడ్రాలునై నుండుటచే వారిని గాంచ నామనంబున యెక్కుడలేని సిగ్గుగల్గి మనశ్శల్యమై బాధింపు చున్నయది (విచారించి) సగమీడు చెల్లినది సంతతి గాననైతిని దైవమా.

సీ॥ పసిపాపలనుగాంచి పాలిచ్చితలకంటి । జలకంబులాడించ జాలనైతి
ఉయ్యాలలోపాప నుంచిజోజోయని । ప్రిమదంబుననుపాట బాడనైతి
పలుతెరంగుల కూసములు కుళ్ళలుంచియు । కనులకాటుకబెట్ట గాననైతి
మూర్థంబునాఘ్రాణమునుజేసి ముఖపద్మ । మునుముద్దుచెలించి తనయనైతి
గీ॥ అంగరక్షలనుంచి నుత్సంగమందు । జేర్చిజోకొట్టి సుఖనిద్రి జెందుమనుచు
బూచివచ్చియు నల్లదే నాచియుండె । యనుచుతనయులతోబల్క నైతియకటా॥

వ॥ ఆభగవానుడగు పాండురంగని యనుగ్రహముగల్గిన సంతతి కల్గకుండునా (విచారించి) పాండురంగనికి మామీద యించుకయినను అనుగ్రహము కల్గకుండెను. యింతకు మాపూర్వజన్మ దుష్కృత్యము నే నిందించవలయును కాని ఎంత విలపించిన యేమి లాభము.

దామా॥ [కదలుచు] భక్తత్రాణపరాయణా పాండురంగ పాహిమాంపాహిమాం పాహి.

దివాణ్॥ యేభక్తశిఖామణ్ నీంద్ మే శ్రీహరి గుణగణ్ ధ్యాన్ కర్ రహాహై యిన్కా.భావ్ అచంచల్ హై.

దామా॥ (లేచుచు) నీలాంబరిరాగము – ఆదితాళము.

కావవేరరంగా । పావనాంగ భవబంధవిభంగా ॥కావ॥ భావజారినుత నావిజ్ఞాపన సావధానమతితో వినవైతివి ॥కావ॥ కోమలాంగ భక్తార్తివిదూరా । కామజనక ముల్కల్లికపినుతా ॥కావ॥

(కనులు నులుముకొనుచు) యింకను భక్తజనులు నిద్రించుచునే యున్నవారు (యిటునటుజూచి) ప్రేయసీ దివాణ్ మీరలు నిద్రమాని యింకను భజనానంద నిమగ్న మానసులై యుంటిరా.

దివాణ్॥ మైతోడా నీంద్ గయె. యేసాధ్వి శిరోమణి అబ్ తక్ భజన్ కర్కే కాలయాపన్ కర్రహీహయి.

దామా॥ గుణా పాండుగంగణియందు నాకన్న నీకెక్కుడు భక్తి గల్గినందులకు నా భాగ్యము వర్ణనీయము (నిదానించిచూచి) యీరేయియంతయు నిర్నిద్రిరాలవై భజన యొనర్చుట కతన శరత్కాల రాకాసుధాకలుని ననఘడింపజాలు నీముఖము వికాసి హీనమై గాన్పించుచున్నది. యింక కొంతరాత్రిగలదు పరుండుము శ్రమగానుండవచ్చును.

గుణా॥ (తలవంచి) నాకేమి శ్రమలేదుగాని.

దామా॥ కానియని యూరకుంటివేమి పైసంగతి వివరించుము. కనుగొన నేడేలకో నీభావము విచారాక్రాంతమగునటుల గన్పట్టుచున్నది కారణము.

గుణా॥ నాథా నావిచామునకు మేరిలేదు. అదేమన యీదారిద్ర్యమున కించుకేని యు చింతించను యీకటిక యుపవాసములకు గలంగనుగాని,

పుష్పలతిక్ రాగ్ – రూపకము.

జీవితేశ్వరా । మీకేమిదెల్పుదో ॥జీవి॥ ధావంతముగల్గెను సంతానములేకనునిష్ఫల జీవిత మయ్యెనటంచును చింతగల్గె భావమునను ॥జీవి॥ వనిలోగాచినచంద్రిక తనయులులేని కుటుంబము । జననాథుడు లేనిపురము । వినమెవ్వర్థ మనెదుపల్కు ॥జీవి॥ భువిని వెలయు ముల్కెల్లా పవనసుతుని నేలిన శ్రీధవునికృపారసము గల్గదయ్యెగదా మనపైనను ॥జీ॥

దామా॥ (నవ్వి) దేవీ యెంతవెఱ్ఱిదానవు నాకును అరువదియేడులు నడచుచున్నవి నీకును నలువది యిదువత్సరములు నడచుచున్నవి యిట్టివయస్సున సంతానము గావలయు నని కోరుట ఎంత తెలివిహీనత యెవ్వరైన విన్న నగరా ఊరకొనుము. యింకొక రహస్యము దెల్పెదను.

ఉ॥ తల్లియుదండ్రియు మిత్రులు । సుతాదులు బంధుజనంబులెల్లశ్రీ
వల్లభుడంచునమ్మిన । శుభంబలరారెడు సౌఖ్యమబ్బువా
రెల్లరు దేహబంధువులె । యెవ్వరికెవ్వరు గారుచేతిలో
బెల్లముమీది యీగలునః । బెల్లము పోయిన నిల్వనేర్చునే॥

యీకర్మపుత్రులు శత్రువులుగాక మిత్రులా యనువాక్యము దలంచుము. నిరంతరము వేదాంతశ్రవణ మొనర్చుచు భక్తమండలితో గూడి భజన మొనర్చుచుండినను స్త్రీల సహజగుణమగు చాంచల్యము నిన్ను వీడకున్నది.

గుణా॥ హృదయేశ్వరా.

శా॥ సన్తానంబును గాంచుటేగద । గృహస్థశ్రేణికిన్ ధర్మని
సన్తానాత్ముల కెందునైన శుభముల్ । సౌఖ్యంబులేదంచు శా
స్త్రాక్రాంతశ్వేత్తలు చెప్పువాక్యములు । వ్యర్థంబౌనె వార్ధిక్యదు
ర్దాన్తఖిన్నత నొందుచున్నతరి । భారంబేరిదో బ్రోవగన్॥

వ॥ మనుజుడవతరించుటము లోకోద్ధరణ మొనర్చు పుత్రుని గాంచుటేగదా. అట్లుగాకున్న భగవంతునిచే కల్పితమగు లోకకల్యాణమునకు భంగము వాటిల్లజేసినవాడు గదా దానిచే స్వామి నిగ్రహమునకు పాత్రుడుగాదా. అది నిజము గాదందురేని.

సీ॥ అదితికశ్యపులు శ్రీహరిపుత్రుడవయ్యి । యవతరించుమటంచు యడుగనేల
వరుణదేవునిభక్తి ప్రార్థించి త్రైశంకు । కొడుకునీయుమటంచు గోరనేల
దశరథరాజు నందనులకై హయమేధ । పుత్రేష్టులనుజేయ బూననేల
సుతునకై పాండుభూపతి కృతాంతునివేడు । మనుచుకుంతిని వేడ్కబనుపనేల

గీ॥ జనకభూజాని సుతులకై సవనమేల । జేయబూనెన్నొకండుండు శివునిగూర్చి
కుమరులనుగాంచ గోరియు ఘోరతపము । సల్పనేటికి పుత్రులు శత్రులెట్లు॥

దివాన్॥ (తనలోనవ్వుచు) అరేయిత్నాబుద్ధా హోగయాయిస్కా బేటాబేటి హోనాబోల్తె కైసాహోనా అగరు కైసాబీ హోతా క్యాఖాతె. ఖానాకు చావల్ నహీహాయి సోనాకు బోర్యా నహీహాయి ఘురదేఖో తోదరు హామేషా సూర్యాచందరు దర్శన్ దేతాహై ఎఘురానోంకు ఏక్‌సంతాన్ నహీహై (మరలనవ్వుచు) మై నానా జవాన్ హుం మేరాజోరి యిత్తా మోటాహై హంకు సంతాన్‌కా యిచ్ఛా నహీహై ఏక్యాహై వున్ క్యాబోల్తె సుంతాహుం.

దామా॥ గుణా పుత్రయను శబ్దమున కర్థమేమి యనుకొంటివి. పు. అనగా నరకము త్ర. యనగ జయించుడము. నరక పుంజమును బాపునదే పుత్రుఁనబడును. అదియే విజ్ఞానము దానినార్జించిన వాడె సంతానవంతుడు తద్రహితుడే సంతాన హీనుడు వాడే సద్గతులకు దూరుడు. నీవిపరీత కోర్కెల మానుము.

శ్రీరాగము - ఆదితాళము.

యిదేవినుము నాదుమాటలన్ । ముదమునన్ దలపుమా । జగదీశుడె కుమరుడనుచు ॥యి॥
సదమలాంగి యెన్నడుని స్వాంతంబున లేనికోర్కె । యుదయించగ కారణంబు యూహించగనైతినిముది । ముదమున శ్రీహరికృప సంపూర్ణముగాగల్గుటకై । మదిదలచుము పావనమున సంచితధర్మముగాదే ॥యి॥

అదియేకాక నీకు ధర్మరహస్య మెరింగించెద వినుము. పూర్వజన్మమునతపంబొనర్చి నేని రాజ్యాధిపత్యము విద్యాదాన మొనర్చినేనియు యీజన్మమున విద్యయు దీపదాన మొనర్చిన సౌందర్యము. కన్యాదానంబొనర్చినేనియు భార్యయు ఫలదాన మొనర్చిన సంతానము చేకూరును.

గుణా॥ మీరు ప్రతివాక్యము తత్వమునకు మార్చియే బోధింపుచుందురు.

దామా॥ ప్రపంచమున తత్వముగాని పదార్థము గలదా.

గుణా॥ మీతో ప్రతివాక్యములు లాడుటకు సమర్థురాలనుకాను కాని నాకొక విచారముగలుగుచున్నది దానిని నాచరించిన సంతాన వంతుల మగుదుమేమోయని ఆశ గలుగుచున్నయది.

పరజురాగము - ఆదితాళము.

దీనలోక కల్పద్రుమమైన పాండురంగనిదరి । మానసమలరంగస్తుత్య మాచరించి చేమోడ్చియు । నూనులనొసగియు సత్కృపజూపి బ్రోవుమనిసం । తానవంతులగుదుము మన తాపమెల్లబాసిపోవు ॥యిదె॥

దామా॥ (తనలో) హరిహరి స్త్రీలెంత విద్యావంతులయిన అల్ప కోరికలనే కోరు చుందురు నిరవధిక సౌఖ్యదాయకుండగు శ్రీపాండురంగని యీపాడు నోటితో దేవా పుత్రుల యొసంగుమాయని యెట్లు ప్రార్థించవలయును. (ప్రీతాళముగా)

మోహన రాగము - ఆదితాళము.

యెంతమాటలాటితే యిసుమంత విచారములేకను । కంతుజనకు నిట్టికోర్కెకై ప్రార్థించగవలెనా । సంతతినాకేల సతము సర్వము నాశ్రీరంగడే । వంతబాపు ముల్కల్లావాయీ తనూజుని సాక్షిగ ॥యి॥

చేలా నీయంత యజ్ఞానురాలను ఎందుగాంచనైతిని.

క॥ నిరుపమ సుధలాల్కొడిశ్రీ । హరిపద రాజీవయుగళి । మందునమదిభా
స్వరతఁ నిలిపినవాడే । వరముల భావంబునందు వాంఛింపడుగా॥

అది యెట్లంటివేని.

సీ॥ సార్వభౌమత్వంబు నిర్వహించెడువాడు । జనకేడ్క పడు నెలం చాలనీడ్వ
షడ్రసయుక్త భోజనమొనర్చెడివాడు । కోరునేమదిజొన్న కూడుదినగ
మేలిమి హొగముల్ మేనదాల్చెడివాడు । కాంతసేయగలండె కంచునగల
సుమతల్పములయందు సుఖనిద్రగొనువాడు । తలచునేకటిక నేలలపరుండ
గీ॥ చంద్రకాంతోత్పలాన్విత సౌధములను । దవిలివిహరించువాడు దుర్దాంతభయద
కాననంబున దిరుగాడ మానసమున । దలచునే తెలియజాలక బలికినావు॥

మానవులకు యాపణముల యందించుక యభిలాష లేకయుండుట భద్రము నిష్పక్షపాతబుద్ధిగలదానవై నీవే విచారింపుము పుత్రులవలన గలుగు కష్టములను.

చ॥ తనయులు లేరటంచుమది । తల్లడమందుట కల్గినంత పా
యనిబలు రోగముల్ గలుగు నంచునిరంతర చింతపిమ్మటఁ
వినయ గుణాన్వితుండగునొ । వెంగలియేయగు నోయటంచునిఁ
మనమున చింతగూర్పెడి । సమర్థులు పుత్రులు శత్రువర్గమే॥

(ఆలకించి) అదుగో అటువినుము.

మ॥ ప్రణయక్రోధ మనస్కులై యడరు । భార్యాభర్తలఁ గూర్పబ్రా
హ్మణులఁ స్నానము లాడమేల్కొలుప । విద్యార్థి స్సమాజంబునై
పుణిపాఠంబుల వల్లెవేయ యదనుఁ । బోధింప ముమ్ముఁరుభీ
షాణకంఠధ్వని తాంమ్రచూడలు । విరాజద్వాక్యముల్ బల్కెడుఁ॥

వ॥ యికజాగుసేయక చంద్రభాగ తీరమునకు స్నాన మొనర్చుటకై యరుగుదుము (భక్తులనుగాంచి) అన్నలారా తెల్లవార వచ్చుచున్నయది మేలుకొనుడు.

భక్తు॥ (మేలుకొని) దామాజిగారు ప్రణతులు నమస్కరింతురు

దామా॥ (మరల నమస్కరించి) చంద్రభాగ తీరమునకు స్నానమొనర్చుటకు పోవుదమా.

భక్తు॥ చిత్తము.

దామా॥ దివాకర్ నీవువచ్చెదవా.

దివాకర్॥ చెలియె.

దామా॥ మాల్కౌస్‌రాగము – ఆదితాళము.

మనవివినుశ్రీకరా। భవహర ॥మన॥ నినువమ్మితిని నాఘనపరితాపము కనవైతివి నాకర్మమదేమో ॥మన॥ దీనులపాలిటి దిక్కునీవేయని మానసమున నమ్మితిశ్రీరమణా ॥మన॥ కనకవసన ముల్లసిల్ల సమీరణ। తనయవినుత పావన చరితానా ॥నా॥

(అందరు నిష్క్రమింతురు.)

తృతీయరంగము

పాండురంగ దేవాలయము.

పాండురంగస్వామి రుక్మాబాయి ప్రవేశము

పాండు॥ (తనలో) మేదినీభారము మాన్పుటకై నేనవతరించి శుక వామదేవాదుల యంశమున జయదేవాదుల జనింపజేసి లోకమున వారివలన కొంత కర్మజ్ఞాన భక్తులను బోధింపజేసితిని కాని మరికొందరి భక్తుల జనింప జేయవలయునని కుతూహల మొదవుచున్నది ప్రస్తుతము.

గీ॥ అస్మదీయపదాబ్జ నిష్యందమధుర। మహితమకరంద రసపాన మత్తచిత్తు
డైనయుద్ధవు భూమిపై యవతరింప। జేసి లోకోపకారంబు జేయవలయు॥

రుక్మా॥ మోహనరాగము – ఆదితాళము.

ప్రాణనాథ నేడేమొవిచారము। భావమందు జేయుచున్నవారలు। మాననీయ నేనదివిన దలచిన దానకృపామతితో నెరిగింపుము॥ సకలలోక సంత్రాణ మొనర్పగ జాలుశక్తి గలిగినట్టిమీరలు అకళంకమతిన్ దలచినట్టికార్యము సమకూరక పోవునెతలపగ॥ దారువులందున దనరజ్యోతిచందము యీచరాచరంబుల। ఆరూఢిగవ్యాపించియున్న। బ్రహ్మాండనాధుడవు గావెతలంపగ॥ వరచరిత్రముల్లసిల్ల పావనీ। వరశోభనాంగ సద్గుణాకర। పరమ పురుషముని పూజితాంఘ్రి భూభరణశౌరి లోకమోహనా ॥ప్రా॥

పాం॥ యిందిరా యిపుడు నేదలంచుకార్యము అత్యంత శ్లాఘాపాత్రమైనది.

రుక్మా॥ మీరు దలంచు కార్యములన్నియు శ్లాఘాపాత్రములే। అన్నియు పరోపకార్యములే. అదియేదియో యెరిగించి ధన్యురాలిగా నొనర్పుము.

పాం॥ భక్తవత్సలుడగు ఉద్ధవుని భూమిపై యవతరింపజేసి లోకమున కళావిహీనమౌచున్న జ్ఞానప్రదీపమును తైలమిడ జేయవలయును. కాన వానినెవనికి ప్రసాదింపవలయునని తర్కించుచుంటిని.

రుక్మా॥ మీకార్యమునకింత విచారమా. నిరంతరము యజ్ఞదాన తపో విరాజిత దీక్షా కంకణ బద్ధులగు బ్రాహ్మణోత్తములు లేరా. లోకవరీయత్వము గాంచిన భూపాలకులులేరా. వీరువారననేల వానిని పుట్టించి చక్రధరుడవై నీవే రక్షింప బూన నొరులతో వేరే అవసరమేల.

పాండు॥ వాని పుట్టించి రక్షించుభారము నాదేకాని వానికి సద్గుణాదు లుపదేశించి వానిచే లోకోపకృతి యొనర్చుటకు నొక కారకుడు గావలయుఁగదా.

రుక్మా॥ కార్యకారణ సమర్థులు మీరేగదా.
పాండు॥ నీవనుమాట నిశ్చయమే.

(తెరలో) దేవాపాండురంగా పాహిమాం పాహిమాం పాహి.

రుక్మా॥ నాథా ఆరవమేమది.
పాండు॥ భక్తారవము.
రుక్మా॥ యెక్కడిది.

పాండు॥ యీగ్రామముననే మేరకులమందుద్భవించినవాడు దామాజి నామధేయుడు. పరమైకాంతి సమానయుక్తుడు. మజ్జనంబొనర్చుటకై గృహిణియగు గుణాబాయితో కొందరి భక్తవతంసుల గూడి చంద్రభాగ కరుగుచు పరమభక్తి సమన్వితుండగుచు భజన మొనర్చుచు నానామమిట్లుచ్చరించెను.

రుక్మా॥ తోడిరాగము – ఆదితాళము.

గరుడగమనశౌరీ । మురారీ ॥గరు॥ పరమపురుష ఆభక్తవతంసుని చరితము సర్వము నెరిగింపుమువర ।గరు॥ తావకీన భక్తాళిగుణంబులు భావితమై యొప్పారుచుండునో ॥గరు॥

పాండు॥

కమలాలయవినుమా । నెరిగించెద ॥కమ॥ ఆమహనీయుని సుమహిత గుణములు । కమలసంభవున కైవశక్యమే ॥కమ॥ భువిని వెలయు ముల్కల్లనిలయూడా । పవనసుతుని సమభక్తవతంసుడు ॥కమ॥

వ॥ అతి దరిద్ర్యము నాతని నావరించియున్నను యించుకేనియు లక్ష్యముసేయక నిరంతరము.

శా॥ స్నానంబుల్ జపకర్మలల్ సలిపి । మత్సాధ్యముల్ జేరిభ
క్తానీకంబుల గూడి మోదముననను । ద్యత్కంఠతల్ బల్కుమ
ద్గానంబ్ కలనైన దుర్జనుల సాం । గత్యంబులుల్ బోక బ్రి
హ్మానందాబ్ధిని మగ్నుడైయుడరు । సామాన్యుండె చర్చింపగల్॥

వ॥ అంతియేకాక.

మ॥ పరులన్ యాచన సేయబోడు మతికిన్ భావంబులో మోదసం
భరితుండెన్నడు గాడనర్థముల । సంభాషింపగాబోడు యె
వ్వరికైనన్ యపకారమున్ సలుపగా । బోడంజాలడింతైనను
మ్కారకోపంబు దలంచడెన్నడెదలో । జాగ్రత్స్వప్నములందైనగా॥

శత్రుమిత్రుత్వ భేదములులేక దాంతుడై యేజీవనమునకును హింస యొనర్పక డాంబిక రహిత నిష్ఠాగరిష్ఠ యుపవాసాది తపో విరాజితుడై కోపహవ్యవాహన శిఖి పరంపరల అత్యంత శాంత పీయూష వృష్టి ధారా సందోహముచే శమింపజేసి మత్తీర్థ ప్రసాదో జ్జీవనముచే జీవముల నిలుపుచు వర్తిల్లుచున్నవాడు. అతనిభార్య గుణాబాయి అతని గుణముల నందియున్నది. దాంపత్యమన నాయిరువురిదే అనుకూల దాంపత్యము.

రుక్మా॥ అయ్యా సజ్జనసాంగత్యమేది గలిగించక పోవును.

సీ॥ జాడ్యాంధకార సంచయమెల్ల బోకార్ప । సజ్జనమైత్రి గ్రీష్మబ్జహితుడు
అన్నృతమత్తేభ నిర్యాణంబుగావింప । సత్సంగమురయ పంచాస్యసమితి
విపరీతతర్కవా పపయోరాశి దరియింప । ధార్మికహితము సౌందర్యనావ
కల్మషదుర్వార । కాంతారమునుగాల్ప । సత్పుర్షహితము వైశ్వానరంబు

గీ॥ సకలసద్గుణ పుంజనిశాంతమైన । సజ్జనులమైత్రిన్నెన్నగ శక్యమగునె
తలచయది సుహృద్వ్యాప్తి దైకింప । లంబనెడివాక్యము నరర్థకంబునెట్లు॥

వ॥ దేవా వారికేమైన సంతానముగలదా.

పాండు॥ వారనారతము నన్నే సంతానముగా నమ్ముకొని యున్నవారలు. వారికి వేరే సంతాన పరిశ్రమయుండుకు.

రుక్మా॥ స్వామి మీరింతకుముందు ఉద్ధవుని అవతరింప జేసెదమని అంటిరి. వానిని వీరికొసంగిన సమంచితమని తోచుచున్నది.

పాండు॥ (రుక్మాబాయి వీవున చేయితో కొట్టుచు)

కమవాలయానా ఆలోచన కుపయుక్తమగు మంచిమార్గము గనుపరచితివి యిపుడే నామా యచే ఉద్ధవుని బాలునిగా యొనర్చి వానినొక ముత్తెపు చిప్పయందమర్చి దామాజీగారు గుణాబాయిగారు మజ్జన మొనర్చుచుండ వారికి పైభాగముననే నుండి నీటిదారయందా ముత్తెపుచిప్పనుంచి గుణాబాయి వొడిలో జేరునటు లొనర్చి నాశిశువునువారిచే పెంపింపి నేనొనరింప బూనిన పనికై పిమ్మట యాలోచించెద.

రుక్మా॥ యిది పరమ సంతోష కార్యము. (నిష్క్రమింతురు.)

(పాండురంగస్వామి ముత్తెపుచిప్పను చేధరించి ప్రవేశించి తనలో)

భైరవిరాగము — రూపకతాళము.

లోకోద్ధరణార్థమునే యేకార్యంబైజేతు ॥లో॥ ప్రాకటమగు నామాయను పామరులెవ్వారు తెలియరు ॥లో॥ తాకుత్స్థాన్వయమున తొలికాలంబున శ్రీరాముడనై కానన భూమిలోన వలరినాడ సంతసమున ॥లో॥

సీ॥ తొలిపల్కులనుగొని జలధిజొచ్చినసోమ । కునిరూపుమాపగ వనజమైతి
శరధిలోన్గు మందరపర్వతముసెత్తి । సుమనసులను నేల కమఠమైతి
ధాత్రిని చాప చందముజుట్టు కనకాక్షు । గూల్చుటకును యజ్ఞ ఘోణినైతి
ప్రహ్లాదునకుపలు బాధగూర్చిటిస్వర్ణ । కసిపునుగూల్చి సింగంబునైతి

గీ॥ పాకశాసనుగెల్చి స్వలోక పదము । స్వీకరించు బలీంద్రుని శిక్షసేయ
వామనుడనైతి నృపుల గర్వముహరింప । పరశురాముండనైతి విభ్రాజమతిని॥

నాచరిత్రములన్నియు విచిత్రకరములు దుర్మార్గుల దౌర్మార్గము హరించి నిరంతరము ప్రపంచ కల్యాణము గావించుటయే నాముఖ్యకర్తవ్యము.

(తెరలో) ఆర్తత్రాణ పరాయణా పాండురంగా.

చ॥ అనుపమ తావకీనకరు । ణామృతవార్ధిని స్నానమాడిపా
వనమతులై విరించిముని । వర్యులులోక హితంబు గూర్చుధీ
వనధులునై చెలంగిరి । భవత్కృపగాంచ నిరాశుసాళి దు
ర్జనులుప్రపంచ వంచకులు । జాల్ములటంచని పేరుగాంచరే॥

పాండు॥ (ఆలకించి) అదిగో నాభక్తవతంసుడు స్నానమాడుటకు నదీతీర మరుగుచున్నవారలు. వారలకన్న ముందు నేనరిగెదగాక.

భైరవిరాగము - రూపకము.

పరమభక్తవరులబ్రోచు భారమునాపైగలదు । చిరతసత్కృప తోడుత నరయవలయు దామాజిని । ధరణివెలయు ముల్కల్ల తరుచగ వరదుడనౌనా । కరయగదుస్సాధ్యకార్యమవనిగలదె యెందైనను ॥పర॥

(నిష్క్రమించును)



నామదేవ కల్యాణము

తృతీయాంకము

(ప్రథమరంగము)

చంద్రభాగ నదీతీరము

దామాజి గుణాబాయి దివాన్ ప్రవేశింతురు

దామా॥ (తనలో) యమన్ కల్యాణి – ఆదితాళము.

పతితజనావనశీలా ।గోపాల ॥పతి॥ జితకల్మషునీ శ్రీగుణ గణముల్ మతిగలంచ కుతుకా స్పదంబెభళి ॥పతి॥ యిపుడెకృతార్థుని జేయవె కరుణన్ కపటాత్ముడ మూల్కల్లి కపినుతా॥ పతిత॥

(యిటునటుజూచి ప్రకాశముగా) ప్రియా యీప్రత్యూష కాలంబెంతో సుఖాస్పదమై యెడరారుచుండెను.

సీ॥ పాంథులు తెలవార వచ్చెనంచనిమేలు । గనితో(వలనుబట్టి చనుచునుండి)
కర్షకుల్ మోటల గట్టివినోదమా । పాటలగొంతెత్తి పాడుచుండి)
జన్నిగట్టులుస్నాన సంధ్యజపంబుల । గావింపనదులకు బోవుచుండ్రి
యాలగాపరివారు పాలుపిండుచునుండ । లేగలంబాయని వాగుచుండ్రె

గీ॥ రేయియంతయు యెల్లెడ హాయిగాను । సంచరించిన వనమృగ సంచయంబు
స్వగృహంబుల దాగగ జారుచుండె । పక్షిగణమెల్ల మేల్కొని పలుకుచుండె॥

గుణా॥ నాథా యిందాక విచ్చల విడిగా సంచరించిన జంబుకములు మనకాలి చప్పుడు, వినినంతనే భీతిచే యెట్లు పరుగిడుచున్నవో గాంచుము.

దివాన్॥ (తనలోతొందరచే యిస్కామార్కె ఆలాల్ కర్తాహుం (చేతులు చూచుకొని) హాథ్‌మే బందూక్ నహీహై కైసామార్నా ఏక్ లడ్కీభీ నహీహై జానే దేవో.

దామా॥ (తూర్పుదిక్కుగాంచి) అల్లదే సూర్యభగవానుని రాక గనుగొని ప్రాది క్పతీలలామ సముజ్వల అరుణకాంతి సంకలితమగు నీరాజన మొసంగుచున్నది (భక్తుల గాంచి) అయ్యలారా సూర్యోదయకాలము సమీపించినది తొందరచే నడువుడు స్నాన మాచరింపవలయును.

గుణా॥ దిగాక॥ చిత్తము (నడచి నదీతీరముజేరి)

దామా। (నదీతీరముజేరి) దేవీ యీనదీతీర మెంత మనోహరముగా నున్నదో కనుగొనుము.

బీన్‌ఫలాస్‌రాగము – ఆదితాళము.

కనుమూ। పరమాదరము సుఖాస్పదము। కుతూహలము ॥కను॥ వినుతయోగ్యమై వెలయుచుండె పావనము సదా శోభనాస్పదంబగు ।కను॥

గుణా॥ విమలసైకతస్థలములు ఫలసుమ సమయుతమై యీ ఆరామవృక్షములు। ప్రబంధంబును జేకూర్చును మదికిని రాజితమై యలరారుచుండెను ॥క॥

వ॥ అత్యంత నిర్మల జలతరంగములచే భాసిల్లు ప్రవాహమున తమప్రియురాండ్ర తోగూడి మృణాళ నాళంబుల కడుపార భక్షించి మృదుమధుర సంభాషణ మొనర్చుచు యీవలిగట్టునుండి ఆవలిగట్టునకు. మరల ఆవలిగట్టునుండి యీవలి గట్టువరకు విలాసముగ యీదులాడు రాయంచపిండు కనులపండు వొనర్చుచుండెను.

దామా॥ అల్లదే నల్లక్రానుగు చెట్టులగాంచి ప్రావృట్కాల జీమూతమను భ్రాంతిచే తమ పింఛముల విప్పి నాట్యమొనరించు బర్హి సముదము గాంచుము.

కీర్తన పైచరణము.

యిలను వెలయు మల్లి పారివర నిలయుడైన కపివరదుడు సతతము। అరుచుండు బృందావన సమమై వెలయుచుండె క్ష్మాలంకారముగా ॥కను॥

గుణా॥ నాథా యీసీమ దిలకింపుడు.

సీ॥ ఘ్రాణేంద్రియంబుల గారవించెడిసౌర। భాయితసూన సంపంగితరులు
శ్రవణంబులందమృత రసమొల్కునటుజేయు కలకలయని పల్కు చిలుకపిండు
కుసుమమరందంబు గ్రోలిమత్తెక్కియు। ఝంకారములుజేయు షట్పదములు
పచ్చవిల్తుండాడు రచ్చలమరపించు। పల్లవయుత మల్లె మొల్లపొదలు

గీ॥ లేతపచ్చికదిని తలలెత్తిదిశలు। గాంచుచును వేడ్కతోడుత గంతులిడెడు
హరిణపోతంబులను గాంచపరమయోగి। గణముకైనను కుతుకంబు గలుగకున్నె॥

గుణా॥ నాథా యీచంద్రభాగ తరంగిణి నాస్వాంతమున కెంతయో సంతసము గూర్చుచున్నది.

సీ॥ నిర్మలతుంగోర్మి నీకంబు దృక్కాల। ములకంచి ప్రీతి గొలుపుచుండె
కారండవక్రౌంచ కలహంస నివదంబు। కర్ణపర్వంబులై గ్రాలుచుండె

పిల్లతెమ్మెర మెల్ల మెల్లన పైసోకి । తనువుల పరవశత్వంబుజేసే
వీచిసీకరసంఘ వృష్టియు వదనగ । వ్వారముల నభిషేక మాచరించె

గీ॥ స్నానమాడియు సైకత స్థలములందు । చాత్రులలుగూడి సావిత్రిజప మొనర్చు
బాహ్మణోత్తమ ప్రతతి సస్వార శుభద । మగుచు నొప్పారెనిమ్నగాసాగసుభళిరే॥

వ॥ ఆభూసురులు తమ సంధ్యావందన తామ్రమయపాత్రల తింత్రిణీ ఫలరసమున బాగుగా శుద్ధియొనర్చుట కతనయొట్లు తళతళయని మెరయుచున్నవో గాంచుడు (యిటునటు జూచి) ప్రియా భగవనిర్మితమగు ప్రకృతి చిత్రము కడు శోచనీయము. కొంతకాల మొకరికి సంతోషము వేరొకరికి అత్యంత దుఃఖము యిందులకు యిదియే తార్కాణము.

ఉ॥ కైరవ కాంతలెల్లనిజ । కాంతునిదీనముఖంబు గాంచివి
స్తారవిషాద సంభరిత స్వాంతములన్ నవమందహాసమొ
ప్పారెడుమోము వెల్వెలగ బారుచునుండె కుశేశయాంగనా
వారమునాథునిన్గనెడి । భాగ్యముగల్గు నటంచు నెంచెడున్॥

(మరొకదిక్కుగని) శీతకిరణ సంబంధమగు హిమంబీచెట్లపైన వ్యాపించి ముత్తియముల యట్లు విరాజిల్లు చున్నవి. అటుగనుడు. ప్రఫుల్ల కుసుమ సంచయముల గారవించ నెంచి మందముగా పవను డరుదెంచి వాటిని దాకుటచే నేలపై నెట్లు తత్సుమంబులు రాలు చున్నవి.

దామా॥ (తూర్పుదిక్కుగాంచి) హృదయేశ్వరి భక్తవతంసులార.

చ॥ తొలిదెసనాతి మోముపయి । దోచెడి కుంకుమ బొట్టురీతిస
ల్లలితముగా వెలింగెశుభ । లక్షణపశ్చిమ దిక్సతీమణీ
విలసిత వక్త్రముల్గనగ । వేడ్కచెనిల్పిన దర్పణంబుగా
జలజహితుండుదోచెయిక । స్నానమొనర్పుడు జాగుసేయకన్

దివాన్॥ (తనలో) అరేబాపురే బోహత్ సంకట్ ఆయా ఇణకుచు కైసాస్నాన్ కర్నా పానీ బిల్కూల్ ఠండా హై ఐసా హర్రోజు ఏత్తానుబోమె మజ్జన్ కరేతో జోర్ కీదూర్ హోజాతాహుం.

దామా॥ దివాన్ యింక ఏల ఆలసించెదవు.

దివాన్॥ శీతబాధ్ బోహత్ హై దేఖో దంతలోంకి జగడ్ కైసాహోరహాహై యిత్నా ఠండా పానీ మె స్నాన్ కరేతో శీతబాధ్ సె పరేషాన్ హోకర్ ఏక్ రోజ్ మే దివాన్ హోజాతాహుం.

దామా॥ అట్లయిన మంచిదే నీపేరునకు సార్థకము గలుగును. నీయిచ్ఛకములుమాని స్నానమొనర్పుము.

దివాన్॥ అచ్చా తుమ హారే హుకుం (అని నీటిలోదిగి వణకును)

దామా॥ సుణా॥ (నీటిలో దిగి చేతులు జోడించి)

దేవా పాండురంగా రుక్మిణీమనోహరా హృత్సరసిజ ప్రభాత విరాజమాన సప్తాశ్వ.

శా॥ పాపౌఘంబుల దూరముల్ బనుపు । శుంభచ్ఛక్తి గైకొన్న నీ
శ్రీపాదప్రభ తాపగా సమము వా । సింగాంచు నీయేరుమా
తాపంబుల్ హరియించినిన్ గొలువగా । ధన్యాత్ములన్ జేసి మో
క్షాపేక్షన్ గలిగించుగాత జగదీశా । పాండురంగప్రభూ॥

దామా॥ శ్యామకల్యాణి రాగము – ఆదితాళము.

శ్రితజనబంధో । సేవ్యపదాంబుజ ॥శ్రి॥ శతపత్రోద్భవ సన్నుతచరణా । శతముఖ రిపు భంజన మాధవ హే ॥శ్రి॥
రాధామానస రంజితభవహర । మాధుర్యమునీ మహిమలు గనగన్ ॥శ్రిత॥ క్ష్మావెలసిన ముల్కల్లి పురీశ్వర । పావననుత పదపంకజ సంతత ॥శ్రిత॥
(వేరొక ప్రక్కన పాండురంగస్వామి ముత్తెపు చిప్పతో ప్రవేశము)

పాండు॥ బిలహరి రాగము – ఏకతాళము.

మంచిసమయ మిదియేగావించెద నాకార్యంబును ॥మంచి॥ అంచిత గతి స్నానమాచరించుచుండె గృహిణితోడ । చరిచద్గతి మెరయుశుక్తి సంపుటంబు విడతునదిని ॥మంచి॥ దారుణిములకై పోరి తరుచరు నేలిన చందము । వీరిని రక్షించునట్టి భారము నాపైగలదు॥మం॥
వ॥ ప్రవాహమున యీ సంపుటమందు గల్గు బాలునకే యపాయము గల్గకుండ నరయువలయును (నీటిధారలో ముత్తెపుచిప్పనుంచి నిదానించి చూచుచు) యీముత్తెపు చిప్పను ప్రవాహము మార్జాలకిశోరన్యాయముగా గొనిపోవుచుండెను.

గీ॥ భక్తకోటికి రగమెల్ల వశ్యమగుచు । అడరుచుండును దుష్టుల యెడలసర్వ
జంతువులుగాంచు శాత్రవ సంఘమట్లు । సజ్జనుల కెందులోటు కాసంతగలదే॥

దామా॥ (చేతులు జోడించి) నిర్మల జల పరిపూరితవగు నో తరంగిణీ.

మ॥ కరపాదోదర వాఙ్మనంబులచెనే । గావించు పాపంబులన్
పరిహారార్థము రుక్మిణీవిభుని । దివ్యాంఘ్రిజన్ ప్రమోదంబుచే
శిరమందున్ ధరియించి నిర్మలగతిన్ । చెన్నొందు నీగర్భపు
ష్కరస్నానంబొనరించుచుంటినను నీకన్ ధన్యునిన్ జేయవే॥
(స్నానము సేయును)

దివా॥ (తనలో) హంకు మంతర్ గింతర్ నహీహై యేభక్తశిఖామణ్ కైసా మంత్రోచ్చారణ్ కర్ రహాహై హంకవోంకి సమాన్ స్నాన్ కర్నా. హంకు కోన్ పూఛ్ తే [దామాజిగారిచూచి] బోహత్ దిల్ సె అపునే విశ్వాస్ కరే హంకు ఏక్ మంత్రోపదేశ్ బీ నహీకరే బిచారే అద్మికు కోన్ పూఛ్ తా.
దామా॥ వెర్రివాడ పాండురంగని నామమంత్రముకన్న ఘనమగు మంత్రము వేరే కలదా.

దివా॥ అచ్ఛా భగవాన్ను యాదికర్కే స్నానకర్తాహుం యిజాయత్ బేనా చాయియే.

దామా॥ మంచిది అట్లే కావింపుము.

(దివాన్ దామాజి గుణాబాయి స్నానమొనర్చుచుండ ముత్తెపుచిప్ప గుణాబాయి వొడిలోనికి వచ్చును)

గుణా॥ (చేతదీసుకొని) యిదియేయాశ్చర్యము స్నానమొనర్చగ ప్రవాహమున కొట్టుకొనివచ్చి యిదియేమిదో నాయొడి ందు చేరినది దీని పరిక్షింపుడు.

దామా॥ చూచి తీసుకొని ప్రియా యిది ముత్తెపుచిప్ప దీనియందు వెలలేని ముత్తియము లుండును. అవిప్ప బాలువిగాంచి ఆశ్చర్యమున ముత్తెపు చిప్పయందు ముత్యములుండునుకాని బాలులుందురని కనివిని యెరుంగను యిదియంతయూ యీశ్వర తంత్రముగనే తోచుచున్నయది. లేక దీనియందు బాలకుడుండుట కడు శోచనీయమే.

గుణా॥ దీనియందు పసివాడుండుట యాశ్చర్యమైనదే యిట్లుండుటకు కారణమూహింపుము.

దామా॥ (విచారించి తలయూచుచు) యిదియొక అత్యాశ్చర్యమగు విషయము కాదు. యేదోయొక కారణముచే మహాత్ముల రేతస్రావమగునేని దానిని వ్యర్థపయపకనేదైన యొకదానియందుంచిన నది వమోఘశక్తి సమన్విత పదార్థమగుటచే మహా పురుషుల యంశమున లోకోద్ధరణార్థము అయోనిసంభవులై విరాజిల్లుదురు.

గుణా॥ మీరానతిచ్చిన విషయము నాకనుమానాస్పదముగనే గోచరించుచున్నది. యిదివరకిట్టిన్నడైన జరిగినవా.

దామా॥ వెర్రిదాన మహాత్ముల జన్మచరిత్రములు కడువిచిత్రాస్పదములు.

సీ॥ కురుపాండవులకెల్ల గురువైన ద్రోణుండు । ఘటమందుజన్మించి గ్రాలెగాదె
నిర్జరసేనాధి నేతషాణ్మాతురుం । డవతరించెను శరమందుగాదె
చిరకాలజీవియై చెలగుకృపాచార్య । వరుడుగెల్లునబుట్టి వరలెగాదె
వృషదుని బొట్టైన ద్రౌపదియందునబుట్టి । ద్రుపదుండు మహితపేరొందెగాదె
గీ॥ యిట్టివారల చరితంబు లెన్నియేని । గలవుధర్మంబు స్థాపించ దలచిపుణ్య
పురుషులు తమంతనే తాము బుట్టుచుంద్రు । యింతయేటికి మనభాగ్య మెన్నవశమె॥

పాం॥ (తనలో) నేవరుదెంచిన కార్యము ఫలించినది యికముందు జరుగు కార్యముల గురించి విచారించెదగాక. (నిష్క్రమించున్న)

గుణా॥ (తనలో) నిన్నరేయి నేదుఃఖించిన విషయము భగవానుడగు పాండురంగ డెరింగి మాకు పుత్రదానం బొసంగెననియే తోచుచున్నయది. యేమి మాభాగ్యము వర్ణనాతీతమె.

శ్రీరాగము – రూపకతాళము.

ధన్యమయ్యె నాదుతనువుహా ॥ధ॥ పుణ్యదినము నేడుతలపగ ॥ధ॥ సంతసంబుగల్గెను. మత్స్వాంతంబున యీబాలుని । సంతానంబుగదలచియు సాకుదు కడుజాగ్రతతో ॥ధ॥

భూవెలసిన ముల్కల్లాపావని వరదులి సత్కృపచే వరీయ మొదవెను। మాచిత్తము రంజి ల్లెనుకడు ॥ధ॥

దామా॥ ప్రేయసీ యీబాలుని రూపురేఖా విలాసాదులు పరీక్షించ యొక మహా పురుషుని యంశమున యవతరించిన వానిగా దోచుచున్నది. వీనిని మహాజాగ్రతతో పోషించవలయును. (అని బాలుని చేతికందిచ్చి చిరునవ్వుచె) రాత్రి సంతానము లేదని మిక్కిలి వగచితివి వీనినే స్వగర్భ సంతానముగానెంచి నీసంతాపము మానుము.

గుణా॥ (బాలుని నిదానించి చూచుచు)

దివాన్॥ మేరేకు బేటాబేటి నహీహై మేరాబీబీ అజీ స్నాన్ కర్కేకుఅయెతో హాంకు ఏక్ బాలక్ మిల్తెహా మైస్నానార్ధ అనేకబాంద్ ఘుర్కెజాకర్ జోరి అజ్ పర్వదిన్ హై చంద్రభాగ నదీకు మజ్జన్ కర్కేకు ఆవో బోలె. యేబాత్ సున్కర్ క్రోధ సంకుచిత్ హోకర్ బీస్పచ్చీస్ మార్కర్ ఏత్తా సుబోమె పాని బోహాత్ ఠండా రహితా. మజ్జన్ కరేతో మాబాపుకీ దూరు హోజాతా తుజావో మై నహీ ఆతాహుం బోల్కె గర్దన్ పకల్కె బహరు నికాల్ దియె. యేసాబ్ విచారుకరేతో మేరాపురా కృత్ పాపహై॥

దామా॥ గుణాబాయిని యట్లే నిదానించి చూచుచుంటివేమి.

గుణా॥ యీబాలుని రూపురేఖా విలాసముల గాంచిన కొలది గాంచ వేడుక యగుచున్నది. యీబాలుని రూపురేఖా విలాసముల గాంచినకొలది గాంచ వేడుక యగుచున్నది. యీబాలుని సౌందర్య మేమనవచ్చును.

సీ॥ శారద రాకావిహారక్రై రవహితుజ । బోలికాంతినిగుల్కు ముద్దుమోము
సంపుల్ల సారస సమమయ్యె వెడదలై । కమనీయమైయొప్పు కన్నుదోయి
శంపాలతలతోడ సరిబోలి కనులకు । మిరుమిట్లు గొల్పెడి మేనుకాంతి
శ్రీకారములవలె చెన్నొంది మహితమై । జూడవింతనుగొల్పె శ్రుతియుగంబు
గీ॥ కమఠములబోలు నట్టిమీగాళ్ళపేద । తనువు జూపెడి నడుముకం దర్పబాణ
ములనుబోలిన కనుబొమల్ ముత్తియముల । శీవినొప్పారు నఖములుగావె చూడ॥

గుణా॥ ముఖ్యము అఘనాఘతముగా మనకిందు యీబాలుడు లభించుట దీనుల పాలిటి పెన్నిధియగు పాండురంగని కృపాలిటాక్షముదప్ప వేరొండు కారణములేదు.

దామా॥ ఔనుసఖీ జాగుసేయక శ్రీపాండురంగస్వామి కోవెల కరిగి తీర్థప్రసాదముల స్వీకరించి యీబాలునకు అటనే పెద్దలచే నామకరణమొనర్చవలయును. పోవుదము పదు.

గుణా॥ చిత్తము.

నామా॥ దివాన్ నడువుము.

దివాన్॥ (నడచుచు) అజ్ సుదిన్ హై ఆపుకు ధర్మసంతాన్ హువా. హాంకు బోహాత్ ఖుషీఆయా, సాబ్ భగవాన్ కా కృపాహై.

దామా॥ అఠాణరాగము – ఆదితాళము.

వాచామగోచరత్వమే – త్ర్యాజన్మస్థితిలయకారకుఁ డగుకమలేక్షుని చరితావినోదములు॥
వాచా॥ రాచకన్యకల పదియార్వేవుల నీచమునక చెరనుబెట్టు నరకుని । నేచిపరిణయంబు వారల గాచినాఁడు గోపాలబాలుఁడై ॥వాచా॥
సరసిజాసనుఁడుద్భవించి విస్ఫురితతత్వ మరయఁగోరియును । తత్పర జనాళమునఁజొచ్చి పెక్కువత్సరముల రసినాద్యంత రహితుఁడనె ॥వాచా॥
శితిగళుండు వనజోద్భవుని సంతతులు శరధి సూర్యచంద్రగ్రహములు క్షితిసర్వము నాపరేశు దృష్టిలో క్రిములుగదా ముల్కల్లి కపివినుతు ॥వాచా॥

(అందరు నిష్క్రమింతురు)

ద్వితీయరంగము.

దామాజిగారి గృహము.

తొట్లెలో పిల్లవాఁడు వుండును దామాజిగారు కూర్చుండియుండ యవనిక ఎత్తబడును.

దామా॥ మోహనరాగము ఆదితాళము.

నీమహిమలుగనఁగా । తరమా ॥నీ॥ శా. మసుందరా కోమలపదయుగ కామిత శ్రితసంఘాత ప్రదాహారి ॥నీ॥ నీవాత్సల్య గుణంబులేమచు । భావింతును లక్ష్మీవల్లభహారి ॥నీ॥ ముల్కల్లి పురీ కపివరదా । పుల్లసరోజసము జ్వలనయనా ॥నీ॥

మహామహులకైన యిదమిద్ధమని నిర్ణయించరాని భవదీయ విచిత్ర గంభీర లీలార్ణవమేమని వర్ణించువాఁడ నిరంతరము సుధారసముకన్న సహస్రగుణాధిక్యముగలదై పరమపావనమగు భవదీయ శ్రీపాదతీర్థముగ్రోలి యుష్మదుచ్ఛిష్ట శేషప్రసాదము గ్రహించి క్షుత్పిపాసాదులను మాటయెరుంగక నీనామాను సంధానమొనర్చుచు మాయాంభోనిధి కర్ణధారులగు నీభక్త జనులతోఁగూడి శాంతరస మొల్కునీ నామకీర్తనలు బాడుచు సంతోష పారావార వీచీ పరంపరల దెలియాడ నీక స్నానమాడుతెరి ప్రవాహమున యీబాలును మాకడ కంపించి లేనిపోని బంధమేల గల్పించితివి ఎన్నఁడైన చేఁజాచి స్వామినాకు సంతానమొసంగుమని యాచించితినా. స్వప్నమందైన సంతాన మనుమాట దలంచితినా. ఎందఱో భాగ్యవంతులు సంతతికై పలుపాట్లు బడుచురు అల్లాడుచుండ వారికొసంగక నిర్భాగ్య దామోదరుఁడనగు నాకీగోల యెందుకొనగూర్చితివి. (విచారించి) పుట్టు గొడ్డువారలమగు మాకీ శిశుపోషణ విధానము అంధేండు న్యాయముగదా. శిశుపోషణ సామాన్యమా.

సీ॥ తలకంటిపాలిచ్చి జలకంబులాడించి । కడుజాగరూకత గావవలయు
పగలు సంధ్యలయందు బాలగ్రహాదులు । జేరకుకడంగ వీక్షించవలయు
మశకపిపీలికల్ మక్షికాదులబాధ । లేకుండ శ్రద్ధతో సాకవలయు
దొరలి టొలింకనుండి ధరణిపైబడకుండ । రెప్పవాల్పకచూచుటొప్పవలయు

గీ॥ వ్యాధులేవియురాకుండ వైద్యవరుల । జేరియౌషధములను యాచించవలయు
మంచిమాటలు నేర్పి నిర్మలప్రవృత్తి । నేర్పవలయును యిదిపెద్ద నియతిగాదే॥

అపిమ్మట వారికి మంచివిద్యావిధానము నేర్పి ప్రస్తుతకార్య ప్రవర్తనలయందు జొరనీక కర్మజ్ఞాన భక్తులయందభిమాన మేర్పరచి మానవులకు సహజధర్మమగు ప్రపంచసేవయందు మిక్కిలి రుచిగలిగించి అక్కార్యమొనరించు సామర్థ్యనిగా యొనర్చ వలయును. అపుడు గదా తలిదండ్రులకు కొడుకుల గన్నందులకు ఫలము. విచారించిన యింకెన్నియో గలవు (విచారించి) యేమినావెర్రితనము లేనిపోని యూహాలను తండోపతండముగా గల్పించు కొవనేల.

చ॥ వనజభవాండ సంతతిక్ప । పామతికంటికి రెప్పగాచురీ
తినిమనుపక కరంబున ప్ర । దీపితకంకణ ముక ధరించుశో
భనుడగు పాండురంగనిదె । భారమునుండగ కొంచగాంద్రుయీ
మనుజులు బ్రోవబూనినను । మానిన నొక్కటె యెంచిచూడగక॥

నిక్కముగా నాపాండురంగణి సంపూర్ణానుగ్రహము యీ బాలునిపై యున్నట్లేయున్నది లేకున్న స్వామి అర్చకావేశమై అపుడు యీబాలునకు నామదేవని నామకరణంబేల యొన ర్చును. నిజముగా విచారించిన యీబాలుడు సామాన్యుడుగాడు పూర్వమున యీతడే మహాభాగవతోత్తముడో యిపుడీ లోకమంత అజ్ఞానావృతమగుట గాంచి జనులకు కర్మ జ్ఞానభక్తుల బోధించ భగవానుని యానతిచే జనించెగాగోలు లేకున్న (ఆశ్చర్యమున) యింతపసిపాకడేమి ముత్తెవు చిప్పయందుంట యేమి తుంగతరంగ మాలాన్వితహా ప్రవాహమున స్నానమాడు మాకడకు వచ్చుటయేమి. ఇదియంతయు శోచనీయము (ఇం చుక విచారించి) యెన్నిసుందరమగు నవీన వస్తువులగాంచినను ఎందరినో పసిపాపలను వీక్షించిన యించుకింతయు చలించని నామనంబేటికో యీబాలుని చూచినంతనే నానం దరస ప్రవాహముప్పొంగి పాండురంగణి స్మరణము సైతము మరపించును. పూర్వముధర్మ త్రాణ మొనర్చ యవతరించిన శ్రీకృష్ణ భగవానుని పోషించిన యశోదనందాములుధన్యా త్ములగు చందమున యీనామదేవు హస్తస్పర్శ పాద శరీర స్పర్శనాదులచె ధన్యాత్ముడ నయ్యెద శ్రీరామా విభో పాండురంగా.

బేహాగ్ రాగము - ఆదితాళము.

నీకృపగనుగొనగా । తరమా ॥నీ॥ శ్రీకంఠాదిమునీంద్రులకైనా ॥నీ॥ ప్రాకటులగునీ భక్తుల పైకు । శ్లోకుడవై జూపుచుందువరయగ ॥నీ॥ యీపసిపాపని యిచ్చిమమ్మలను । గాపా డుటకై కంకణ మూనిన ॥నీ॥ కనకచేల ముల్కల్ల సమీరణ । తనయులపైనను దనరుచుం

దువరయగ ॥నీ॥ యాపసిపాపని యిచ్చిమమ్ములను గాపాడుటకై కంకణమూనిన ॥నీ॥ కనక చేల నుల్కల్లసమీరణ । తనయులపైనను దవరుచుండునీ ॥నీకృ॥

దివాన్॥ (ప్రవేశించి) మహాత్మా నమస్కార్.

దామా॥ భోజనమొనర్చి యిప్పుడే వచ్చెదనని జని చాలా తడవొనర్చి యరుదెంచితి వేమి.

దివాన్॥ క్యాబోల్‌నా మేరాహిజ్జత్ చెల్‌జాతి జబ్ భగవాన్‌కు తీర్థ ప్రసాద లేకర్ ఆపుకా ఆజ్ఞలేకరు మకాన్‌కు గయేదా హాంకు దేఖుకరు దండతాడిత భుజంగోకిం సమాన్ క్రోధచిత్త హోకరు మేరా జోరీ బోహాత్ మారుకరు ఖానాగీనా కుఛ్ నహీ హై జావో తుండరు హమేషా భగవాన్‌కు భజన్ కర్కే ఖేలేతో కైసా సంసారు గుజర్నా తుమ సిలింహోకరు పంచవస్తు నవాజు చోడ్కే హిందుదేవల్‌కు కైసా పూజాపాట్ కరు రహేధా దేఖో ఆజ్ సే హరిభజన్ చోడో నహితో తుమార ప్రచడ్మానికాల్ తాహూం బోతె. (అటునిటుజూచి) అచ్చా హిందు ముసల్మానోంకి దేవలు హాలాయిదా హై యా ఏక్ హై.

దామా॥ (నవ్వి) ఓయీ పిచ్చివాడా యిద్దరుకాని ముగ్గురుకాని అనేకులుగాని భగవంతులుందురా. భగవత్తత్వ మొక్కటియే. ఆచారములు వేరు. హిందువులు భగవంతునకు అనేక దివ్యనామము లొసంగి,

శా॥ శాంతాత్ముండు కిరీటకుండలుడు భా । స్వత్స్వర్ణ చేలుండు శ్రీ
కాంతావృతపద పత్ర భాస్కరుడు సా । కారుండు కందర్పభా
స్వంతుండంచని విగ్రహంబులను శాస్త్ర ప్రక్రియన్ జేసిరా
ద్యాంతస్వాంతత పూజలన్ నిలిపి । ముక్తశ్రేణులై యొప్పెడిన్॥

మహమ్మదీయులు నిర్గుణుడు నిరంజనుడు నిరాకారుడు అల్లాయని ఖుదాయని ఉపాసింతు రు యీమతములన్నియు మంచివె. అన్నియు అహింసతత్వములే ఆ మతధర్మములన్నియు ఆరోగ్య దాయకములె మతమనగనేమిదో మొదట గ్రహించవలయును ఉత్పత్తిస్థితి లయముల కాదికారణము దృఢపరచు మనోనిశ్చయము మతమనబడును మతస్థాపకులగు వారలెల్లరు (లోకోయంభిన్నరుచిః) గావున మానవులు నాస్తికులు గాకుండుటకయి అనేక మతముల గల్పించిరి. అంతియేకాని వొకమతముపై స్పర్ధచే వేరొకమతము గల్పింప బడలేదు. యేమతమువారైనను భగవంతునకు ప్రియులె యెట్లనిన వీధులనూడ్చి పారిశుధ్య మొనర్చు పాకీవాడును ఏక చత్రాధిపత్య మొనర్చు సార్వభౌముడు భగవద్దృష్టిలో సమానులె. మొత్తము ప్రతిమానవుడు. ఆత్మధర్మము గమనించి ఇంద్రియ నిగ్రహము గల్గి స్వార్థత్యాగియై పరోపకార బుద్ధిగలిగి సర్వం విష్ణుమయం జగతు అనువాక్యము దలంచి అతని అడుగు కొందా మరల భజించుచుండిన ముక్తుడగును యిపుడు నీసంశయములు మానినవా.

దివాన్॥ యేబాత్ బిల్కూల్ ఠీక్ హై ఆజ్ సాంకే వక్తు మేరాఘరుకే ఆకరు వో పఠాన్‌సే యేసాబ్ బోల్‌కరు వున్కో భగవాన్‌కా భజన్‌పరు మజా దిఖానా. ఐసా కరేతో తుంహీ అల్లా హై.

దామా॥ మంచిది ఆట్లె యొనర్చెద.

(తొట్లెలోనున్న బాలుడు రోదన మొనర్చును)

దామా॥ దివాఁ ఆడోలికనూపుము.

దివాఁ॥ (వూపుచుండును పిల్లవాడు మరింత యేడ్చుచుండును)

దామా॥ బాలుడు యేటికో వెక్కి వెక్కి యేడ్చుచున్నడు అపుడు నామకరణ మొనర్చిన పిమ్మట భగవత్సాన్నిధ్యమున త్రాగిన తీర్థప్రసాదము దప్ప వేరే ఆహారమేమియు లేకుండుటచే ఆకలి యగుచుండ వచ్చును. బిచ్చమనునది స్వప్నమందైన యెఱుంగని గుణాబాయి యింతవరకు తొట్లెను పాత్రికలను బిచ్చమెత్తి మరల నూనె పాలకొరకు తిరుపమున కరిగినది స్త్రీలకు సంతానమునిన యెంతయో ప్రేమ.

మ॥ తినబోనమ్ము ధరించ వస్త్రములు । నిద్రించఁ నికాయంబులే
కనుసన్న్యాసులరీతి గ్రుమ్మరిన లక్ష్యంబుంచరుఁ సంతతిఁ
గనకున్నఁ ఘనశాదమందుబడు । నాగంబట్లు చింతాపయో
ధినిదాటఁ నిపుణత్వముఁ గనరుగా । స్త్రీశబ్ద స్వార్థంబుకై॥

(విచారించి) అట్లుండిననేకదా లోకకల్యాణము భంగపడక ప్రవృద్ధ మొందుచున్నది.

గుణా॥ (పాలగిన్నె నూనెపాపుతో ప్రవేశము)

బేహాగురాగము — ఆదితాళము.

పవిత్రురాలనైతిని దలపగ ॥పవి॥ అవిరళ సుఖసౌఖ్యము చేకూరెఁ ॥పవి॥ భువిలోనేనొక పూతచరిత్రనై ప్రవిమల కీర్తియు బడయగంటినే ॥పవి॥ యిన్నిదినంబుల కిపుడు బాలుని చిన్నముఖము వీక్షించగంటినే ॥పవి॥ లాలితమగు ముల్కాల్లకపివినుతు డాలక్ష్మీశునికృపారసమునను ॥పవి॥

వ॥ (చూచి) బాలుడు రోదన మొదర్చుచున్న డెందులకు.

దామా॥ పూరకే అట్లు యేడ్చుచున్నడు. యేంతకు యూరకొనుట లేదు.

గుణా॥ (తొట్లెకడకరిగి బాలునియెత్తుకొని) నాముద్దులయ్యా ఆకొని యేడ్చుచుంటివా (తలచూచి) నాథా అప్పటినుండి తలకంటకుండుటచే మాడనెట్లు తళతళమని యెగురుచున్నదో గనుడు (కాళ్లపై గూర్చుండ బెట్టుకొని తలకంటుచు) పూకొనుము నాయనా పూరకొనుము. (పాలుపోసిన పిల్లడు క్రక్కును) నాథా యేమి వైపరీత్యము బాలుడు రోదన మొనర్చ ఆకలి యనుకొంటిని. ఆకొన్న బాలుడు పాలుబోసిన గుటుక్కున మ్రింగుదురు కాలి యిట్లు క్రక్కగలరా. (విచారించి) దృష్టిదోషమై యుండదుగదా.

దామా॥ దృష్టిదోషముగునేని అపుడు స్వామి యాలయమునుండి వచ్చువరి కొంత తీర్థప్రసాదము తీసుకొని వచ్చితిని. వాటినుంచుము.

గుణా॥ చిత్తము (బాలునకు తీర్థప్రసాదము లుంచును)

దామా॥ (చూచి) దేవీ యేమి యీయద్భుతము యిప్పుడు పాలుబోసిన క్రక్కినవు భగవత్తీర్థప్రసాదము అమృతోపమానముగా భక్షించెను. యీతడు పూర్వమొక మహా

భాగవతోత్తముడు కనుకనే భగవన్నివేదిత పదార్థముల యందే మిక్కిలి రుచి తదితర ములయందయిష్టము నేటినుండి వీనికి యితర పదార్థము లొసంగక భగవత్తీర్థ ప్రసాద ములే యొసంగుచుండ వలయును. యిక్కడి మనభాగ్యము ఫలించినది తలంచుము.

గుణా॥ చిత్తము (మరల తొట్లెలో పరుండబెట్టి)

జోపాట.

జోసూనసుకుమార జోనామదేవా । గాసిల్లితివ నన్ను గన్నట్టితండ్రీ ॥జోజో॥ భూసలంగీ లనే బోసి తొడగియును । కీసాల బబ్బాలు బోసెదనుతండ్రీ ॥జోజో॥ బాలయేడ్వగవేర లాలాలుగార । జాలిగలిగించెనాస్వాంతంబులోన ॥జోజో॥ ధారుణీ ముల్కల్ల మారుతి ప్రభుడా । శ్రీరామచంద్రుండు కోరినిను బ్రోచు ॥జోజో॥

(బాలుడు రోదన మొనర్చును)

గుణా॥ నాథా మరల యేటికో యేడ్చుచున్నవాడు.

దామా॥ ప్రియసీ నట్లు వట్టిపాట బాడకుము పాండురంగని నామసంకీర్తనగావిం పుము.

గుణా॥ మోహనరాగం - ఆదితాళము.

పాండురంగ శ్రిత భావకముల మార్తాండ శ్రీరమేశా ॥పాండు॥ అండజగమన వేదండ వినుత భవ । ఖండన వనజాతాండ గర్భ దోర్దండదనుజ జితోద్దండ పరాత్పర ॥పాండు॥

దామా॥వ॥ సఖీ చూడుము మనభాగ్య మేమనవచ్చును. యీబాలునకు యింతలే ప్రాయముననే భగవస్మరణయందింత యిష్టము గలిగినది. నీవిపుడు పాడినపాట చెవికి సోకినంతనే అత్యంత కుతూహల బంధు మనం కమలుడై నివాలితాక్షుండై నెట్లు ఆలకించు చున్నాడో గనుము.

(బాలుడు మరలయేడ్చును)

దామా॥ మల నిప్పటి సంకీర్తనమే పాడుము.

పైకీర్తన చరణము.

మారజనక శృంగారమకుటకే యూరకటకభూషా । చారుచతగిరి ధారిభక్తమం । దార మేరునగ ధీరశోభనా కార మూరి వ్యాత్సారస షట్పద ॥పాండు॥
శరణాగతరక్షణ తత్పర భాసుర కర్బురచేలా । సురచిర కౌస్తుభ భరణా శుభకర । కరు ణాకర ముల్కల్లవాయుసుత పరిపాలనభూ భరణశ్రీధరా॥

దామా॥ బాలుడు సుఖనిద్రి జెందినడు సాయాన్నముగా వచ్చుచున్నయది. నీవిట నేయుండుము. నేవరగి కాలకృత్యముల నిర్వర్తిం పాండురంగస్వామి ఆలయమున కరిగి తీర్థప్రసాదముల గొనితెచ్చెద.

గుణా॥ చిత్తము.

దామా॥ (గృహము వెడలి వెలుపలి భాగమునకువచ్చి) [తనలో] కాలచక్రము గనుగొన నేరితరము.

ఉ॥ సంతతిలేదటంచవి । విషాదపయోనిధి గూలునట్టినా
ధ్వాంతకు కర్ణధారువలె । గన్పడెపాపను వీనిగాంచగ౯
చింతయుబాసి కౌతుకము । చేయలరారుచు నుండెగ శ్రీ
మంతులలె దుఃఖదూరులను । మాటయదార్థముగా నయ్యెడి౯ ॥

నాకును నాబాలకునిగాంచ యానందమేయగుచున్నది. (విచారించి) మహాత్పురుషుల యంశచే జనించినవారెవరికి ప్రియులు గాకుందురు. అన్నియు భగవదధీనములె.

హంసధ్వనిరాగము – రూపకము.

మాధవాకృపాంతరంగ భూధరేంద్ర ధీరపావన ॥మా॥ బాధరహిత పరమేశ్వర । భవతారణ దీనావన భజితామల పదపంకజ ॥మాధ॥ నాగవరదనాగశయన నారాయణ పద్మనాథ । యోగిహృదయ ఖేలదానవ । నాగఖగేశ్వర కంకణనాగవినుత మణిభూషణ॥ మాధ॥ అండజేంద్ర గమనపావన మండిత ప్రదీప్తరత్న । కాండకలిక మకుటశిఖణ । చండపరాక్రమ శాత్రవ ఖండనముల్కాల్లవారీ ॥మాధ॥

(నిష్క్రమించును)

— ... —

తృతీయాంకము

తృ తీ య రం గ ము

పాండురంగ దేవాలయము.

విశ్వనాథుడు పద్మాసనాసీనుడై స్వామికెదురుగా గూర్చొని

బీంఫలాస్ – ఆదితాళము.

పరమపదవాసయిశా । శ్రీశా ॥పర॥ గిరిధర పావనచరణా భవభయ హారణా నీమృదు పదములె నాగతి ॥పర॥ శరణాగత రక్షణ తత్పరనామొర వినవాయీ పరాకుతగునా ॥పర॥ బంధురపరిమెళ వనమాలాన్విత కందరశుభ ముల్కాల్ల కపినుతా ॥పర॥

వ॥ స్వామి పాండురంగ నీకొంతయో ప్రేమ భక్తోద్ధరణ గావించుటకు నీవెన్నియో పాట్లు అనుభవించిన అవి యన్నియూ సుఖాస్పదముగనే భావింతువు. అబ్బా నీస్వార్థత్యాగము నుతించ మాబోంట్లకు తరమా భవదీయ కృతాకార్యంబులెల్ల భక్తలోక కల్యాణాస్పదములే నీవు సత్కవుల ముఖమునందావేశించి వారిచే మానవ నిర్ణయ ధర్మములు

దెలుపుటకై అనేక గ్రంథరాజములఁ గల్పింపఁజేయుచు నాకట్టములయందు నాకన్న ఘనులు నాభక్తులని పలుమారు చరిత్ర చర్వణమని తలంచక లిఖింపఁజేయుదువువారునీకన్న ఘనులగుట వాస్తవమే.

మ॥ అపరాధంబులు వేనవేల్ గలవు । శక్యంబౌనె లెక్కింపనం
దుపలక్షింపఁగ నీదుదాసులయెడన్ । దోషంబు గావించదు
ఖపయోధిన్ బడజేయుఅత్కృణునికిన్ । క్ష్మాపుత్రిగావించగా
విపరీతశ్రమలందె రావణుడుతన్ । వేధించ లంకాపురిన్॥

సకలభూతహిత చేతస్కులగు భాగవతకోటి కపరాధము గావించుట వారిని పరిక్షించుట మానవునకు కూడనిపని.

సీ॥ సనకాదిమునుల కెగ్గొనరించు జయవిజ । యులుయాతుధానులై వెలయలేదె
కాలకంధరు తిరస్కారంబు గావించి । చిత్రకేతుడు రాక్షసేశుడయ్యె
అలవశిష్ఠునినింద సలిపి త్రిశంకుండు । సత్వరగతి శ్వపచత్వమొందె
అంబరీషునకు తానపరాధ మొనరించి । పలుబాధనొందె దుర్వాసయోగి
గీ॥ సప్తఋషులకు కీడొనర్పంగ దలచి । నహుషుడజగర మయ్యెస్వప్నమునవైన
భక్తకోటికీడెన్న పాటుబడిన । తక్షణమె శిక్షబొందు యేధన్యుడైన॥

(నామదేవు తాంబూర చిరుతలతో ప్రవేశము)

మోహనరాగము - ఆదితాళము.

నమోభక్తలోలా । శీలా । నమోగోపబాల ॥న॥ సుమాస్త్రజనకాక్షమాభారహార రమా రమణనీ సమానమెవరిల ॥నమో॥ వనజాతప్రభవాండసంతతులు అనిశముగర్భము నందు ధరించియు । ఘనముదమున యలరారుచుందువో కనకచేల ముల్కల్ల కపినుతా ॥నమో॥

విశ్వ॥ (చూచి సంతోషమున) మహాభాగవత శిఖామణియగు నామదేవుగారిటె వచ్చుచున్నవారలు (ఎదురేగి) మహాత్మానమస్కారము.

నామ॥ అయ్యా ఎంతప్రమాదము మీరర్చకులు శ్రీహరి స్వరూపులు. అగ్రజాతి ప్రసూతులు. శూద్రకులమున జనించిన నాకు నమస్కరణ గావించి నీనిని కలుషాబ్ధి నేల మునుపజూచెదరు. మరల మీపాదవిందములకు ప్రణుతి శతములు.

విశ్వ॥ త్వాదృశులకుండు నైజస్థితియేయిది. ఏకులమున జనించిన నేమి భగవద్భక్తి గలిగినంతనే శ్వపచుండు భాగవతోత్తముండగును. అట్టివానిని జూచినంతనే సాష్టాంగము లొనర్ప వలయునని నిన్న మీరుపన్యాస మొసంగుతరి ఆనతిచ్చితిరిగదా.

నామ॥ (అర్థోక్తిలో) నేను నిశ్చలమగు భగవద్భక్తి పరుండననియా మీ అభిప్రాయము.

ఉ॥ క్రూరుడ పాపకర్ముడ ప్ర । కోపితభావుడ ధర్మవిఘ్నసం
చారుడ మూఢమానసుడ । జాల్ముడ కుత్సిత వర్తనుండదు
ర్వారమదప్రపూరితుడ । వంచనుడన్ జడుడన్ కృతఘ్నుడన్
దీరని మోహపీడితుడ । నిందితుడన్ కడుమంచివాడనే॥

వెదకిన యీలాటి గుణము లెన్నియో ప్రకటమగును. యిట్టివాడనగు నన్నొక్క పెద్ద వానిగా జేయుటకు మీకు నాయందున్న ప్రేమతత్వముదప్ప మరేమియులేదు.

విశ్వ॥ మీబోటి పరమ భాగవతోత్తములకు పుట్టుకతో స్వనింద పరస్తుతి స్వార్థ త్యాగము. నిట్టి సుగుణము లుదయించును. మీరొక్కరు భక్తుడగానినన సమ్ముమారుం దురా. ముంజేతి కంకణమునకు అద్దమెందుకు. మీరుదయించి నాటనుండి మిము జూచుచే యున్నాము.

సీ॥ కనులను సరిగ విప్పనినాడే శ్రీనాధు । పాదతీర్థముగ్రోలి భ్రమసినావు
క్షీరపానము విసర్జించి మధుధ్వంసి । శేషభోజనము భక్షించినావు
ఉయ్యాలలోనూగుచుండి పండరివాసు । సారకీర్తన వినగోరినావు
తప్పటడుగులువేసి దవరుచుగోవింద । భజనంబులేనోట బలికినావు

గీ॥ మీశరీరాంగములయందు శ్రీశుభక్తి । సాంద్రమై యొప్పుచున్నది శాంతమతుడు
మానితుడు నిర్మలుండు దామాజిగారి । భాగ్యమునవారికినావు సంభావనీయ॥

మీరు నిశ్చలభక్తి సంపన్నులు గాకుండిన మీరురానిది దేవాలయము కాంతి తగ్గియుండ డమే గాక పాండురంగస్వామి ముఖమున నొక విధమగు దీనతత్వము ప్రకటమగుచుం డును. (అటునిటు చూచి) అయ్యా చూచితిరా యింతవరకు యిన్ని దీపములచే నొప్పి యున్న అంధకార బంధురముగా గన్పడు యీదేవాలయము. మీరాకచే నవీనకాంతు లీనుచున్నది. అదుగో పాండురంగని ముఖమునందు సైతము మందహాస చంద్రిక నాట్య మొనర్చుటకు మంగళాచరణ యొనర్చుచున్నది.

నామ॥ అది యంతయు మీమనోభ్రాంతియేగాని వేరేమియులేదు. అన్నిటి మనసే ప్రధానము. (ఆత్మైవహ్యాత్మనోబంధు రాత్మైవ రిపురాత్మనః) అను గీతాచార్యోక్తి మరచితిరా.

విశ్వ॥ మీకు వయస్సు పదిపదారేడులు దాటలేదు. యింతశాస్త్రపాండితి యెట్లు సంపాదించితిరి. అనేక సంవత్సరములు గురుశుశ్రూషణ యొనర్చు వారికింతకు శలత్యము గలుగదనియే నానమ్మకము. (విచారించి) యేమి నావెర్రితనము పాండురంగడు సర్వధా యెడబాయకుండ వెన్నంటి సంచరించుచుండ మీకు విద్యలకేమి కొదువ.

నామ॥ యిక మీకైవారములు చాలించుడు. స్వామికి నమస్కరించి వీధికరిగి కొందరికి కర్మజ్ఞాన భక్తుల బోధించవలయు.

నామ॥ కనులుమూసుకొని చేతులు జోడించి

శా॥ సాకారుండవు విద్వగర్భుడవుభా । స్వత్కోటి సప్తాశ్వశో
భాకారుండవు యోగిరాజహృదయా । బ్జాస్థితాంఘ్రిద్వయీా
మాకందారుణ పల్లవుండుసు । ధర్మామధ్యా పీఠుండవ
య్యాకారుణ్యనిధే నమస్కరణ । నిత్యానంద సంధాయకా.

దేవాదిదేవుండగు నిన్నొకసారి మనోవాక్కాయ కర్మము లేకముచేసి శరణము చేసినవాడు పంచ మహాపాతకము లొనర్చినవాడైన పవిత్రుండై భవదీయ కారుణ్య రత్నాకరమందు

విహరించును. నీయౌదార్యము వర్ణనీయమే. (ఇంచుక యూరకొని) ఉపవాసములు వ్రతములు జపములు శౌచము శీలము విద్యా సౌందర్యాదులు నిన్ను సంతసింప జేయజాలవు. నీకు గావలసినది సాత్వికభక్తి అందులకే మున్ను దుర్వాసునిచే (భక్తజనులకేను పరమగతియు) అని ఆనతిచ్చితిరి నీభక్తజనుల కెందుకైన కొరంతలను మాటలుండునా.

(ద ం డ క ము)

శ్రీరుక్మిణీనాథ రాజీవనేత్రా పయోరాశివైహార రాధామనోహార శ్రీవత్సవత్సాంక సౌఖ్యప్రద సిద్ధయోగీంద్ర హృత్పద్మ పత్యూషకాల ప్రభాకర్మసాక్షిస్వమారాధితాంఘ్రి ద్వయాచిన్మయా భక్తలోకార్తి మత్తేభ సంఘాత పంచాస్య బాణాసురధ్వంస గోవర్ధనోద్ధార గోపీ వధూటీ మనఃపల్వలక్రోడ నాగాంతకస్యంద నాంభోజ గర్భాండముల్ బొజ్జలోదాల్చి వర్తించునీపాద పంకేరుహచ్ఛాయ నామీద ప్రాప్తింపగాజేసి నిత్య కాతూహాలంబీయవే సచ్చిదానందమూర్తీ నమస్తే నమస్తేనమః.

మ॥ శిరముం వంచి కరంబులన్ మొగిచి । యాచింప బూనొంటినిన్
కరమర్థిన్ భువి నెన్ని జన్మములు నా । కైవ్యస్తమున్ జేసినన్
భరితాహ్లాదమునన్ భరింతు ప్రతి । జన్మంబందు నాబుద్ధినీ
చరణాబ్జంబుల గొల్వసేయుమని । హర్షాక్రాంత భావంబునన్.

(నమస్కరించును)

విశ్వ॥ (తీర్థప్రసాదము లుంచును)

నామ॥ (తీసుకొని భుజించి) మహాత్మా శెలవా.

విశ్వ॥ సరె నేనుగూడ వచ్చెదను.

నామ॥ చిత్తము.

(నిష్క్రమించును)

నామదేవు కల్యాణము

చతుర్థాంకము

(ప్రథమరంగము)

రుక్మాబాయి పాండురంగస్వామి కూర్చొని యుందురు.

రుక్మా॥ (తనలో) ఉద్ధవాంశమున జనించిన బాలుడు నామదేవని పేరొంది దామాజి గారిచే పెంపబడి స్వతంత్రముగనే సకల కలాకుశలుడై లోకకల్యాణము దినదిన మభివృద్ధి గావించు చున్నవాడు వాని వర్తన.

శంకరాభరణ రాగము – రూపకము.

కుతుకమొదవు నామదేవు నుతిదలంచగా ॥కు॥ అతిశ్రద్ధతో దీనులకును హితముగూర్చగా॥ కు॥ పరమానందంబున పామరులకు కర్మజ్ఞానము స్థిరతరమగు భక్తి యోగ సరణిదెల్పు చుండునెపుడు ॥కుతు॥

పాండు॥ కమలామణి యేటికి దీర్ఘముగ నెమ్మదిన్ । విమల విచార మదేదో వెలయు నట్లుగా । కమలేక్షణ నీముఖమున గనుపట్టుచు నున్నదిగన । సుమహిత వాక్కులచేదెల్పు దుగ్ధాంబ్ధికుమారీ ॥క॥

రుక్మా॥ నాథా మీభక్త శేఖరుడగు నామదేవుని గురించి యాలోచించుచుంటిని.

పాండు॥ నామదేవని పావన నామాక్షరములు చెవికి సోకినంతనే నాకానంద మావహించును. వాని గుణసంపద అనుపమానము.

శా॥ సారాసార విచారమున్ సరసి సం । చారంబు గావించు వి
స్ఫారానంద మనఃకుశేశయుడు తృ । ష్ణామోహ దూరుండు యా
త్మారాముండవ దీయతత్త్వము య । దార్థంబున్ మనుష్యాళికి
స్ఫారన్ దెల్పు ఘనుండు సజ్జనుడు వి । ద్వాంసుండు మద్భక్తుడున్.

తల్లిదండ్రులు తాను నిరంతరము మత్తీర్థ ప్రసాదోజ్జీవనము దప్ప యితరభోగము లెరుంగని వారై యితరాంతర మంత్రాంతర సాధనాంతరముల స్వప్నమందైన దలంపక మత్పాద

రాజీవ సంసక్త మనః షట్పదులై నానానామ సంకీర్తనముచే విరాజిల్లుచున్నవారు అంతి యేకాక లోకమునందెందరికో కర్మజ్ఞాన భక్తుల బోధించి వారికి తోచిన పరమ ధర్మసంస్థాపన మొనర్చుచున్నవారు.

రుక్మా॥ మీభక్తవర్గము మీవలె అసమాన శక్తి సమేతులే.

పాండు॥ తెలిసి నీవట్లనబోకుము. నాకన్న ఘనులు వారలు అత్యంత శాంతభక్తి యను రజ్జువుచే బంధించి వారికడనే నను నిలుపుకొందురు. వారికి నేను సర్వదా విశ్వేయుండనై కంటికి రెప్పవలె గాచుచుందును. అట్లుకాదేని.

సీ॥ పాతాళవాసినై వరలు బలీంద్రుని । ద్వారకావలికి పాల్పడితిగాదె
దధిచోరుడని యశోదాదేవి రోలను । బంధించగను కట్టుబడితిగాదె
రమణమున రాజవర్గముజూడ పార్థున । కతిప్రీతి రధము దోలితినిగాదె
పారిజాత సుమంబు ప్రియుడయిక ప్రణకో । పముచె సత్యయందున్న బడితిగాదె
గీ॥ ప్రజనితంచినులెల్ల చీవాట్లుబెట్ట । అనుభవించితి నాకన్న ఘనులుభక్త
జనులువారికి నేపరి చారకుండ । తథ్యమిది సందియములేదు తరళనయనా.

రుక్మా॥ మీరెపుడు భక్తివిధేయులైయుండి ప్రస్తుతము నీభక్తజనుడగు నామదేవు నకు కల్యాణ మొనర్పక ఏల యుపేక్ష జేయుచుంటిరి.

పాండు॥ అదినాచే కానిపని. అదినీపని.

రుక్మా॥ ఆడుదాననగు నాచే నెటులగును.

పాండు॥ యిహలోక కల్యాణ మంతయు నీపైననే ఆధార పడియున్నది. ఆశ్చర్యము నీవలననే కొనసాగ వలయును. (సర్వేగుణాఃకాంచన మాశ్రయంతి) అను వాక్యము నీవెరుంగవా. ప్రస్తుతము నామదేవుస్థితి విచారించ కుడుత కూడులేక నిలువ నీడలేక కట్ట బట్టలేక సన్యాసులవలె ద్రిమ్మరుచున్నవాడు. అట్టిదారిద్ర్య వరప్రసాద మొందినవారలు నావారలు అట్టివారల కెవరు పిల్లనిత్తురు. నావారియెడల నీకారుణ్యమే గలుగవలెన్.

రుక్మా॥ గీ॥ భక్తులనుజేరి క్షణము నిల్వంగలేను । నిలతమన్నను వారునన్ నిలువనీయరు
కామక్రోధాది రాహిత్య ఘనులుగావ । వారికడసాగబోదు నావర్తనంబు॥
నేచపలాత్ములకడ నిలతునేని.

కం॥ నాకరుణా రసంబున । ధనంబునుపొంది మద్రించిమానవా
నీకథ జ్ఞానముకన్ మరచి । నిత్యము నింద్రియ లోలురయ్యిహం
సాకరవృత్తిగాకొనియు । సాధులకప్రియ మాచరించుచున్
భీకరనారకాబ్ధిబడి । నిక్కము శిక్షగనజాలరచ్యుతా.

ముఖ్యము నాయనుగ్రహము బొందువారలు నేత్రములున్నను అంధులు. నీప్రాపు గోరు వారు జ్ఞానదృష్టులుగలవారు నావారికేని నీవారికేని సరిజేయ నాస్తి మరకాంతరము. నీభక్తులకు నాకారుణ్యము అనవసరము. అనంత కల్యాణ గుణగణ సమేతుండవగు నీవే చక్రధరుడవయ్యు వారి యోగక్షేమము విచారించుచుండ వారికేమి కొదువ. నామదేవు కల్యా

జము మీకొక ఘనకార్యమా. (విచారించి) భాగ్యనగర కాపురస్థుడగు భాగ్యశెట్టి కుమారిక రాధాబాయిని నామదేవునకు వైవాహ మొనగునటుల జేయుము.

పాండు॥ (కీర్తన పైచరణము)

తరుణీమణి నీవాక్సంతతుల జూడగ। పరమచిత్రమగు చుండెను భాగ్యశెట్టిలా॥ సిరికల వాడును వీరలు నిరుపేదలు చర్చించగ దరిజేరగ నిచ్చునెయే కరణిగల్గు సంబంధము॥తరు॥ రుక్మా॥ మీరుబూనుకార్యము నెరవేరకుండునే। యేరీతిని నైనమీ రెదీరుప వలయుఁ॥ సూరిజనావన మనుజాకారమూని యటకేగియు కారుణ్యము తోడుత ముల్కల్లసమీరణసుతనుత ॥మీ॥

పాండు॥ మంచిది నీవనునట్లె నాయోపినంత వరకు కృషియొనర్చి దామాజిగారికి భాగ్యశెట్టికి సంబంధము కుదర్చెదను. నేడే యాభాగ్యశెట్టి కడకు మనుజాకృతిచే నరిగెద పావనీ వైనతేయులారా.

ఆంజనేయుడు గరుత్మంతుడు ప్రవేశము.

భైరవిరాగము – రూపకతాళము.

జయజయ పండరినాథా। జయధుత కల్మషబాధా॥జయ॥ నయగుణ దీనజనావన భయహార సంతతయా। మయనీ మాయావిలాస మహిలెన్న తరమగునె ॥జయ॥
పరమయోగి రాజహృదయ సరసిజ సంస్థితకిసలయ। చరణసకల జనుజని కరహారణ దీనకల్పద్రుమ। మురహర కౌస్తుభగళ భూభరణ పరాత్పర దర్వీ। కరకంకణ హితవర ముల్కల్లి ప్రభంజన సుతనుత ॥జయ॥

అం॥ సకలలోక సార్వభౌముడవగు నోపరాత్పర.

సీ॥ శ్రీరమాహృదయ రాజీవ షట్చరణాయ। భద్రాత్మకాయ తుభ్యంనమోస్తు
గరు॥ దుర్వారకలుష సందోహవిదూరాయ। వాసుదేవాయ తుభ్యంనమోస్తు
అం॥ వేదాంతపత్తన। వీధివిహారాయ। స్వర్ణచేలాయ తుభ్యం నమోస్తు
గరు॥ శతకోటిమణి సమన్వితభవ్య మకుటాయ। పద్మనేత్రాయ తుభ్యంనమోస్తు
అం॥ గీ॥ విమరుహోద్భవ శ్రీకంఠశక్రవైరి। వందితాముల పాదజీవనరుహాయ
పతితజనపావనాయ శాసిత రథాంగ। పాంచజన్యధరాయ తుభ్యంనమోస్తు॥

పాండు॥ భక్తులారా నేనొక ఘనకార్య మొనర్ప సంకల్పించుకొనినవాడ మీరు మాకు సాయపడవలయును.

గరు॥ సకల కార్య సమర్థులగు మీకేమి సాయము మేమేమి యొనర్చువారము.

అంజ॥ తావకీన హస్తగత కీల్బొమ్మలమగు మేము మీకు సాయపడువారమా.

పాండు॥ తనచేత కల్పించుకొను జంత్రమే జంత్రగానికి సహాయపడునటు మీరు నాకు సహాయ పడవలయును. మద్భక్తుడగు నామదేవునకు వివాహ మొనర్ప దలంచితిని భాగ్యనగర కాపురస్థుడగు భాగ్యశెట్టి కూతురు రాధాబాయి మనుకన్యను పలువిధముల

ప్రియత్న మొనర్చి నామదేవున కొనగూర్చవలయును. అందులకై నేమానవాకృతి ధరించెదను వైనతేయా నీవు సుందరమగు హయరత్నాకృతి ధరించుము మారుతీ నీవు హనుమాన్ అను పేర సేవకుండవయ్యి నాదండబాయక నుండుము. మీరిదే నాయాజ్ఞ. (రుక్మాబాయిని గాంచి) దేవీ పోయివచ్చెదము శెలవు.

రుక్మా॥ సపలీకృత మనోరథ సిద్ధి గలుగుగాత.

అందరు నిష్క్రమింతురు,

ద్వితీయ రంగము

భాగ్యనగరము భాగ్యశెట్టి గృహము

భాగ్యశెట్టి కూర్చొని యుండగ అవనిక ఎత్తబడును.

భాగ్య॥ శహాగ్ రాగము - ఆదితాళము.

ధనమే ప్రమోదమగుగా । ధనవంతుడు దేవతాస్వరూపుగు ॥ధన॥ ధనవంతుని పసిడి గుంటివలెభువి జనములెల్ల సంస్తవమొనరింతురు ॥ధన॥ సిరికలాని గుంటినూటంచని అరపూజ జేతురెట్టి కెలసముల ॥ధన॥ లాలితమగు ముల్కల్లి శరణుడా । గాలిపట్టి సమమెసితురు జనములు ॥ధన॥

ఎందుచూచిన ధనవిహీనులే కాన్పించుచుండిరి. వొక్కడేని నాబోటి ధనసంపత్తి గలవాడు. మచ్చునకేనియు గానరాడయ్యె ఎంత విద్యా విశారదుండయినను ధనికులనాశ్రయించె జీవనము వెడలద్రోయవలయు. ధనముగల వానికేగదా. పలుకుబడి కుదురును.

మ॥ ధనమేలోకులకున్ వశీకర్రణ । మంత్రంబంచు నూహించియే
పనిగావించియునైన ద్రవ్యమును । సంపాదించి వ్యాపారవ
ర్తనుడై వడ్డికి వడ్డికెకడలచే । తన్వృద్ధి గావించుచున్
జనువాడేగధ భాగ్యజీవనుడుయే । చందంబు చర్చించినన్.

నిర్ధనుడు నెందరిగిన ఆపదలే బొందును. వారికి యెందుచూచిన సర్వమంగళమె. ధనవంతులేకదా యిహలోక భోగఃపుంజ మనుభవించి పరలోక సౌఖ్య సౌధ సోపాన మధిరోహింతురు. అందులకే (కామిగానిది మోక్షకామిగాడు అందురు. అందులకే ప్రతివాడు ధనార్జన విషయమై పాటుబడవలయును. కాని కాలము వ్యర్థముగా చననిచ్చిన లాభము లేదు. (విచారించి) ధనార్జన విషయ మాలోచించ సామాన్యమా. అందరితో నగునా.

సీ॥ భార్యపుత్రాదులఁ వదలి శ్రమలకోర్చి । దేశదేశంబుల దిరుగవలయు
చుట్టపక్కములంచు జూడక బోత్రిగమాని । యేరిని యిలుజేర నీయవలదు
ధనము భూస్థాపన యొనరించిరే బవల్ । కడుజాగరూకుడై గావవలయు
కూటసాక్ష్యములు బల్కుటకు జంకకవేన । వేలలంచములంది వెలయవలయు
గీ॥ యింతకష్టించి నార్జించి సుంతయైన । కర్చుసేయక కోరికల్ కడకుద్రోచి
కలియొ గంజియొత్రాగియుకడుపునింపు । కోనుచునుండినధనవంతుడనగబరగు.

ధనమార్జించుటకన్న ముందు వ్యయపరిస్థితి చక్కగా నేర్వవలయు. దాని నెరుంగకున్న తానుకష్టపడి సంపాదించిన ధనమంత త్రుటిలో మాయమగును. ధనవంతుల పకీరులుగా యొనర్చుట కనేకులుందురు.

ఉ॥ దానములంచు బ్రాహ్మణ । వితానము వచ్చెను నెక్కునట్టినూ
గానకళా ప్రవీణతను । గాంచుడటంచని వేశ్య కామినుల్
దీనులమంచు దాసరులు । తీర్థనివాసుల మంచుపండితుల్
గానరు మాసమంబనెడు । గారడివారలు భట్టుమూర్తులుఁ.

అంతియేగాక.

సీ॥ శిష్యుల చిత్తంబు స్వీకరించెడిదివ్య । తేజంబులేనట్టి దేశికులును
శయ్యాచమత్కార శబ్దంబులరయక । తప్పుదు పద్యముల్ జెప్పుకవులు
శాంతిశయాశౌచ సత్యంబుమానిదు । స్తంత్రజ్ఞులౌ హరిదాసవరులు
తప్పులు గల్పించి దండించగాబూని । లంచముల్ గొను నృపాళిభటులు
గీ॥ దొమ్మరు భాగవతులును దొంగవారు । తోలుబొమ్మలవారు పంబాలవారు
జ్యోతిషులు వైద్యవరులును మాపకార్లు । ధనికులకు కీడుసేయుగదలతురెపుడు.

వేయేల ప్రపంచమునగల మానవుల కందరకు ధనికులైననేకన్నవారల యబ్బసొమ్మైన వీరలు నూరకొనిరా. తెలివితక్కువ వయిధేయులందరు. నిరుద్యోగులై కాసువీసము సంపాదించలేని వారలై ధనవంతుల నాశ్రయించి వారికి చతుర్థాము మొసంగడలచిష్టికలనిచందాలని సంఘస్థాపనలని మతసంస్కరణములని దేవాలయ ప్రతిష్ఠలని పరోపకారమని (పరోపకారార్థ మిదంశరీరమని పరోపకారాయ సతాం విభూతయయని) వెర్రిమొర్రి కూతల కూసి ధనములాగు పన్నాగములు బన్నుచుందురు. అవియన్నియు బ్రాంతిగా వాకసమ్మతములు యివి యన్నియు ధనార్జన కైమైన యుపకరించునాయనిన వాటివలన యేమియు లాభములేదు. (విచారించి) యేదో బొల్లిపూస రామాయణ గాథల మరిలవేయుచు నా ప్రస్తుత కార్యమును పూర్తిగా మరచితిని. లెక్కవ్రాయవలయును ప్రాతబాకీదారులకు నోటీసుల పంపవలయును (అని లెక్కపుస్తకము తీసి వ్రాయును)

కమల-రాధా (యిరువురుప్రవేశము)

ఆసావేరిరాగము - ఆదితాళము.

మురళీధరా । కరుణాకూపార ॥ము॥ పరమాగుణాకర రుక్మిణీ హృత్సరసిరుహ భాస్కర ఖలవిదారి ॥మురా॥ వ్రజకామినీ నిజభావహార సుజనావనా సంస్తుత పాదపద్మ ॥మురా॥ భువనోద్ధరా ముల్కల్లహారి । పవనాత్మజా వరదా పరేశా ॥మురా॥

కమ॥ నాథా పండరీపుర ప్రయాణమెన్నడు నిశ్చయించితిరి.

భాగ్య॥ (తనలో) గెడ్డివచ్చె మరల పాడుమా యను సామెత జ్ఞాపకమునకు వచ్చినది. మరల పండరియాత్రాగోలయే ముందుకు వచ్చినది.

రాధా॥ నాయనా పండరీపురమున కరుగవలయునని నాకును కౌతూహల మగుచున్నది.

భాగ్య॥ అమ్మాయి పండరీపురమున నేమున్నది.

రాధా॥ నాయనా అచట చంద్రభాగ నదీస్నానము భక్తుల పాలిటి కల్పభూజ మగు పాండురంగణి అర్చావతార దర్శనము నిరంతరము భక్తులచే గావించు భజనలు స్వామిని నివేదిత తీర్థప్రసాదము మొదలగునవి సేవించి అనుభవించి ఆలకించిన వారలు నిన్న పాండురంగ మహాత్మ్యమను పుస్తకము పఠించితిని అందుగలవు.

భాగ్య॥ హహ్హహ్హ అవి యన్నియు తెలివి దక్కువవారి మాటలు. అవి యన్నియు పిచ్చికూతలు.

సీ॥ చంద్రభాగాధునీ స్నానమాడుటకన్న । మనవీటి చెరువులో మునుగ మేలు
పాషాణ కల్పిత పాండురంగణిసేవ । కన్నయీరుద్యానుల్ గనుట మేలు
కామసాధువులయ్యె గావించు భజనక । న్ననుసీవు జేయు కీర్తనము మేలు
తీర్థప్రసాద దుస్థితి భక్షణముకన్న । కఠినోపవాస మార్గములు మేలు
గీ॥ తీర్థయాత్రలు దానముల్ దేవపూజ । జపములును సేయువారనిమ్కలుమతు లె
తలచి చూడంగ యివి యన్నతంబటంచు । పలుకువాడను ఘంటారవంబుపగిది॥

రాధా॥ తండ్రి వేదబాహ్యమగు నాస్తిక మతస్థునిగా నుపన్యసించ మొదలిడితివి.

భాగ్య॥ నేనను విమయ మనిశ్చయమా.

రాధా॥ మీరే యీవిధమున పల్క మీకన్న తక్కువవారేమనియెదరు.

భాగ్య॥ యేమనియెదరు నేను నది కాదనువారెవరో నాముందుకువచ్చి [illegible] మనుము.

రాధ॥ అపుడే లోకమంతయు మీస్థితికిరానులేదు. ధర్మమును నుద్ధరించుటకై యనేకులు పాటుబడు చున్నవారలు.

చ॥ ఖలులహరించి సజ్జనుల । గావగ ధర్మము నుద్ధరింపగా
యిలజనియించి లోకముల । నేలెడిభారము సంతతంబుగా
తలపయి నుండెనంచని । యదార్థముగా వసుదేవనాతియా
సలుపడె బోధజన్యమున । సారధియై మనుసవ్య సాచికి॥

తివాక్యము తప్పనటుల భగవానుడిపు డధోగతి పాలగుచున్న ధర్మ మద్ధరించుటకై పాండురంగిడై యవతరించి అతని భక్తుల యనేకుల దనమాయచే పుట్టించివారిచేసకలధర్మము నుద్ధరించు చున్నవాడు ప్రస్తుతము మీవాదన మిథ్యావాదమని నేనే యనియెదను.

భాగ్య॥ యెట్లు మాటలచేతనా.

రాధా॥ మాటలచేతనే మీ అభిప్రాయము పండరీక్షేత్రము పండరీక్షేత్రము దివ్యస్థలము గాదందురా.

భాగ్య॥ వెరిదాన. నామరూప శూన్యుడగు భగవంతున కాకార ముండునా. రాళ్లు దేవులైన రాసులు మిరింగవా భగవంతుడు మనలోనే యున్నవాడు.

రాధా॥ మనలోనే దేవుడున్నమాట సత్యమే. మనలో నుండు పరాత్పరుని దెలుసుకొనుటకై సాధనము విగ్రహారాధనము కర్మజేయనిది జ్ఞానమెట్లు కలదో విగ్రహారాధన జేయనిది మనలో నుండు పరాత్పరుని గనుగొనజాలము. అందులకే మన పూర్వులు శృతిస్మృతి పురాణాదుల శోధించి ప్రతిమల గల్పించి బీజాక్షర సంపుటి జేర్చి వాటికి వేదమంత్రములచే ప్రాణప్రతిష్ఠాదు లొనర్చి సంపూర్ణమూర్తిత్వము గలుగజేసిరి. అవి రాతిబొమ్మలెట్లగును. నిరుపేదవాడై నొకడు కష్టపడి ధనమార్జించి కోటీశ్వరుడై అఖండసౌఖ్య మనుభవించునపుడు వానిని యెవడైన మరల పేదవాడని పిలువ సాహసించునా.

భాగ్య॥ కాయ శోష కంఠశోష యెందులకు యిది యంత వట్టికల్పిత ప్రసంగము.

కమ॥ కల్పిత ప్రసంగమని దేనిచే నిర్ణయించెదరు.

భాగ్య॥ అనుమాన విషయము గావున.

కమ॥ వేదములు ఆప్తవాక్యములు దాని నొప్పుకొన కుండిన మీజన్మముగూడ నిర్ణయించుకొనలేరు. మీజన్మమంతయు అనుమానముపైననే ఆధారపడి యున్నది వొక జన్మమననేల. ప్రపంచమంతయు అనుమానము పైననే ఆధారపడియున్నది.

భాగ్య॥ యిప్పకాలపు స్త్రీలు విద్యావంతులగుట యింట వారలచే భయభక్తుల వీడి వాదించుటకే కాబోలు.

మోహన ఆది.

చాలుచాలు మీవాక్సంతతులు వినగ మోదమలరె ఏలను యీదీర్ఘోపన్యాసములును ఛీఛీ॥ చాలు॥ స్త్రీలకుచనువిచ్చినంత సిగ్గుదీయగలరని కవి జాలము వచియించుమాట సత్యము గననయ్యెగా ॥చాలు॥ చెడుకాలము వచ్చెగాన పడతులు పురుషులతోడుత కదుజగములాడుచు తప్పుడుమార్గము బట్టిరకట ॥చాలు॥ అవనినొప్పు ముల్కల్లా పవనసూతి బోధించిన చెవికెక్కనె అనుడువులు చిత్తశోషణము సేయునే ॥చాలు॥

సేవ॥ అయ్యా యిరువురు కొత్తవారలు మీదర్శనమునకై యరుదెంచి ద్వారముకడ నిలిచియున్నవారు యేమిశెలవు.

భాగ్య॥ (తనలో) యెవరై యుండవచ్చును బ్రాహ్మణులు యాచనకై రాగగదా (విచారించి) ఎవరైనను సరియే. వారల కారణముగా గల్పించి యీఆడుపులులను ప్రోని

కనిపిన ప్రస్తుత వాదోపవాదములు శమించును. పండరీ ప్రయాణగోల కొంతశమించును. (భార్య పుత్రికనుగాంచి) యెవరో నూతనపురుషులు నాతో మాటలాడుటకై జనుదెంచి ద్వారకడ నున్నవారట మీరు లోని కరుగుడు వారిందు రాగడు.

కమ-రాధా॥ చిత్తము.

(నిష్క్రమింతురు)

భాగ్య॥ (నిట్టూర్పువిడచి తనలో) అమ్మయ్యా యిప్పుడు చెవులు గింగురుమను వాదము శమించినది. (సేవకునిగాంచి) ఓరీ వారిని దోడ్కొనిరమ్ము.

సేవ॥ చిత్తము.

(నిష్క్రమించును)

భాగ్య॥ (తనలో) ధనవంతులకన్నియు ఆవదలే యింతవరకు భార్య పుత్రికతో నాస్తికవాద మొనర్చి చివరకు అదలించి పండరీ ప్రయాణము మాన్పించి కొంత ధనము కాపాడితిని. యీవచ్చువాడు యాచకుడో చోరగాడో.

(పాండురంగశేటు హనుమాన్ యిరువురు ప్రవేశము)

పాండు॥ జయము జయము భాగ్యశెట్టిగారు.

భాగ్య॥ (తనలో) వీరు యాచకుల వలె గన్పట్టుటలేదు. ఉద్యోగవంతులగా గన్పట్టుచున్నవారలు. వీరికి తగుమర్యాద లొనర్చి మంచిలాభము పొందు ప్రయత్నము నొనర్చవలయును. (ప్రకాశముగా) అయ్యా దయసేయుడు (యెదురేగి తీసుకొని వచ్చి) యీయుచిత పీఠమున కూర్చుండుడు.

పాండు॥ తాము కూర్చుండుడు.

భాగ్య॥ మంచిది. (యిరువురు కూర్చుందురు)

భాగ్య॥ తమదేగ్రామము.

పాండు॥ పండరీపురము.

భాగ్య॥ మీపేరేమి.

పాండు-కం॥ ననుగనుగొని పలుమారులు । అనుపమ మృదుమధురభాష ణాన్వితులగుచున్
వినయమున పాండురంగా । యనిపిలుతురు బాలవృద్ధు । లందరు వేడ్కన్॥

భాగ్య॥ మీరుచేయు ఉద్యోగమేమి.

పాండు॥ నిరంతరము దామాజీగారిని సేవించుచు వారిసేవ యందప్రమత్తుడనై సంచరించెద.

భాగ్య॥ ఉద్యోగనిమిత్త మెన్నిసారులో పండరీపురమునకు వచ్చితిని. మిమ్ము గాని మీశేటుగారిని గాని చూచి యెరుంగనే.

పాండు॥ అయ్యా మీరు పెద్ద ధనికులు మీబోంట్లకు చూచినపుడే జ్ఞాపకము. క్షమించుము అడుగుదాటిన అరువదియారు చిత్తములు గలవారు ధనికులు వారి దృష్టి పథ

మున మాబోటి వారందురనుమాట కల్ల. మిమ్మనేకసారులు మాపురమున నే జూచితిని. వీరుమాత్రము నన్ను గుర్తించక నోయితిరి.

భాగ్య॥ (విచారించి) చూచియుండవచ్చును. ఉద్యోగ గందరగోళముచే యిప్పుడు చూచిన వారిని ఉత్తరక్షణమందు గుర్తించుటకు కష్టముగా నుండును. నాకు ప్రొద్దున లేచినది మొదలు సాయంత్రము వరకు అడుగు కదలించుటకు వీలు లేకుండును. అవివు యమున క్షణమేమారి యుండిన యెంతో నష్టము గల్గును. మీశేటుగారి ఉద్యోగమేమి.

పాండు॥ కేదార గౌడరాగము - రూపకము.

తరమాసె వర్ణనము సేయగదామాజివిభవము ॥తర॥ సురచిరమై శుభకరమై చోద్యమానుగా ॥తర॥ నిరతమునుద్యోగము యేమరకుండునుమా । పురములోన వన్నెకెక్కు పూజనీయుడా ॥త॥ ధరణి నతిని బోలునట్టి ధనికుని నేగనగజాల చిరపుణ్యుడు మల్లెలా తరుచరుసాక్షి ॥తర॥

భాగ్య॥ నెలకు నీకెంత వేతన మొసంగును.

పాండు॥ వేతనములేకయే నేనాతని కొలువున నుండెదను.

భాగ్య॥ వేతనము లేకపోయిన నీభార్యా పుత్రాదుల నెట్లు పోషింతువు.

పాండు॥ నాకథ రామాయణమంత నున్నది అది యెరింగించిన త్వాదృశులకు అసహ్యముగా నుండును. అడిగినరు కావున చెప్పకుండుట ధర్మముకాదు.

సీ॥ కని పెంచినట్టినా జనయిత్రి జనకులె । వ్వారలో నెరుగ స్వప్నమునసైన

భాగ్య॥ (తనలో) పాపము అతిబాల్యమున నే యీతని దలిదండ్రులు గతించి యుండ వచ్చును.

పాండు-సీ॥ నాకన్న ఘనులయ్య నాబంధువర్గంబు । వారిని జేరి నే బ్రతుకువాడ

భాగ్య॥ (తనలో) మాతాపిత విహీనుడని బాంధవులు చిన్ననాటనుండి పెంచ వచ్చును. యిపుడదే చనువున వారికడ కీతడరుగుచుండ వచ్చును.

పాండు-సీ॥ ధనవంతులనుజేరి మనుచులోకంబుల మోహాబ్ధి మునుపునా ముదిత ఘనత

భాగ్య॥ భార్య జారిణియై యుండవచ్చును. జారిణియైన యెడల యెవ్వడైన పరులతో చెప్పునునా (విచారించి) కాదుకాదు. ఏదో సంశయముగా నున్నది మనకు దీనితో అవసరము లేదు పోని.

పాండు॥ సీ॥ నివసింప కొంపలే కవరీయులైయొప్పు । వారిసద్మములందు వరలుచుందు

గీ॥ దీనులకు నెల్లకాలంబు దిక్కునేను । సరుల పాపును గోరెడి వాడగాను

నీచముచ్చంబులేదు నాదృష్టియందు । శతు మిత్రత్వ భేద బు సల్పుటెన్నగ॥

భాగ్య॥ నాదగ్గర లెక్కవ్రాతకై యుండగలవా.

పాండు॥ మాయజమాని యగు దామాజిగారిని విడచి ఒక నిముసము నిల్వజాలను. అతని నాయందంతె అయిన మీరు నన్నాపుకొనజాలరు. నేజేయు కార్యములు మీబోంట్లకసహ్యముగా గన్పించును.

భాగ్య॥ మీ శేటుగారి దేశులము

పాండు॥ మేర కులమువారు.

భాగ్య॥ వారికి సంతానమెంత.

పాండు॥ వారికి సంతులేక పరితపించగ నొకనాడు గృహిణితో భీమనదిలో స్నానమాడుతరి నొకపాపడు లభించగ వానిని నాకు జూప వానికి నామదేవని నామకరణం బొనర్చితిని వారా పాపని కడు ప్రేమచే బెంచుచు వచ్చిరి.

భాగ్య॥ బాలుని వయస్సెంత.

పాండు॥ పదునెనిమిది వత్సరములు దాటుచున్నవి.

భాగ్య॥ వివాహితుడా.

పాండు॥ అవివాహిడు

భాగ్య॥ వివాహము సేయక మీ సేటుగారు అట్లు పత్తు జేసి రెందులకు.

పాండు॥ తగిన సంబంధము కుదురక.

శా॥ ఎందెనన్ గనుగొన్న నిర్ధనకులే । నేమూల నీక్షించినన్
పందల్ సార విచారహీనులు వృధా । వ్యాపార పారీణులే
మంద ప్రజ్ఞులు లోభవర్తనులు । సామాన్యస్థితుల్ గల్గువా
రిందామాజి యనేకమారులు । మర్మించెన్ శ్రమంబెరిచకన్.

అట్టివారు వారికి నచ్చరు. వారు మహాచక్రుని భావములుగలవారు సత్యమూర్తి శాంత శమదమాది గుణగణముల కాలయము అందులకై యిప్పటంతల మానివేసిరి.

భాగ్య॥ వారి ఐశ్వర్యమెంత.

పాండు॥ యెంత గణిక విశ్యా విశారదుండయిన యింతయని చెప్పరాక యున్నది. కొంతవరకు కలియుగ కుబేరుడనవచ్చును.

భాగ్య॥ వారి భవనము అతిమనోహారమయి చూపులకొక వింత గొల్పుచుండ వచ్చును.

పాండు॥ భవనమాట జ్ఞాపకము దెచ్చినంతనే నాకు శరీరమున పులకాంకురములు వచ్చుచున్నవి.

గీ॥ అతిమనోరమైన కుడ్యములు హేళి । తారతాన్విత శశిసదా దర్శనంబు
జేయుటకు వేడ్క పడ్డుదురు చెప్పనేల । అపర కైలసంత మందిర మను...గు.

భాగ్య॥ వారి యింటిగల జనసంఖ్యయెంత.

పాండు॥ (నాలుగు వేళ్లు చూపును)

భాగ్య॥ (తనలో) అమ్మ యోనలు బదిమందియో నాలుగువందల జనమొ ప్రకాశముగా పిల్లవాడేమైన విద్యావంతుడేనా.

పాండు॥ చదువులలోనుండిన రహస్యము బాగుగా నెరింగినమేటి. అయ్యా వారి విషయము గుచ్చిగుచ్చి యడుగుచుంటిరి వారితో సంబంధ మందెదరా యేమి.

భాగ్య॥ నాకొక కూతురు గలదు. నేనింతదాక పిల్లవానికై యనేకతావుల గవు నించితిని కాని తగిన సంబంధము కుదురుటలేదు.

పాంగు॥ అటులైన మా శెట్టిగారి కుమారుడగు నామదేవుగారి కొసంగుడు.

భాగ్య॥ అంతటి భాగ్యము మాకు లభించునా.

పాండు॥ మీకును మా శేటుగారికి సంబంధము కుదుర్చుకై నేనరుదెంచితిని.

భాగ్య॥ పాండురంగశేటు మీరు సామాన్యులు గారే.

పాండు॥ మీఅమ్మాయిగారి వయస్సెంత.

భాగ్య॥ పండ్రెండు సంవత్సరములు.

పాండు॥ శుభస్య శీఘ్రమనునట్లు యిపుడే పురోహితుని రావించి లగ్న ముహూర్తము నిర్ణయించుడు. సర్వము నేనే నెరవేర్చగలను.

భాగ్య॥ ఓరీ ప్రతీహారి నీవు సత్వరముగా జని మన శివశంకర శాస్త్రిగారిని తోడ్కొని రమ్ము. (హనుమాన్ నుగాంచి) యీతడెవడు.

పాండు॥ యీతని చరితము కడువింతయైనది.

సీ॥ బాల్యకాలమునుండి బ్రహ్మచర్యవ్రత । నిష్ఠాగరిష్ఠ విశిష్టమతుడు
తొల్లినాకొకకతి దుండగీడుల కోట్ల । కొలది గారణమున గూల్చినాడు
కడుప్రీతితోడ నాయడుగు కెందామరల్ । భజియించుసతతంబు భక్తవరుడు
పసిడి గుంటికి సరిపడు శౌర్య గాంభీర్య । వైభవోపేతుడై వరలువాడు

గీ॥ అజినతునకు సామీరి యట్లు నాకు । యెట్టికెలశెలంద్రైన యించుకైన
శ్రమయటంచని నెంచకసల్పునయ్య।హనుమదాఖ్యుండుఘనుడుశోభనగుణుండు॥

భాగ్య॥ మీచరిత్రములు కడువిచిత్రముగనే యున్నవి. లోనికి దయచేయుడు.

పాండు॥ చిత్తము (హనుమాన్ తో రహస్యముగా) నీ నాగృహిణియగు రుక్మాబాయికడ నొక వారము సొమ్ముఅడిగి తెమ్ము యిప్పుడే లగ్ననిశ్చయము చేసి పిమ్మట వధూనిశ్చయ మొనర్చవలయును.

హను॥ చిత్తము. (అందరు నిష్క్రమింతురు)

తృతీయరంగము

హనుమాన్ భాగ్యశెట్టి రాధాబాయి కమల పాండురంగశేటు ప్రవేశము

పాండు॥ (తనలో) యీరాధబాయి మా నామదేవునకు తగిన కన్యారత్నమె.

భాగ్య॥ (తనలో) యీపాండురంగశేటుగారు కడుమంచివారు వీరి శేటుగారితో సంబంధ మొనర్చి తగులాభము పొందవలయును (భార్యనువీక్షించి) వీరిది పండరిపురము దామాజి శేటుగారికడ నుండువారు. వారి కుమారుడగు నామదేవుగారికి మన రాధాబాయిని నీయ దలంచితిని. వీరిపేరు పాండురంగ శేటుగారు కడుమంచివారు పుత్రికను

గాంచి అమ్మాయి యుండనుక పండరీ దివ్యక్షేత్రమున కరుగుదమని యంటివి నిన్ను పండరీ పురమే నీయదలంచితిని యిక నీకోరికలు ఫలించును.

రాధా॥ ఆహా నాభాగ్యము వర్ణనీయమె.

పాండు॥ శేటుగారు యింకను బ్రాహ్మణోత్తముడు రాకయున్నవాడు.

(శివశంకరశాస్త్రి ప్రవేశము.)

దుర్గరాకము – ఆదితాళము.

సంతసమయ్యెనుగా తలంపగ ॥సం॥ వింతకాలమనిపించె నేడునా । స్వాంతమందున శబాసు భళీభళీ ॥సంత॥ పరమలుబ్ధుడగు భాగ్యశెట్టినన్ త్వరగతి పిలచిన పనియేమ్యాదియో ॥సం॥ కడుసుదినము మున్ముల్లపావనీ । యడుగులు నామది ధ్యానమొనర్చెద ॥సంత॥

భాగ్య॥ అదుగో తలచిన మాత్రముననే భూసుర పుంగవుండరుదెంచినడు.

పాండు॥ భూదేవా నమస్కారము.

శివ॥ సకలసంపత్పరిపూర్ణమస్తు.

భాగ్య॥ శాస్త్రిగారు కూర్చుండుము.

శివ॥ చిత్తము.

భాగ్య॥ శివశంకరుడా మాఅమ్మాయియగు రాధాబాయికి వివాయము దలంచిని సుముహూర్తము విచారించుము.

శివ॥ (తనలో) మంచి యదను గలిగినని యిదే సమయమున యీతని కడనుండి నాలుగు కాసులు రాబట్టవలయును. (ప్రకాశముగా) యెక్కడకీయ దలంచితిరి.

పాండు॥ ఆదియంతయూ మీ శేటుగారు సావకాశముగా నున్నప్పుడు నీకెరింగించెదరు కాని మొదట సుముహూర్తము నిర్ణయించుము.

శివ॥ యింత తొందరెందుకయ్య మాటలాడిన నీకు ముక్కుమీదనే కోపమున్నట్లున్నయది. మా శేటుగారు మహాశాంతులు క్రోధరహితులు ధార్మికులు.

పాను॥ శాస్త్రిగారు వాదోప వాదములచే కాలక్షేపమొందుటకు కానిండు.

శివ॥ నేనేమి వాదోపవాదములొనర్చితిని. తుమ్ముటము మీవంతె శతాయువ్య మనుష్య మీవంతె అనునట్లు అన్నియు మీరే యనుచుంటిరి. (మంచిది పిల్లవాని జన్మ గామము)

పాండు॥ నామదేవు

శివ॥ (వ్రేళ్లు లెక్కించుకొని) అనూరాధ నక్షత్రము అమ్మాయి వ్యవహారనామము రాధాబాయి చిత్తానక్షత్రము (పాండురంగనిగాంచి) కాదండి.

పాండు॥ అవును రాశికూట గ్రహకూటము లన్నియు మేము చటనే చూయించుకొనియెదము. కాని వివాహ ముహూర్తము నిశ్చయింపుము.

శివ॥ శివః (పంచాంగముదీసి) నేటికి ఆరుదినములకు లగ్నముగలదు. ఆనాడు వధూవరులకు తారాబలము బాగుగానున్నది.

పాండు॥ భాగ్యశెట్టిగారు మొదట నిశ్చితార్థము గానిండు.

భాగ్య॥ మీచిత్తము.

పాండు॥ హనుమాన్ నీకడనున్న ఆభరణములు యిటుతెమ్ము.

హను॥ చిత్తము (ఆభరణములు దెచ్చిపెట్టును)

భాగ్య॥ (ఆతురతతో జూచుచుండును)

పాండు॥ భూదేవా వాటికి పూజసేయించుము.

శివ॥ అమ్మాయి రాధాబాయి యిటుకూర్చుండుము. (రాధాబాయిని కూర్చుండబెట్టి నగలకు పూజజేయించి) సువర్ణపుష్పదక్షిణాం సమర్పయామి యిక్కడ అయిదు రూపాయిలు రావలయును.

పాండు॥ మంచిది (అని రూపాయిల నిచ్చును)

శివ॥ సుమంగలీర్యం వధూరిమాగ్ం సమేతపశ్యత । సౌభాగ్య మస్యైదత్వా యాథాస్తం విపరేతన (నగల రాధాబాయికి అలంకరించును)

పాండు॥ అయ్యా యీనగలు నూతనములు కావు అతి పురాతనములు. వివాహకాలమున వీటికన్న మిన్నగొనివచ్చెదము. ప్రస్తుతము క్షమించుడు [లగ్నపత్రిక వ్రాయించుడు]

బాగ్య॥ భూసురుడా లగ్నపత్రిక వ్రాయుము.

శివ॥ అయ్యా వ్రాసెదగాని వరునకెంత వరదక్షిణ నీయగలరు.

పాండు॥ ఓయి వెర్రిబాపడా మాశేటుగారు వరవిక్రయ మొనర్చువారు గారు. ధనమొక తృణప్రాయముగా చూచెదరు. వొకవేళ మీరిచ్చెబమన్న వారుగ్రహించువారు కారు. మీరు వారికి తగు గౌరవము చేయుటయే చాలును. మాకు కన్యయే దక్షిణ. పత్రిక వ్రాయుడు.

శివ॥ పత్రిక వ్రాయును

బాగ్య॥ తనలో నేడే సుకృతాత్ముల మోముగాంచితినో గాని నాబాగ్యరేఖ ఫలించినది. వివాహకాలమున వారికి తగుమర్యాద లొనర్చి వేయిరూప్యంబుల కర్చుసేసి మరల నాలుగైదువేల రూపాయిల పొందవలయును.

పాండు॥ అయ్యా యికమాకు శెలవిచ్చెదరా.

బాగ్య॥ వంట సిద్ధమైనది మీరు భోజన మొనరించవలయును.

పాండు॥ గతికిన సంబంధము అతుకదందురుగదా.

బాగ్య॥ అది పామరులాడుమాట రండు.

పాండు॥ మంచిది.

(అందరు నిష్క్రమింతురు)

———

నామదేవ కల్యాణము

పంచమాంకము.

ప్రథమరంగము

(హనుమాన్ కూర్చొని రామభజన జేయుచుండును అవనికయెత్తబడును)

హను॥ (తనలో) భాగ్యశెట్టి తనతో సమానులగు సిరికలాడు ప్రపంచమున లేడని భావమున అంతులేని గర్వ సంయుక్తుడై యున్నవాడు యితని ధన మెంతగలదో నేడే పరిక్షించెద.

కమల॥ (ప్రవేశించి) హనుమాన్ భోజన మొంచెద కూర్చుండు.

హను॥ చిత్తము.

[కమల నిష్క్రమించి మరల ప్రవేశించి విస్తరివేసి నిష్క్రమించును]

హను॥ మోహనరాగం — ఆదితాళం

తృప్తి పరచగలరా ననువీరిప్పుడు గనుగొనెదా ॥తృప్తి॥ లిప్తమాత్రమున వీరిగర్వ మవలీల భంగపరచెద గనుగొనియెద ॥తృ॥ లోకమందు సిరికలాడు వీడటె శ్రీకమలేశ్వరు డనితలంచడె ॥తృ॥ వరముల్కల్లి ప్రభంజన సుతుడని యెరుగడు నను కావరముగదే యిపుడే ॥తృ॥

చ॥ సరసిజ గర్భచంద్రధర । షణ్ముఖగోత్ర విరోధివన్నుసం
భరిత ప్రమోద సంకలిత । భావునిగా నోహించపలేరుదు
షట్కరులు పరాపకారగుణ । జాల్మలుసంతస మొందజేతురే
అరయగ పిల్లకాల్వలవ । వారిధిని సంబర ము దజేయునే

కమ॥ (ప్రవేశించి) నాయనా పాండురంగశేటుగారు మావారు లోన భుజించుటచేత నాలస్యమైనది (అని పప్పువేసి నిష్క్రమించును)

హను॥ (తనలో) యీమె వచ్చునంతలో యీవిస్తరియందుగల నూపము భక్షించెదగాక.

గీ॥ చక్రధర శ్రీనివాస విశ్వంభరేశ । పరమ పురుషముకుంద శ్రీధరయనంత
పద్మనాభ కృపానిధే వాసుదేవ । అవ్యయానంద జోహారులయ్య నీకు॥

(పప్పు తినును)

కమ॥ (అన్నగొని ప్రవేశించి) యింతకుముందు విస్తరియందుంచిన సూపమే మయ్యెను.

హాను॥ అమ్మా ఆకలి మిక్కుటముగా నగుచుండుటచే అన్నము వచ్చువరకు నాక జాలక సూపను రూపుమాపితిని.

కమ॥ అయిన సరియె. మరల తెచ్చెదను. (అన్నముపెట్టి నిష్క్రమించును)

హాను॥ సూపము వచ్చువరకు అన్నమును భక్షించెద.

దుర్గారాగము – ఆది.

రామంభజెమనసా । సీతా ॥రామం॥ కామితఫలదం కాకుత్స్థాన్వయ సోమం సురచిర శ్యామ లగాత్రం ॥రామ॥ దేవాదిదేవం । రామం ॥దేవా॥ పావనచరితం భవభయ విజితం భావజ జనకం భక్తసుపాలం ॥రామ॥ లీలమనుజరూపం । రామం॥లీ॥ వాలితసుగుణం పాలిత భువనం క్షాళిత దుష్కృత జాలం సతతం ॥రామం॥
(అన్నముతినును)

కమ॥ (తనలో ప్రవేశించి) సూపమును గొనివచ్చువరకు అన్నమును భక్షించినాడు యింతయాకలి మనుజులకు తగునా (విచారించి) యీసూపమునుంచి మరల అన్నము గొనివచ్చెద [అని పప్పువేయును] అన్నము గొనివచ్చెదను. (నిష్క్రమించును)

హాను॥ మరల సూపభక్షణ మారంభించెద. (పప్పుతినును)

కమ॥ (అన్నముగొని ప్రవేశించి) సూపమును విస్తరి భ్రమింగుచున్నడా. యేమి.

హాను॥ లేదులేదుతల్లీ అన్యాయము విస్తరిపై నేల వేయవలయును నే భక్షించితిని

కమ॥ (అన్నమువడ్డించి నిష్క్రమించును)

హాను॥ లోపల భాగ్యశెట్టిగారితో భుజించుటకు పాండురంగడు కూర్చొని యుండి యెడతెగని సంభాషణ మారంభించి యుండుటచే నాకు మంచితరుణము లభించినది. యీ అన్నమును మరల నామె వచ్చువరకు పూర్తిగా భక్షించెద (అని అన్నముతినును)

కమ॥ [ప్రవేశించి] యిదియేమితిండి యిట్లెక్కడనైన మానవులు తినగలరా పప్పు దెచ్చునప్పుడు అన్నమును దినుచున్నవాడు అన్నము దెచ్చువరకు పప్పుమ్రింగుచున్నవాడు. వీనిది కడుపా కాగా లేక బావియా చెరువా. యేమి యద్భుతము. వీనిబోటి తిండిపోతును ఎక్కడ వీక్షించి యుండలేదు. యిట్లు తినుచుండిన భార్యా పుత్రాదుల నెట్లు పోషించును. (ప్రకాశముగా) అన్నమేమైనది.

హాను॥ భక్షించితిని అమ్మా మిక్కుటముగా నాకలి యగుచున్నది దయదలంచి కొంచము త్వరగా వడ్డన సేయుడు.

కమ॥ నీకు భార్యాపుత్రాదు లెందరు.

నామ॥ భార్యా పుత్రాదులుండిన నాజీవితము వృధయే యగును. వారు లేరుకావున నేనుసుఖజీవినై సంచరించుచుంటిని.

కమ॥ (తనలో) యింటిని గలిగినదెల్ల భక్షించువానికి భార్యాపుత్రాదులుందురా. (నిష్క్రమించును)

నామ॥ పరిజనుల రక్తము కడుపారగ్రోలి సుఖించువారలు ధనికులు వారల నెంత పీడించిన పాపముండదు.

కమ॥ (అన్నము పప్పు వడ్డించి) చారుగొని వచ్చెదను (నిష్క్రమించును)

నామ॥ మంచిది గొని తెండు యీమె వచ్చువరకు నిదియంతయుకాజేసెద. (తినును)

(కమల ప్రవేశించి) [అచ్చెరువుతో గాంచి] యింటియందు వండినవంట యిదివరకే సరిపోవుటచే మరలమరల రెండుమూడుసారులు వండించి తినినది యంతయు క్షణములో భక్షించెదను. యిదియేమి విపరీతము. యిపుడీతనికి కడుపునిండ భోజన మిడకుండిన యీతడు జని దామాజీగారితో వచించిన యిదియేమి సంబంధము మొదటి బుక్కలనే కంకెడు రాయి అనునట్లు మాకడనుండి యరిగిన వొక బంటువానికే భోజన మిడని భాగ్య శెట్టి ధనమేటికి అని నిందించి మాకన్యను తన పుత్రునకు చేసుకొనక యుండునోయేమొ యీ విషయము మావారితో యిప్పుడు చెప్పుటకు వీలులేదయ్యె వీడు నిక్కముగా విచారించిన దేవతా పురుషుడనియే తోచుచున్నయది.

మ॥ వారుడో పంకజగర్భుడో శశియొ । సహ్యాద్రీశుడో సూర్యుడో
హరియో జంభవిభేదియో యిటు । మనుష్యాకారముఁ దాల్చిమా
సిరిగాంచన్ జనుదెంచి యిప్పుడు । పరీక్షించంగ సూర్చుండెనో
అరయన్ జాలకయుంటి నామదిని । కార్యంబేమియుఁ దోచదే.

నామ॥ అమ్మా అగొని తెచ్చినది చారా అది అటునుంచి మొదట అన్నము చారు శాకము గొని తెమ్ము క్షుద్బాధ మిక్కుటముగా నున్నది. అపుకొనజాలకున్నవాడ.

కమ॥ (తనలో) యిప్పట్టున నాకు పాండురంగడే శరణ్యము. దేవాదిదేవా ఆది మధ్యాంత రహిత నారాయణా పాండురంగా.

మాండ్ రాగము - ఆది.

కరుణామయభావా దేవా ॥కరు॥ నిరుపమచరితా సురరిపు విజితా సరసిజ భవవినుతా । దేవా ॥కరు॥ మునిజనావనా మనసిజజనకా వనుబ్రోవవె శోభన పదవా వినుతాత్మజ గామి । స్వామి ॥కరు॥ కనకవసన ముల్కల్ల కపినుతా । వనజాక్షా పావన చరణా వన జోద్భవతాతా । దేవా॥

వ॥ సకల భూతదయా సముద్రుండవగు నిను గొనియాడ నాతరమా దీనజనావనుడవగు నా యాపద వొలవగింప నీవే సమర్థుడవు. నీయడుగు దమ్ములకు నిరంతరము నమస్కరింపుచు నిను ధ్యాన మొనర్చు నను మన్నించవా నాయపరాధము క్షమించవా.

(తెరలో) పాండు॥ హనుమాన్ యింకను భోజన మొనర్చుచునే యుంటివా.

హను॥ [చేవుదీసి] భుజించితిని కాని హస్త ప్రక్షాళనాదికర్మ మాగినది (అని చేయి కడుగుకొని)

(భాగ్యశెట్టితో పాండురంగడు ప్రవేశించి)

పాండు॥ (భాగ్యశెట్టితో) శేటుగారు చాలా రుచివంతమగు భోజనమిడి మమ్మానంద పరవశులగా జేసితిరి.

భాగ్య॥ తమదయ (హనుమాన్ గాంచి) హనుమాన్ యిష్టముగా భుజించితివా.

హను॥ అయిష్టముగా భుజించువారుందురా (తనలో) పాండురంగడు ముచ్చట చాలించుట వలన నీయదృష్టము మంచిదైనది లేకున్న నీగతియేమగునో నేడు.

పాండు॥ హనుమాన్ గుర్రమును సిద్ధపరుపుము జనవలయును.

హను॥ చిత్తము. (నిష్క్రమించును)

పాండు॥ శేటుగారు యిక నేను జనుచుంటిని లగ్న సంభారములన్నియు సిద్ధపరుపుము గ్రామాలంకారము గావించి అపర దేవేంద్రనగరము గావించుడు. మాదామాజిగారికి తగు సత్కార మొనర్పుడు. వారేదియు లడుగువారలు గారు. నేను లగ్నమునకు వచ్చెదనోలేదో అన్నియు సక్రమముగ జరిపించిపిల్లను పిల్లవానిని మరల పండరికి సాగనంపు భారము దేవరి వారికడనుండి మీకేమైన వచ్చునది వుండిననే మరల వచ్చెదను అప్పుడు అన్నియు మాట్లాడెదను.

భాగ్య॥ మీరుతప్పక లగ్నమునకు రావలయును.

పాండు॥ తీరిక యుండిన వచ్చియేతీరుదును తీరిక లేనిపక్షమున క్షమింపుడు.

భాగ్య॥ మా అదృష్టము.

పాండు॥ యిక పోయివచ్చెదము.

భాగ్య॥ చిత్తము.

(అందరు నిష్క్రమింతురు)

ద్వితీయరంగము

దామాజిగారు కూర్చొని భగవద్ధ్యాన మొనర్చుచుండును

మాల్కౌస్‌రాగము ఆదితాళము.

శోభనగుణసదనా । మాధవ ॥శో॥ ప్రాభవ కలిత విస్ఫారయథన ॥శోభ॥ రావణామదగిరి ప్రాతకులిశముని ॥ భావమనోహర వనజవిభాకర ॥శో॥ నీలాంబుద సన్నిభశరీరహా । ఖ్యాలవాల ముల్కల్లి కపివినుత ॥శోభ॥

జగదీశా పాండురంగా త్రిగుణాతీతుండవగు నీనటన మేమనువాడ.

ఉ॥ ఎందులకీజగంబు । జవియింపగ జేసితో రక్షణంబునీ
వెందుకు జేయుచుంటివో । మరెందులకుక్ విలయంబు సల్పెదో
నిందుననీకు లాభమది । నేమియు గల్గునో దేవదేవనా
కుందలపోయ భావమునకుక్ । కడుచిత్రముగా స్ఫురించెడుక్.

సమస్త జంతుసంతానము కల్పించి దానికి లీలావిభూతియను నామకరణం బొనరించి వాటిని నీయిచ్చానుసారముగా నాడించు సూత్రధారుడవై భాసిల్లుచుందువు వాటిలో మానవుల నుత్తములుగా జేసి నిన్ను జెందుటకు వారికనేక సులభమార్గముల కల్పించితివి. అవి వారు కనుగొనజాలక పశు ప్రాయులై శిశ్నోదర దాసులై అజ్ఞానాంధకార నిమగ్నులై పరిపరి వర్తనులై మూఢ హృదయులై యిహలోక సౌఖ్యమే స్థిరమని తలంచి ఆశ్రమ ధర్మముల మరచి వర్థిల్లు చుండిరి కటకటా యెంతటి దుష్కాల మావహిల్లినది.

సీ॥ శ్రీకారమున పర్వతాకారమైయొప్పు । వెంగలు లెల్ల కవీంద్రులైరి
వజ్రకుంతలు మహోపన్యాస పరులైరి । క్రూరచిత్తులు వంశ గురువులైరి
శఠవానజనులు శాస్త్రార్థ కోవిదులైరి । వేశ్యాత్మజులు ధర్మవేత్తలైరి
అవినీతిపరులు కృత్యర్థ బోధకులైరి । త్రాగుబోతులుమహా యోగులైరి
గీ॥ ప్రాతలంజలు గనవీర మాతలైరి । పసులగాపరి వారలే రసికులైరి
కలియుగాంగన యింకనీ గర్భమునను । ఎట్టివారి గనదీక్ష పట్టినావో॥

ఎందరెందరో మహాత్యాగశీలురు సంస్కరణకై పాటుబడుచున్న మానవులయందు గాఢముగా నెలకొనియున్న అజ్ఞాన సాంద్రాంధకార తొలంగకున్నది.

(పాండురంగశెట్టు ప్రవేశించి)

పాండు॥ కాఫిరాగము త్రితాల్.

క్షేమమానీకు దామాజీ । నీసతీసుతయుతముగా ॥క్షేమ॥ శ్రీమనోభవుని భజనము భక్తితో జేయుచుందువే నిర్విఘ్నముగను ధామమందు నేమమునను ॥క్షేమ॥ సతతము భక్తులు నీదు సూక్తులను శ్రద్ధతోడ గాలకించువారలె । సుతవిచార పరమధీర । మహితసార గంభీర॥

దా॥ అయ్యా దయచేయుడు యీకృష్ణాజిన మలంకరించుడు.

పాండు॥ (కూర్చొని) ఏమిచేయుచుంటిరి.

దామా॥ భగవదాలోచనము దప్పనాకు వేరే యాలోచన మేమున్నది. (ఇంచుక యూరకొని) అయ్యా తమదేగ్రామము.

పాండు॥ మాదిదేపురము నాపేరు పాండురంగశెట్టుగారని పిలతురు మీరిప్పుడు భగవదాలోచన నిమగ్నులయ్యె యుందురు గాని యుక్తవయస్సంపన్నుడగు మీకుమారుడగు నామదేవు కల్యాణమును గురించి ఆలోచించుటలేదా.

దామా॥ అయ్యా మీమాటలకు నవ్వువచ్చుచున్నది.

పాండు॥ ఎందులకు.

దామా॥ నామదేవునకు అపుడే వివాహ ప్రాయము వచ్చినదా సామాన్యముగా ముక్కుపచ్చలారని పసివాడు. అట్టివాని వివాహము గురించి నేనేమాలోచింపవలయును. సర్వరక్షకుడగు శ్రీపాండురంగఁడులేఁడా.

పాండు॥ తండ్రులకు కుమారుల వివాహము చేసిన భారము తగ్గును ఎన్నడైన మీరు చేయవలసినవారలే. అందున పసితనమున వివాహము గావించిననే బాగుగా యుండును.

దామా॥ ప్రస్తుతము ప్రపంచమునకు పట్టిన పిచ్చియేయిది.

సీ॥ విద్యావిధాన సద్విషయంబుగనకున్న । వైవాహ మొనరింప వలెనటంచు
కనులనువిప్పి లోకమును చూడకయున్న । పరిణయ మొనరించ బాగటంచు
ధనసంగ్రహణ సాధనము నేర్వనినాడె । పెండ్లిసేయుఁటె మహాప్రీతియనుచు
ఉగ్గుపాల్ త్రాగుచు నుండుకాలమునాడె । పాణిపీడనసేయ పాటియగుచు

గీ॥ పామరులుబల్కు వాక్యముల్ పరమధర్మ । మనుచు నమ్మెడివారలు యనఘమతులె
అరయ పసికూనలనుబట్టి పరిణయంబు । సల్పు టేదోషమనెద నిస్సంశయముగ.

అతిబాల్య వివాహమునకు జనులు పాల్పడుటచే లోకమింత హీనస్థితిలో నున్నయది మానామదేవు అపుడే లోక కల్యాణ వ్రతము సాగించెనా. గురుజన శుశ్రూషణ మొనరించి ప్రసిద్ధ యశంబు గాంచెనా అపుడే తొందరెందులకు.

పాండు॥ యీగాథ యంతయు నేల పార్థించెదరు ప్రస్తుతము మీకుమారునకు పిల్ల నిచ్చెదరని వచ్చిన ఏమనియెదరు.

దామా॥ పాండురంగని యనుగ్రహము.

పాండు॥ భాగ్య నగర నివాసియగు భాగ్యశెట్టి కుమారిక రాధాబాయి అను కన్యను మీనామదేవునకు నిశ్చయించి వచ్చితిని. లగ్నము నేటికి రెండుదినములు గలవు. శీఘ్రముగా పయనమై పొండు.

దామా॥ (నవ్వి) అయ్యా యీవేళాకోళపు మాటలేందుకు కుక్క దరిద్రులమగు మాయింటికి భాగ్యశెట్టి తనకుమారిక నిచ్చుట అసంభవము.

పాండు॥ నేనన్నృత మాడువాడను కాను. యిదుగో చూడుడు లగ్నపత్రిక చేతికిచ్చి సర్వము నేనే నెరవేర్చెదను మీరు ధావంత మనుమాట మాని సత్వరము మీరు జనుడు.

దామా॥ (చూచి) యిదియేమి చిత్రము యంతయు పాండురంగని కృపాకటాక్ష వీక్షణమె.

పాండు॥ నాకు పనులు చాలా గలవు సుముహూర్తము వరకు నట కరుదెంచెద మీరు త్వరగా పయనము గండు.

(నిష్క్రమించును)

దామా॥ కుమారా ప్రేయసీ.

నామ-సుగుణా॥ (ప్రవేశము) మహాత్మా ఏమి సెలవు.

దామా॥ భాగ్యనగర కాపురస్థుడగు భాగ్యశెట్టి తన కూతురగు రాధాబాయిని మన నామదేవున కొసంగుటకు లగ్నము నిర్ణయించి శుభపత్రిక నంపినడు. కావున కుమారా త్వరగ మన వృషభము పై గంతయును మనముప్పురి తాంబూరలను చిరుతలను భద్రముగా నుంచుము ప్రేయసే త్రోవకేమైన బత్తెము గట్టుము నేను త్వరగా పాండురంగ దేవాలయమున కరిగి వచ్చెదను.

గుణా-నామ॥ చిత్తము.

(అందరు నిష్క్రమింతురు)

తృతీయరంగము

(దామాజి గుణాబాయి నామదేవు ఎద్దుతో ప్రవేశము)

దివాజ్

దామా॥ మధ్యమావతి రాగము - ఆది.

శ్రీరంగని కీర్తనము। సారము భువిసంసార తరణమా ॥శ్రీరం॥ సూరిజనుల కానంద దాయకము దూరకలుష సందోహము శుభమా ॥శ్రీ॥

నామ॥ మంగళకరమా సుఖము। మహితము మునిజనమానిత మంత్రము॥మం॥ శృంగారము సారంగ వరదుడౌ రంగని గొలచిన రావుయాపదలు ॥శ్రీరం॥

గుణా॥ ఘనతరమై భాసిల్లుజ్। అనితర గంభీరము పావనము ॥అని॥ ఘనముల్కల్ల నికాయుడు దీనా। వనుడగు కపివరు భవ్యమంత్రిమిదె ॥శ్రీరం॥

వ॥ నాథా మనము ప్రయాణమై నొకదినము గడచెను. యీవృషభము అడుగు నకు అరువది సారులు పవళించుచుండెను. వివాహము నేడు సాయంత్రమునసే కదా. యిక్కడకు భాగ్యనగర మెన్నియో యామడ గలదు. యిట్లు నడచిన యెట్లుచేరగలము.

దామా॥ జగద్రక్షకుడగు పాండురంగని యనుగ్రహ ముండిన అంతయు నెరవేరును వానికృప లేకున్న మన మెంత వారము. నీకెన్ని సారులు బోధించిన యీవెర్రి నడువడి మానవు.

దివాక॥ మహాత్మా ఏబయల్ కు మార్కా హుటాహుటం (అని కొట్టబోవును)

దామా॥ (అడ్డమువచ్చి) పిచ్చివాడా ఆగుము కొట్టకుము హింస చేకూరును అదియే శేచును అంతవరకు హరిభజనము గావింతము అట గూర్చుండుడు కుమారా ఆతాంబూర చిరుతలిటు దెమ్ము.

నామ॥ చిత్తము (తాంబూర చిరుతల యొసంగును)

దామా॥ (కృతిజేసి)

మ॥ వర కైవల్య సుఖంబు పాపహరమా । భాసిల్లు సౌఖ్యంబుదు
ర్భరదుఃఖౌఘ నివారణంబు శుభసం । పత్కారణం బంచితా
కరభాగ్యోదయ మాత్మశాంతియు మహా । హ్లాదంబు విజ్ఞానముల్
పరమోదార్య మొసంగుమీభజన । దేవా పాండురంగప్రభో.

కానడ రాగము - ఆది.

కరుణించుటకిదెయదను శ్రీరంగా ॥కరు॥ పరిపరివిధముల ప్రార్థించిననను నరయకుంటివే నాకర్మమేమది ॥కరు॥ నీవేదిక్కని నిరతము నమ్మితి నీరజాసనాది మౌనివందిత ॥క॥ పాతకినైనీ పాలబడితి నీవేతీరున నను కడతేర్చెదవో ॥కరు॥ కనకచేల ముల్కాల్లపత్తనా । వనచరవందిత పాదవనరుహా ॥కరు॥

(వొకప్రక్కన పాండురంగస్వామి ప్రవేశించి తనలో)

వ॥ పాపము యీవృద్ధభము మాటిమాటికి పరుండుచుండెను. దానికడ నిలుచు సత్వలేకుండ యుండెను. నేటిరాత్రమే వివాహ ముహూర్తము. భాగ్యపుర మింకెన్నియోయామడల దూరము గలదు. వీరలిట్లు నడచిన యెట్లు చేరగలరు. నిరినేయుపాయమున భాగ్య నగరమున జేర్పవలయును. యీవివాహము నగుబాటగునాయేమి (విచారించి) ఏమీ యీముహూర్తమునకు నామదేవు కల్యాణము గాకుండునా.

కామవర్ధని రాగము - ఆదితాళము.

తలచిన కార్యము జరుగకుండినను నిలచునె యీజగములు క్షణమైననే ॥తల॥ జలజగర్భ పశుపతినాయాజ్ఞను తలధరించి సంచరించువారలు ॥తల॥ పరమపావనుడు నామదేవునకు పాణిపీడనము గావించియుదు । మ్కారుడు లోభుడగు భాగ్యశెట్టినిక వరభక్తునిగా నొనరించెదనే ॥తలచి॥

యిపుడే గరుడుని నాహ్వానించెద. తార్క్ష్య యిటురమ్ము.

(గరుత్మంతుడు ప్రవేశించి) కీర్తన పైచరణము.

వనజానన నీపదములకును వందనమొనర్తు పావనచరితా ॥వ॥ కనకచేల భాస్కరశశినయనా వినుతచరణ శ్రీహరిజగదీశా ॥ దనుజహరణ భక్తార్తివిజితశో । భువన ముల్కాల్ల పురీశ వినుతకాం । చనగిరి సన్నిభ శౌర్యధురంధర మనసిజజనక పరేశముకుందా ॥వన॥

మహాత్మా నన్నురావించిన గతంబేమో శెలవిండు.

పాండు॥ నీదివ్యమగు శక్తిని దామాజిగారి వృషభముపైనుంచి వారలక్షణములో భాగ్యనగరము జేరునటుల యొనర్పుము.

గరు॥ చిత్తము. (యిరువురు నిష్క్రమింతురు)

వృషభము లేచును.

నామ॥ నాయనా వృషభము దానంతట నదియే లేచినది భజన చాలించి ప్రయాణము సాగించుడు.

దామా॥ మంచిది నడువుడు.

నామ॥ (గుణాబాయితో) అమ్మా నాకు నడచుటకు చాలా బడలికగా నున్నది నీఎద్దుపై నధిరోహింతును.

గుణా॥ తండ్రీ మెల మెల్లగా నడువుము నీఎద్దుపైన నెక్కిన మరల కూలబడిన ప్రయాణము భంగమగును. నేడు సాయంత్రమె వివాహము గలదు భాగ్యనగర మింకెంతో దూరముగలదు.

నామ॥ తల్లీ నన్నొకని మోయకుండునా ఏదీ ఎక్కిచూచెదగాక (ఎద్దుపైననెక్కి ఎద్దు పరుగుచుండును) నాయనా అమ్మా యీవృషభమునకు బహుపాటవము గల్గి ఎట్లు పరుగిడు చున్నదో చూడుడు మీరిరువురు కూర్చుండుడు అదియే నడచును.

గుణా॥ ఎందులకు నాయనా నడువనిమ్ము మేము నడచియే వచ్చెదము.

నామ॥ వలదమ్మా మీరు నామాటవిని యీవృషభముపై నధిరోహింపుడు నేను నడిపించెదను.

దామా॥ ప్రియసీ వాని యిష్టమెట్లో నట్లె కావింతము.

గుణా॥ చిత్తము. (ఎద్దుపై నెక్కెదరు వృషభము పరుగును)

దివాన॥ (తెల్లబోయి చూచుచు) హాంకు కోణపుర్ఫ్ తే యే తీక బయలపర్ బైఠ్కర్ చెలేగయా. హం కసాజానా భగవాన్ కాకృపా ఐసీహై ఆయిస్తా ఆయిస్తా చెల్తాహుం (నిష్క్రమించును)

భాగ్యనగర సమీప భూమి వృషభము చేరును

దామాజీ గుణాభాయి నామదేవు దిగుదురు.

దామా॥ దేవీ యీవృషభము మిక్కిలి చిక్కియున్నను దాని పరుగిడుడము అగాధమై యున్నది. దీని సత్వమున్నదని యెన్న డెరుంగను (యిటునటు చూచి) యెట్ట యెదుట అనేక సౌధరాజ పంక్తులచే భాసిల్లుచున్నదే భాగ్యనగరమై యుండవచ్చును.

నామ॥ అమ్మా నాకు అనేక ఆకలి యగుచున్నది యది శమించుటెట్లు.

గుణా॥ బిడ్డా మనమ్మురాగ తీసుకొని వచ్చిన రొట్టెలు యిక రెండుగలవు గాని అందులకు అనుపాన మేమియులేదు. (అటునిటుగాంచి) యిదుగో యిచటనే మిర్యపు తోటయున్నది అందరికి రెండు మిర్చపుకాయల తెచ్చుకొని వాటిని భక్షించుము.

నామ॥ మంచిది (నిష్క్రమించి మరల ప్రవేశించి)

అమ్మా యీతోట మామామయగు భాగ్యశెట్టిగారిదట నేనందరగి మిర్యపు కాయలు తెంపుకొనగ తోటకాపరి నన్నదలించ వానితో ఓరీ నేనీ పురముననుండు భాగ్యశెట్టి అల్లుడను. అని వచింప వాడు మనము వచ్చుసంగతి భాగ్యశెట్టిగారి కెరింగించుటకై పరిగెత్తి యున్నవాడు. వారింతలోనే రాగలరు నాతడు వచ్చువరకు నారొట్టె ముక్కలను భక్షించెద యిటుదెమ్ము.

(రొట్టెముక్కలనుగొని భక్షించుచుండును)

(భాగ్యశెట్టి ప్రవేశించి తనలో)

నాయల్లుడగు నామదేవుగారు దామాజిగారు విచ్చేసి తోటకడ యున్నవాడని తోటకాపరివాడు వచించె వారిందెందును గానరారు. (ఇటునటుజూచి) అక్కడ నెవ్వరో భిక్షుకులు గలరు వారినడిగి తెలుసుకొనవలయును. (దామాజిగారిని సమీపించి) ఓరీ భిక్షుకుడా పండరీపుర వాస్తవ్యుడగు దామాజిగారు సకుటుంబముగా దయచేసి యిట విడిది చేసిరట వారెందున్నవారలు.

దామా॥ (భజనచాలించి) వీడేదామాజి వీడే నాసుతుడగు నామదేవు యీమెయె నాగృహిణియగు గుణాబాయి.

భాగ్య॥ (తనలో) వీరలీ వికారవేసములు ధరించుటకు కారణమేమి. ఆతెల్లని పట్టెనామములు, ఆ తాంబూరలు, ఆ జపమాలికలు, ఆ కావిగుడ్డలు, వీరిట్లుండుటకు హేతువేమి. వీరలు మహా ధనికులని పాండురంగశేటు వచించెనే, వివాహమునకు వచ్చు యీపాడువేసములతో జనుదెంతురా వెంబడి వివాహ సంభారము లేమియులేవు యిది యేమి వీరియాకృతుల ధరించ బోడిదాసరుల చందమున్నవారలు యింతవరకు నాకుతగిన సంబంధము దొరికెగదాయని గర్వించుచుంటిని నాగర్వమెల్ల మంటగలసినది వీరలు శుష్కదరిద్రుల వలెనే గాన్పించుచున్నవారు (విచారించి) అయిన తొందరపడవలదు. (ప్రకాశముగా) మీరెందు జనుచుంటిరి.

దామా॥ భాగ్యశెట్టితనకుమారికయగు రాధాబాయిని నాకుమారునకీయగలనని శుభపత్రిక యంపుటచే యరుదెంచితిని.

భాగ్య॥ మీకడ సదా యెడబాటులేక నివసించు పాండురంగశేటు వచ్చియున్నవాడా.

దామా॥ శుష్కదరిద్రులమగు మేమెడ మహా ధనసంపదచే విరాజిల్లు పాండురంగశేటేడ నాతడేల సదా మాకడ నివసించును.

భాగ్య॥ (తనలో) వీరలతిదరిద్రులని యిపుడు పూర్తిగా తెలసినది. యిట్టి నిరుపేదలకు శిరీష కుసుమ నిభకోమలాంగియగు మారాధాబాయి నొసంగుటమా మాకును వీరికి హస్తిమశకాంతరము యెందకన్నెరుంగని మారాధ యేడ బడగుదాసరివలె వర్తిల్లు వీడేడ నక్కయెక్కడ నాకలోకమెక్కడ అనునట్లు వీనికి మాబాలిక నొసంగు టతిసంభవము. వీరితోనే సంబంధము చేసిన లోకమున నగుబాటుయేకాని కీర్తికరముకాదు. వీరల మావీటివారలేకాని మాబాంధవులే వీక్షించిన నన్ను హాస్యమొనర్తురు వీరినిక్కడ నుండియే నావలకు సాగనంపించెద (యించుక యూరకొని) పాండురంగశేటు ఎంతవంచ

కుడు. మొదట నాకడ కరుదెంచి పేరులేని పెద్దమ్మయగు యీధామాజి గొప్ప ధనికుడని భట్టువాని చందము పొగడి వివాహ ముహూర్తము నిశ్చయించి నిష్కారణముగా నాధన మెంతయో వ్యయము చేయించినదు వాడిప్పుడు నాకనుల కగుపడిన బాగుండును. కసి దీర్చుకొందును.

దామా॥ అయ్యా మమ్ముల వీక్షించి అతివిచార మొనర్చుచుంటిరందులకు.

భాగ్య॥ ఛీ దౌర్భాగ్య దామోదరా నేనే భాగ్యశెట్టిని నేను మీతో సంబంధ మందుట కల్ల మీరు తప్పుమార్గము బట్టుడు.

నామ॥ మొదట అన్నియు విచారించక శుభపత్రిక ఏలయంపితిరి.

భాగ్య॥ నేనంపలేదు అదియంతయు మీపాండురంగశేటు పన్నిన పన్నాగము.

గుణా॥ అన్నా యిట్టిశుభకార్య విషయమున అనృతము లాడువారుందురా.

దామా॥ పాండురంగశేటు మాకీశుభపత్రము నొసంగి పొమ్మని నిర్బంధ మొనర్చ జనుదెంచితిమి. క్షమించి యీశుభకార్యము నెరవేర్చి పంపుడు.

భాగ్య॥ ఛీ అపగల్బ.

మోహనరాగం - ఆది.

జనుడునాతో వాగ్వాదము నొనరించుటమాని మీదువినయములు సాగిరాదు॥ ఛీఛీఛీఛీ ॥జ॥ ధనవరతుడనైననాదు తనయను మీకిదుటయెట్లు మనమునీయ కొనునెవట్టి సుమతేమీకు తెలియమదిని ॥జను॥ యెంత ప్రార్థనము చేసిన సుంతయైన దాక్షిణ్యము స్వాంతమందు గలుగ మీచింతబాయ చేయుంచిది ॥జను॥ ధారుణి ముల్కాల్లపటవ తనయుడు చెప్పిన విందున ! భూతికోప ముదయించెను తొందునాతో వాదములు ॥జను॥

వ॥ మీతిక్కుడనందిన మీకు తగిన శాస్తి యొనర్చెద పొండు.

(నిష్క్రమించును)

దామా॥ హేపాండురంగ యీగండరగోళ మెట్లొప్పించితివి యిప్పుడైన మాకొలు నకు వివాహము కావలయునని స్వప్నముందైన దలంచితిమా యిదియంతయు నీలీలా లీలా నటుదప్ప మరేమియుగాదు.

చ॥ హరచతురాననాది త్రిదశాదులు తాళక నీయపారలీలలు
నెరుగక క్రిందుమీదరయ భ్రమించుచు నుండెడు రట్టివారికే
దురితుడ మూర్ఖచిత్తుడ సదోత్కట కుత్సిత వర్తనుండనే
నెరయగ తెల్పశక్తుడనె దయానిధి పండరి వాస మాధవా॥

జగత్ప్రభో మమ్మిట్లవమానితాత్ములగా నొనర్చిన లాభమేమని దలంచితివి మేము మీకేమి యపరాధ మొనర్చితిమి సదా నీభజనమే ఆనందదాయక మని హృదయమున నమ్మితిమి. నీపూజయే సకల సౌభాగ్య ప్రదమని తలంచితిమి. అట్టివారిని నిట్లొనర్చుట న్యాయమా (విచారించి) యిదియంతయు మాపురాకృత కర్మవిశేషము.

మాయామాళవగౌళ - ఆది.

మాధవా నినుమదినమ్మితి బాధమాన్ప బ్రోవుమయ్య శ్రీహరి ॥మాధ॥ భూధరేంద్ర సమ ధీర పన్నగ విభూషణాదుల గర్వభంజ్య పదయుగ ॥మా॥ చాలా ! వనట నొందితిక గుణ

శిలా । మునిపాలభక్త జనలోల । యికజాలమేల జేసెదావు వరకరుణాలవాల ముల్కొల్ల కపివినుత ॥మా॥

సీ॥ సకలదోషాచర సంఘంబుదున్మాడి । రక్షించితివి నిర్జరాధిపతిని
బలవత్కపీంద్రులు దిలకించకదుకృపా । పరుషకై నుడుతను నరసినావు
జలజాసనహరా దులకందరానట్టి । నిరవు జటాయువు కిచ్చినావు
కౌశిక యాగభంగము సేయు మారీచు । దనుజాల యమపురికనిపినావు
గీ॥ దుష్టనిర్మూలనంబు విశిష్ట సమితి । పోషణము ధర్మసంత్రాణ మునువ్వదియు
ధర్మహా పాండురంగనీ దాసజనుని । గావదగు భక్తవరద పంకరుహనేత్ర॥

(పాండురంగస్వామి కోపమున ప్రవేశించి)

సహానరాగము - ఆది.

తెలియడేనామహిమలల్ । ఖలకర్మ్ముడైన భాగ్యశెట్టి మదిలో ॥తె॥ తెలియజేతు నాదు దివ్య మహిమల తేటతెల్లముగ దుష్కర్మునకు నా ॥తెలి॥ ఆశ్రిత జనులను పేదలగా । దలచి నాదు తాగరణంగ జేసెద ॥నా॥ కలుషమతుడు దుష్టాతిపతుడు భక్తులనిందించిన లోభ వర్తనుడౌ॥
వైనతేయా.

గరు॥ (ప్రవేశించి) యేమిశెలవు.

పాండు॥ దురాచార పరాయణుడగు భాగ్యశెట్టి నాభక్త వర్గంబులు నిరుపేదలని తనకూతురు నిచ్చుటకు నొప్పక వారల నిందించి మరల పంధరికనుప బూనినాడు నాభక్తులు నిరుపేద లెట్లగుదురో భాగ్యశెట్టికి కనుపరచి భక్తునిగా జేయవలయును. కావున నీవు త్వరగా నరిగి రాజరుషి సహితముగా చతుర్ముఖుని ప్రమథ గణాలితో శంకరుని సురాసుర గరుడ గంధర్వ యక్షపన్నగాదుల యాక్షణమున దోడ్కొని భాగ్య నగర సమీప భూమికి జనుజేరవలయును నేనిదే నటకు జనుచుంటిని.

గరు॥ చిత్తము.

పాండు॥ పావనీ.

(హనుమంతుడు ప్రవేశించి) దేవా యేమియానతి.

పాండు॥ మనము మరల భాగ్యనగరము జని నామదేవు కల్యాణ మొనర్పవలయును రమ్ము అని నడచుచు భాగ్యనగర సమీపభూమికడ కరుగుదురు.

హను॥ (చూచి) స్వామి హరబ్రహ్మాదిసురలందరు నామదేవుకల్యాణమును వీక్షించ నేతెంచిరి. నేడు కడుసుదినము.

పాండు॥ హనుమంతా సకల దేవతానీకము నేతెంచిరి నామదేవు కల్యాణము కడు మహోత్సవముగా జరుగుగాత నీవు భాగ్యశెట్టికడ కరిగి నేను వచ్చితినని వచించి దోడ్కొనిరమ్ము.

హను॥ చిత్తము (నిష్క్రమించును)

(భాగ్యశెట్టి ప్రవేశించి)

(తనలో) యేమిచిత్రము యెటుజూచిన భూమి యానిన చందము వింతవింతయగు వారలు కాన్పించుచుంటిరి. అపూర్వ మంగళ వాయిద్యములు మ్రోగుచుండెను. యేదిశ

గాంచిన రంభాదులతో సమానులగు వార వధూమణులు నాట్య మొనర్చుచుండిరి. నింతకు పూర్వము నిక్కడ నిర్మానవ సంచారముగా నుండెను యింతలో యిందరెక్కడినుండి యరుదెంచిరి వీరెక్కడివారై యుండవచ్చును. నాధనమంతయు వీరికొకపూటకు భోజనమునకు సరిపడునో లేదో. తొలుత దామాజిగారు నిరుపేదవాడు బంధురాహిత్యుడని దలంచితిని గాని యింత బంధుజాలము గలదని దలంచనైతిని. నిక్కముగా విచారించిన దామాజిగారి విభవమునకు నేసరి రాజాలను. (విచారించి) ప్రస్తుతము పాండురంగ శేటుగారిని దర్శించి సంభాషించి ముందు జరుగుకార్య మాలోచించెద (నడచును)

పాండు॥ భాగ్యశెట్టి మేమరుదెంచి చాలా తడవయ్యెను. మాకొనర్చు సపర్యల యొనర్చక యుంటివి. మావారెల్లరు యిదియేమి సంబంధమని విసుగుకొనుచుండిరి. ప్రస్తుతము వీరికి తగిన వసతు లేర్పరపుము.

భాగ్య॥ అన్నియును మీరు నావెరగుసనుండి నొనర్పవలయునని ప్రార్థన. మొదట దామాజిగారిని చూడవలయును వారెక్కడగలరో చూపుడు.

పాండు॥ రండు (యిరువురు నడతురు దామాజిగారిని చేరుదురు)

భాగ్య॥ (అద్భుతపడి) (తనలో) వీరలప్పటివారలే శుష్క దరిద్రులగు వీరికీవిభవమెక్కడినుండికచేకూరినది (విచారించి) మహాత్మా దామాజి క్షమింపుడు. తొలుత మీవిభవము గానక దూలనాడితిని నాడు పాండురంగశేటుగారు వచించిన దానికన్న తావకీన వైభవము వేయిరేట్లు హెచ్చుగానున్నది యింత బంధుసంపద గలవారెందుగలరు. యీ మంగళ వాయిద్యములు శ్రోత్రపర్వ మొనర్చుచున్నవి వారవధూటీ నాట్యము నేత్రపర్వమొనర్చుచున్నది మేమీ యీజనము చాలాసంతసించితిని నాయపరాధము మన్నించి మీపాద రాజీవములకు వందన సహస్రము లాచరించువాడ.

దామా॥ (కనులవిప్పి అటుఇటుగాంచి) అయ్యా వెర్రియెత్తినదా ఏమి యెటు గాంచిన యేమియు లేదు. అనేక జనము వింతయగు మంగళ వాద్యములు నెరజాణలగు వారవధూటులని వచించెదరు మమ్మ్రులేల యెత్తి పొడచెదరు.

భాగ్య॥ అయ్యా అసత్యముగాదు. సరిగాచూడుడు అనేక వింత గొల్లువారలు దేవతా సన్నిభులు. కోట్లకొలదిగా నున్నవారు అదే పాండురంగశేటు. హనుమాన్ నాట్యమొనర్చు వారకాంతలు. వేదఘోష యొనర్చు భూసురులు భళీ యేమి వైభవము.

దామా॥ (తనలో విచారించి) నాకేమియు గాన్పించుటలేదు. యిదియేమి చిత్రము యీపాండురంగశేటు యెవరైయుండవచ్చును యీతనికి మాయందింత పట్టుదల యెందులకు విచారించ నాపాండురంగశేటు నాదేవదేవుడయ్యే యుండవచ్చును. స్వామి భక్తపరాధీనుడవగు నీవు భాగ్యశెట్టికి కాన్పించుటమేమి నాపాడుకనులకు గాన్పించకుండుట యేమి. నాపాపఫలమా.

బీన్ ఫలాస్ రాగము – ఆది.

దయజూడవేల శ్రీరంగా ।దయ॥ భయహరణా నీపాపుగోరితిని నయగుణజ్ఞుడ సనాతపురుషా ॥జూడ॥ దీనోద్ధర సుస్థిరసంకల్పా । మాననీయ కానరావదేర ॥జూడ॥ కమలనేత్ర మఱల్కల్ల కపినుతా । విమలచరిత వేదాంగభరిత ॥దయ॥

పాండు॥ (సాక్షాత్కరించి) దామాజీ నీవు పరమభక్త శిఖామణివి నేను భక్తజన విధేయుడను. యిదియంతయు గావించినది నేను నీకు ప్రవాహమున నాడు కాలునొసంగినది నేను. ననునమ్మి వారికోరికలు సఫలత్వ మొందును. (భాగ్యశెట్టితో) భాగ్యశెట్టి నిరంతరము ధనసంగ్రహణమునందే జీవితము వ్యయపరచి లోభవర్తనుడవై భక్తితత్వ మెరుంగని నీకును దామాజిగారిని గురించి సందర్శన మొసంగితిని. నీవు ధన్యాత్ముడవు. వీరెల్లరు దేవతలు సాధకులెవ్వటికి దరిద్రులుకారు సకల సౌభాగ్య సమోపేతులు వీరందరు నామదేవు కల్యాణమునకై అత్యుత్సాహ సమన్వితులై యరుదెంచిరి. నీసంశయములు మాని నామదేవునకు నీకన్యను కల్యాణము గావించుము. వారన్యోన్య ప్రేమగల వారలై లోకకల్యాణము గావించగలరు.

భాగ్య॥ బిలహరిరాగము – జంపెతాళము.

పరమేశ ననుగావ భారమా దయరాద ॥పర॥ దురితుడంచని మదిని దలచబోకయ్యా ॥ప॥ నీనామ మెంచగను నేనారదుడగాను పూనికతో నినుమోయ వయినతేయుడగాను । ధ్యాన మొనరించ మాతంగరాజునుగాను । దీనపోషణ రుక్మిణీనాథ శ్రీరంగ ॥పర॥

మ॥ జగముల్ నాటకట రంగముల్ సలిపి విస్ఫారంబుగా మాయనా
టికసీనర్తనరించి కామము నెలకొల్పె చేసి శీతోష్ణముల్
సొగసౌ జంత్రయుగంబు జేసినటులల్ చోద్యంబుగా జీవులం
దగతిన్ మార్చి నటింపజేసెదవు రంగా భక్తచింతామణీ॥

స్వప్నమునందైన తావకీన దివ్యగుణ కీర్తన మెరుంగని పరమ పాపాత్ముడ. నాయపరాధముల క్షమించుము (విచారించి తనలో) ఎంత ధనవంతుడైన దశదిగంత కీర్తి విరాజితుండైన సకల మహీమండలమేలు సార్వభౌముడైనను పరమ భక్తునితో సరిరాజాలడు. భక్తజనునకు అసాధ్యము కార్య మెందైన గలదా దైవ భక్తునకు సాయమొనర్పని వారుందురా భక్తిని మించిన పదార్థం వేరొండుగలదా.

పాండు॥ ఏమిరో విచారించుచుంటివి.

దామా॥ భక్తి సంపదకు ధన సంపదకుగల తారతమ్య మెరింగి నింక విచారించ నేమున్నది (అయ్యా తామందరు మధ్యాహ్నంబున కరుదెంచి యీశుభకార్య మొనర్పగలరని ప్రార్థన.

పాండు॥ అట్లే గావింతము.

భాగ్య॥ సాధనమంత నెందులకు నేనింతవరకొసర్చిన కార్యము నిష్ఫలమైనది యిపుడే రాధాబాయిని నామదేవుగారికొసంగి వివాహము గావించి సాధనమంతయు పాండురంగస్వామి కర్పించి దామాజిగారి పాదము లాశ్రయించి భక్తిమహాత్మ్యము దెలసుకొని పాండురంగని భజన మొనర్చుచు తత్తీర్థ ప్రసాదములచే సౌఖ్యముగా కాలము గడపెదగాక.

(అందరు నిష్క్రమింతురు)

చ తు ర్థ ర ం గ ము

(భాగ్యశెట్టి గృహము)

(పాండురంగడు నామదేవు హనుమాన్ గరుత్మంతుడు దామాజి
గుణాబాయి కమల రాధాబాయి భాగ్యశెట్టి ప్రవేశింతురు)

(నామదేవును రాధాబాయిని పీఠములపై కూర్చొనునుంచి)

(అందరు అక్షంతలుగొని)

శ్లో॥ తదేవలగ్నం సుదినం తదేవా । తారాబలం చంద్రబలం తదేవా
విద్యాబలం దైవబలం తదేవ । పత్యేపతే తేంఘ్రి యుగం స్మరామి॥

(అక్షంతలు రాధాబాయిపై నామదేవుపై నుంతురు)

దామా॥ వివాహము విధివిధానముగా జరిగినది యిక పాండురంగనికి అరతి యొసంగుదమా.

భాగ్య॥ చిత్తము.

పాండు॥ దేవతలారా మీమీనివాసముల కరుగుడు.

భాగ్య–నామ॥ (మ ం గ ళా ర తి.)

అసావేరి – ఆది.

అరతి గైకొనుమా । శ్రీపాండురంగ రుక్మిణీమనోహర ॥అ॥ వారిజాక్షవారిజాత నిభముఖ వారిజాత సంభవాది మునిసుత । ఘోరకలుష దూరభక్తమానస సారసాళీ సంసారతరణ జయ ॥అర॥ మారజనక మేరుధీర శ్రిత మందారవారి వాహదేహ శుభకర । చారుభోగి రాజతల్ప కౌస్తుభ హారవార్ధి గంభీర పరాత్పర ॥అర॥ సంగరారి గర్వశైల కులిశోత్తుంగ చరిత పద్మనాభ హరిసా । రంగవరద వేంకటార్య పోషణ మంగళాంగ వేదాంగ భరిత జయ అర॥ కనకచేల ముల్కల్ల సమీరణ తనయవినుత పాదకీర్తి శోభిత । వినతాత్మజ గామిలోకపాలన ఘనచరిత్ర శోభనాంగ జయజయ ॥అర॥

జాయ్ మనా పుండరీక వరదహరి విఠల.

ఓం శ్శాంతిశ్శాంతిశ్శాంతిః.

(అందరు నిష్క్రమింతురు)

గద్య.

ఇది శ్రీగీతాచార్య పాదపంకేరుహ సంసక్త మానస
శ్రీవటపురివంశ రాకాసుధాకర శ్రీవేంకటా
చార్య విరచిత నామదేవు కల్యాణ
నాటకము పంచమాంకము

స మా ప్త ము.

ప్రకటన.

—:—

మావద్ద, నాటకములు, నవలలు, చరిత్రలు, యక్షగానములు, సంస్కృత గ్రంథములు, స్కూలు పిల్లల కుపయోగపడు స్టేషనరీ సామానులు, పుస్తకములు, ఉర్దు, ఇంగ్లీషు పుస్తకములు దొరుకును. మరియు మీ కేవిధమైన అచ్చుపనులు కావలయు నన్నను సకాలమునకు తయారుచేసి యివ్వగలము.

వలయువారు యీ క్రింది అడ్రసునకు వ్రాసి తెప్పించుకోగలరు.

చంద్ర నారాయణ శ్రేష్ఠి

బుక్ సెల్లర్సు, అండ్ ప్రింటర్సు,

జనరల్ బజారు, సికింద్రాబాదు.